# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 255 | బుధవారం 10 -09 -2025 | పేజీలు : 12 | వెల-3





# తహసీల్దార్ల కోసం తహతహ

తహసీల్దార్ ఆఫీసులు, ఆర్డీవో కార్యాలయాలు, కలెక్టరేట్ సెక్షన్లలో..

జూనియర్ డీటీలకు ఇన్‌చార్జులుగా అదనపు బాధ్యతలు

రెగ్యులర్ డీటీలు, 2018 పీడీటీ మధ్య సీనియారిటీ వివాదం

న్యాయస్థానంలో కేసులు.. ఇప్పటికీ పరిష్కారం కాక అవస్థలు

మిగిలిన జిల్లాల్లో అడ్‌హక్ పదోన్నతులతో కొంచెం బెటర్

రెగ్యులర్ తహసీల్దార్లు లేక ప్రజలకు ఇబ్బందులు

ఉమ్మడి కృషా?జిల్లాలో మొత్తం 20 మంది తహసీల్దార్ల కొరత ఉంది. ఎన్టీఆర్ జిల్లాలో జగ్గయ్యపేట, వత్సవాయి, ఏ.కొండూరు, మైలవరం కార్యాలయాల్లో రెగ్యులర్ తహసీల్దార్లు లేరు. వీరి స్థానంలో జూనియర్ డీటీలు ఇన్‌చార్జులుగా ఉన్నారు. తిరువూరు, నందిగామ ఆర్డీవో కార్యాలయాల్లో ఇద్దరు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ల (ఏవో) పోస్టుల్లో రెగ్యులర్ తహసీల్దార్లు లేరు. ఎన్టీఆర్ కలెక్టరేట్‌లో రెండు సెక్షన్ల పరిధిలో రెగ్యులర్ తహసీల్దార్లు లేరు. ఇన్‌చార్జులే ఉన్నారు. విజయవాడ సబ్ కలెక్టరేట్‌లో మరో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏవో) పోస్టులో రెగ్యులర్ తహసీల్దార్ లేకపోవడంతో

-మిగతా2లో

# తొలి త్రైమాసికంలో రెండంకెల వృద్ధి...

## తదుపరి కార్యాచరణపై సీఎం చంద్రబాబు ఫోకస్

తొలి త్రైమాసికంలో 10.50 శాతంగా రాష్ట్ర వృద్ధి రేటు

జాతీయ సగటు 8.8 శాతాన్ని అధిగమించిన ఏపీ ప్రగతి

రెండంకెల వృద్ధిపై సీఎం చంద్రబాబు సంతృప్తి

పరిశ్రమల రంగంలో అత్యధికంగా 11.91 శాతం పెరుగుదల 2లో

పూర్తి ఆర్థిక సంవత్సరానికి 17.1 శాతం వృద్ధి లక్ష్యం

రూ.3.57 లక్షల కోట్లకు చేరిన రాష్ట్ర స్థూల విలువ జోడింపు




సుస్థిర ఆర్థిక వ్యవస్థ సాధించేందుకు వృద్ధి లక్ష్యాలను ఎప్పటికప్పుడు అంచనా వేసుకోవాలని, త్రైమాసిక ఫలితాలకు తగ్గట్టు తదుపరి కార్యాచరణ ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో అన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో జీఎస్డీపీపై రాష్ట్ర ప్రణాళిక శాఖ సమర్పించిన 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసిక వృద్ధి అంచనాలను సీఎం పరిశీలించారు. రెండంకెల వృద్ధిపై సంతృప్తి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి, ఈ ఆర్థిక సంవత్సరంలో లక్ష్యంగా పెట్టుకున్న 17.1 శాతం వృద్ధి సాధనకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఎంత లక్ష్యం నిర్దేశించుకున్నాం, ఏమేరకు ఫలితాలు సాధించాం అనేది విశ్లేషించుకోవాలన్నారు.

**అన్ని రంగాల వృద్ధికి ప్రత్యేక అధ్యయనం** సుదీర్ఘ సముద్రతీరం, పుష్కలంగా జలవనరులు, మెరుగైన మౌలిక వసతులు ఇలా ఎన్నో అంశాలు రాష్ట్రాభివృద్ధికి తోడ్పడతాయని ముఖ్యమంత్రి అధికారులతో అన్నారు. కొన్ని రంగాలు ఎందుకు పురోగతి

## ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి సీపీ

# రాధాకృష్ణన్‌విజయం




సీపీ రాధాకృష్ణన్‌కు పోలైన 452 ఓట్లు

జస్టిస్ సుదర్శన్ రెడ్డికి పోలైన 300 ఓట్లు

15 ఓట్లు చెల్లనివిగా ప్రకటించిన రిటర్నింగ్ అధికారి 2లో

# యూరియాపై అప్రమత్తం



ఇప్పటికే 3,752 ఎంటీలు నిల్వ

నేడు మరో 1,587 మెట్రిక్ టన్నులు రాక

కొరత లేదంటున్న డీఏవో శ్రీనివాసరావు

నామమాత్రంగా సాగిన వైసీపీ నిరసనలు

దాడులు.. అవగాహన

ఎరువుల డీలర్లతో కలెక్టర్ సమీక్ష

జిల్లావ్యాప్తంగా కొనసాగుతున్న దాడులు

ఇప్పటి వరకు 259 దుకాణాలు తనిఖీ


6ఏ కేసులు 12 నమోదు

రూ.39.24లక్షల విలువైన ఎరువులు సీజ్

ఈనెలలో 4,273 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం

దాదాపు పక్షం రోజుల క్రితం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో యూరియా కొరత ఏర్పడింది. అయితే ఉన్న సమస్యకన్నా ఎక్కువగా అసత్య ప్రచారాలు సాగుతుండటంతో భవిష్యత్‌లో దొరకదేమోనన్న అనుమానంతో తక్షణం అవసరం లేకపోయినా యూరియా కొనుగోలుకు పలు ప్రాంతాల రైతులు మొగ్గు చూపారు. దానిని ఆసరా చేసుకొని అధిక ధరలకు విక్రయిం చే ప్రయత్నం కూడా కొన్నిచోట్ల వ్యాపారులు చేశారు. పరిస్థితిని గుర్తించిన జిల్లా యంత్రాంగం తక్షణం దుకాణాలలో తనిఖీలు చేపట్టింది.

2లో



# దడ పుట్టిస్తున్న ధరలు




ఇళ్ల నిర్మాణాలతో అమాంతం పెరిగిన రేట్లు

ట్రాక్టర్ ఇటుక రూ.12 నుంచి రూ.19 వేలకు

ఇసుక ట్రాక్టర్‌కు రూ. 2 వేలు పెంపు

ఉచిత కూపన్లు ఉత్తుత్తివే

కంపెనీల పోటీ, 2లో

డిమాండ్ లేక తగ్గిన సిమెంటు, ఐరన్ రేట్లు

పేదలకు సొంత గూడు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఇంటి నిర్మాణానికి ఉపయోగించే ముడి సరుకుల ధరలు అమాంతంగా పెరిగిపోయాయి. వ్యాపారులు ఇష్టారాజ్యంగా రేట్లు పెంచి అమ్ముకుంటూ లబ్ధిదారులను దోచుకుంటున్నారు. వస్తువు ధర పెరగాలంటే ఆ వస్తువు తయారీకి ఉపయోగించే ముడిసరుకుల ధరలు, ఇతర ఉత్పత్తి వ్యయం అధికమవ్వాలి. ఎలాంటి ఉత్పత్తి వ్యయం పెరగకుండా కేవలం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నుంచి ఉన్న డిమాండ్‌ను ఆసరా చేసుకొని ధరలు అమాంతం పెంచేశారు. ఈ ధరలను నియంత్రించాల్సిన యంత్రాంగం పట్టించుకోకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంత ఇంటి లక్ష్యానికి పెరిగిన రేట్లు తూట్లు పెడుతున్నాయి. ఇందిరమ్మ పథకంలో ఇచ్చే రూ. 5లక్షల ఆర్థిక

# అనంతపురంలో టీమ్ ఎన్డీఏ తొలిసభకు ఏర్పాట్లు పూర్తి

అధికారంలోకి వచ్చాక ఎన్డీఏ పార్టీల తొలి ఉమ్మడి సభ

అనంతపురంలో 'సూపర్ సిక్స్-సూపర్ హిట్' పేరుతో భారీ బహిరంగ సభ

హాజరుకానున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

15 నెలల పాలన, సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరణ

సుమారు 3.5 లక్షల మంది హాజరవుతారని అంచనా

కూటమి ఐక్యతను చాటేలా సభ నిర్వహణ

వివరాలు 2లో



# భారత నూతన ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ కు అభినందనలు: నారా లోకేశ్

భారత నూతన ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్‌ఎన్నిక

రాధాకృష్ణన్ అనుభవాన్ని పాలనాదక్షతను కొనియాడిన లోకేశ్

ప్రజాసేవ పట్ల ఆయన నిబద్ధత దేశానికి ఎంతో మేలు చేస్తుందని వ్యాఖ్య

ఆయన పదవీకాలం విజయవంతం కావాలని ఆకాంక్ష 2లో



భారత నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సీపీ రాధాకృష?న్‌కు ఏపీ మంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాధాకృష?న్ ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేసిన లోకేశ్, ఆయన సేవలను కొనియాడారు.ప్రజాసేవలో సీపీ రాధాకృష?న్‌కు ఉన్న అపారమైన అనుభవం, ఆయన రాజనీతిజ్ఞత దేశానికి ఎంతగానో మేలు చేస్తాయని నారా లోకేశ్ అభిప్రాయపడ్డారు. ప్రజాసేవ పట్ల ఆయనకున్న నిబద్ధత ఎంతో గొప్పదని ప్రశంసించారు. ఆయన తన పదవీకాలంలో వివేకం, గౌరవంతో ప్రజలకు విజయవంతంగా సేవ చేయాలని మనసూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు లోకేశ్ తన సందేశంలో పేర్కొన్నారు.

# యూరియాపై అప్రమత్తం

కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాలతో వ్యవసాయ, రెవెన్యూ అధికారులు ఈ తనిఖీలు చేపట్టారు. స్వయంగా జేసీ గోపాలక ృష?, వ్యవసాయశాఖ అధికారి సీహెచ్.శ్రీనివాసరావు కూడా పాల్గొన్నారు. మరోవైపు ఉన్నతాధికారుల నుంచి వచ్చిన ఆదేశాలతో విజిలెన్స్, పోలీస్ అధికారులు సైతం విస్త ృత దాడులు చేశారు. అలా నాలుగైదుశాఖల అధికారులు ఎడాపెడా దాడులు చేయడం ఇటీవల కాలంలో ఇదేకావడంతో ఎరువుల వ్యాపారులు బెంబేలెత్తిపోయారు.

**259 దుకాణాలలో తనిఖీలు** జిల్లాలో మొత్తం 529 ఎరువుల దుకాణాలు లైసెన్సులు పొంది ఉన్నాయి. అందులో 355 షాపుల వారు మాత్రమే వ్యాపారంలో ఉన్నారు. వాటిలోని 259 దుకాణాలలో ఇప్పటివరకు ఆయా శాఖల అధికారులు దాడులు చేశారు. ఆ సందరరేగా పలు అవకతవకలు, అక్రమాలు ఉన్నట్లు గుర్తించి 12 దుకాణాలపై 6ఏ కేసులు, ఒక దుకాణంపై 6ఏతోపాటు క్రిమినల్ కేసు కూడా నమోదు చేశారు. సుమారు రూ.39.24లక్షల విలువైన 219.04 మెట్రిక్ టన్నుల ఎరువుల అమ్మకాలను నిలిపేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. దాడులను నిరంతరాయంగా కొనసాగించాలని నిర?యించారు. అదే సమయంలో జిల్లాలో అవసరాలకు సరిపడా యూరియాను అందుబాటులో ఉంచే చర్యలు చేపట్టారు. ఈనెలలో జిల్లాలో 4,273 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. అందుకు సంబంధించి సోమవారం వరకు 3,752 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నట్లు గుర్తించారు. అందులో 1,356 మెట్రిక్ టన్నులు రైతు సేవా కేంద్రాలలో, 1,313 మెట్రిక్ టన్నులు రిటైల్ డీలర్లు, 878 మెట్రిక్ టన్నులు మార్క్‌ఫెడ్ వద్ద నిల్వ ఉండగా మిగిలింది ఇతర సంస్థల వద్ద ఉంది.

**యూరియా వస్తోంది..** ఆర్‌సీఎఫ్ కంపెనీ నుంచి 300 టన్నుల ఎరువులు సోమవారం రాత్రి జిల్లాకు వచ్చాయి. బుధవారం 1,310 టన్నులు కోరమండల్, 275 టన్నులు పీపీఎల్ కంపెనీల నుంచి జిల్లాకు రానుంది. అలా అవసరం కన్నా అధికంగానే ఎరువు అందుబాటులో ఉండనుండగా 70శాతం సొసైటీలు, ఆర్ఎస్‌కేలకు, 30శాతం డీలర్లకు ఇచ్చేలా నిర?యించారు. మరోవైపు ఎరువులు ప్రత్యేకించి యూరియా విక్రయాలపై డీలర్లకు, వాడకంపై రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఇందుకోసం మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లాలోని ఎరువుల డీలర్లతో కలెక్టర్ అన్సారియా నేత ృత్వంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జేసీ గోపాలక ృష?, డీఏవో శ్రీనివాసులు పాల్గొని ఎరువుల విక్రయాలలో అవకతవకలు జరిగితే తీవ్ర చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అలాగే యూరియా వాడకంపై రైతులకు కూడా అవగాహన కార్యక్రమాలు చేపట్టారు.

**సరిపడా నిల్వలు ఉన్నాయి..** జిల్లావ్యాప్తంగా మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఈ అంశాన్ని ప్రధానంగా చేపట్టారు. అధిక యూరియా వాడకం వల్ల అనేక అనర్థాలు జరుగుతాయని తొలివిడత నేలలో యూరియా వాడి అనంతరం మొక్కలపై స్ప్రే చేసే నానో యూరియాను వాడాలని సూచించారు. అలాగే జిల్లాలో యూరియా కొరత లేదని అవసరానికి మించి కొనుగోలు చేయరాదని రైతులకు వివరించారు. కాగా జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదని అవసరానికి సరిపడా నిల్వలు ఉన్నాయని రైతులు ఎవ్వరూ ఆందోళన చెందవద్దని డీఏవో శ్రీనివాసరావు కోరారు. ఇదిలా ఉండగా యూరియా కొరత అంటూ వైసీపీ చేపట్టిన నిరసనలు నామమాత్రంగా సాగాయి. ఆ పార్టీ కార్యకర్తలకే పరిమితమయ్యారు.

# తహసీల్దార్ల కోసం తహతహ

ఇన్‌చార్జే కొనసాగుతున్నారు. ప్రస్తుతం ఏలూరు జిల్లాలో ఉన్న నూజివీడు ఆర్‌డీవో కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ స్థానంలో రెగ్యులర్ తహసీల్దార్ లేరు. మండవల్లి, కైకలూరు మండలాలకు కూడా రెగ్యులర్ తహసీల్దార్లు లేరు. క ృషా?జిల్లాలోని గుడ్లవల్లేరు, బంటుమిల్లి, పెడన, క ృత్తివెన్ను మండలాల్లోనూ ఇదే పరిస్థితి ఉంది. మచిలీపట్నం కలెక్టర్ కార్యాలయంలో మూడు సెక్షన్లలో రెగ్యులర్ తహసీల్దార్లు లేరు.

**పదోన్నతులకు అడ్డంకి** తహసీల్దార్ల పదోన్నతులకు రెగ్యులర్ డీటీలు, 2018 ప్రొబెషనరీ డీటీల మధ్య తలెత్తిన సీనియారిటీ వివాదమే ప్రధాన అవరోధంగా ఉంది. సీనియారిటీపై ఉభయ పక్షాలు న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. న్యాయస్థానం ఆ కేసుపై స్టే ఇచ్చింది. దీంతో అప్పటి నుంచి తహసీల్దార్ పదోన్నతులకు ఇబ్బందిగా మారింది. ఈ కేసు తేలితే తప్ప సమస్య పరిష్కారం అయ్యే పరిస్థితి లేదు.

**జాప్యంతో ఇబ్బందులు** అడ్‌హక్ పదోన్నతులు కల్పించటంలో జరుగుతున్న అంతులేని జాప్యంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రెగ్యులర్ తహసీల్దార్ల స్థానంలో డీటీలు ఇన్‌చార్జులుగా ఉండటం వల్ల రెండు పనులూ వారే చేయాల్సి వస్తోంది. డీటీలు పనిమీద బయటకు వెళ్లాల్సి వస్తే తహసీల్దార్లుగా ప్రజలకు అందుబాటులో లేని పరిస్థితి ఏర్పడుతోంది. దీంతో ప్రజలు పనులు కాక ఇబ్బందులు పడుతున్నారు. పదేపదే రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది.

**అడ్‌హక్ బదిలీలకు అంతులేని తాత్సారం** అన్ని జిల్లాల్లోని రెవెన్యూ కార్యాలయాల్లో తహసీల్దార్ల కొరతను ద ృష్టిలో ఉంచుకుని అడ్‌హక్ పదోన్నతులు కల్పిస్తున్నారు. పొరుగున ఉన్న ఉమ్మడి గుంటూరు జిల్లాతో పాటు ఉత్తరాంధ్రలోని ఉమ్మడి విశాఖపట్నం, విజయనగరం తదితర జిల్లాల పరిధిలో అడ్‌హక్ పదోన్నతులు కల్పించారు. ఈ పదోన్నతుల కారణంగా సీనియారిటీ కలిగిన డిప్యూటీ తహసీల్దార్లను తహసీల్దార్లుగా తాత్కాలికంగా పదోన్నతి కల్పించారు. దీంతో రెగ్యులర్ తహసీల్దార్ల ఇబ్బందులు తొలగిపోయాయి. తహసీల్దార్లుగా తాత్కాలికంగా వారికి పదోన్నతులు కల్పించినా డిప్యూటీ తహసీల్దార్ల వేతనాలనే వారు తీసుకుంటారు. రెగ్యులర్ తహసీల్దార్లుగా వ్యవహరిస్తుంటారు.

# దడ పుట్టిస్తున్న ధరలు

సహాయంలో కేవలం ఇంటి నిర్మాణానికి అయ్యే మెటీరియల్‌లో సగం వరకే వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. పథకంలో ఇల్లు మంజూరైందనే సంతోషంతో లబ్ధిదారులు నిర్మాణం ప్రారంభిస్తే ఇల్లు పూర్తయ్యే సరికి రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల అప్పు మిగిలే ప్రమాదం ఎదురవుతుందని వారిలో ఆందోళన వ్యక్తమవుతోంది. మహబూబాబాద్ జిల్లాలోని 18 మండలాల్లో 9500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, 8100 మంది లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించారు.

**ఒకేసారి పెంచిన ఇటుక, ఇసుక రేట్లు** ఇంటి నిర్మాణ ముడి సరుకుల్లో అత్యధికంగా ఇటుక, ఇసుక ధరలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ప్రభుత్వం సూచించిన సిమెంటు ఇటుకలు కాకుండా శాశ్వత నిర్మాణం మన్నికగా ఉండాలనే ఉద్దేశంతో అనేకమంది లబ్ధిదారులు మట్టి ఇటుకలనే వాడుతున్నారు. ఇదే అదునుగా భావించిన ఇటుక తయారీదారులు అమాంతం ధరలను పెంచేశారు. 2వేల ఇటుకలతో కూడిన ఒక ట్రాక్టర్ రూ.12,500 ఉండగా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకం ప్రారంభమైన కొద్ది వారాల్లోనే రూ.18వేల నుంచి రూ.20వేల వరకు పెంచేసారు. ఇష్టం ఉంటే తీసుకెళ్లండి? లేదా! ఇంకొద్దిరోజులైతే ఈ ఇటుక కూడా దొరకదంటూ స్పష్టం చేస్తున్నారు. దీంతో గత్యంతరం లేక లబ్ధిదారులు ఆ భారాన్ని మోయాల్సి వస్తోంది. ఇక స్థానికంగా లభించే ఇసుకను లబ్ధిదారులకు ఉచితంగా ఇస్తున్నప్పటికీ అది నామ్‌కే వాస్తేగా మారింది. జిల్లాలో ఆకేరు, మున్నేరు వాగులు ఉన్న మండలాల్లోనే ఇసుక అందుబాటులో ఉంది. మిగిలిన మండలాలకు ట్రాన్స్‌పోర్ట్ అధికమవుతుండడంతో ఇసుక వ్యాపారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. లబ్ధిదారుల నుంచి కూపన్లను తీసుకొని స్థానికంగా లభించే ఇసుకను పోస్తున్నారు. ట్రాక్టర్ ఇసుకకు రూ.4 వేలు ఉండగా ప్రస్తుతం రూ. 6500 అయింది. మరికొన్ని చోట్ల రూ.8 వేల వరకు తీసుకుంటున్నట్లు బాధితులు వాపోతున్నారు. అది కూడా నాసిరకంగా ఉంటోందని పలువురు లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. ఇక గోదావరి ఇసుకను లారీల్లో తీసుకువచ్చి ట్రాక్టర్ల ద్వారా అనధికారికంగా విక్రయాలు కూడా కొనసాగుతున్నాయి. ఇందిరమ్మ పథకం ప్రారంభం కాక ముందు గోదావరి ఇసుక ఒక ట్రాక్టర్‌కు రూ.6 వేల ఉండగా తాజాగారూ.9 వేలకు పెంచి అమ్ముతున్నారు. ఇక బేసిమెంట్ రాయి ఒక్కటి రూ.5 నుంచి రూ7లు ఉండగా తాజాగా రూ.16 నుంచి రూ.20ల వరకు పెరగడం గమనార్హం. భవన నిర్మాణ కార్మికులకు కూలీ రేట్లు మాత్రం స్వల్పంగా పెరిగాయి. రోజుకు రూ.1వెయ్యి తీసుకునే మేస్త్రీకి రూ.1200 ఇస్తున్నారు.

**తిరోగమనంలో ఐరన్, సిమెంటు ధరలు...** ఇళ్ల నిర్మాణంలో అన్ని రకాల వస్తువుల ధరలు పెరుగుతుండగా.. ఇందుకు భిన్నంగా ఐరన్, సిమెంటు ధరలు తగ్గుతున్నాయి. నెల క్రితం రిటైల్ మార్కెట్‌లో క్వింటా ఐరన్ రూ.5,350 నుంచి రూ.5600 వరకు ఉండగా ప్రస్తుతం క్వింటా ఐరన్ రూ.5వేలకు పడిపోయింది. సిమెంటు రూ.340 బస్తా ఉండగా రూ.320కి తగ్గింది. ప్రధానంగా ఐరన్ సప్లై అధికమై డిమాండ్ లేకపోవడం, సిమెంటు కంపెనీల మధ్య ధరల పోటీ కారణాలతో వీటి రేట్లు తగ్గుతున్నట్లు పలువురు వ్యాపారులు విశ్లేషిస్తున్నారు. మరోవైపు ఈనెల 22 నుంచి కేంద్రం సిమెంటుపై 28 శాతం నుంచి 18 శాతానికి జీఎసటీ తగ్గించడంతో మరింత ధరలు పడిపోయే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఏదేమైనా ఇటుక, ఇసుక ధరలు ఏ మాత్రం ప్రభుత్వ నియంత్రణ లేకుండా పెరుగుతుండడంతో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆశించిన మేరకు ప్రయోజనం కలగడంలేదనేది చేదు వాస్తవం..!

## తొలి త్రైమాసికంలో రెండంకెల వ ృద్ధి...
## తదుపరి కార్యాచరణపై సీఎం చంద్రబాబు ఫోకస్

సాధించడం లేదనే దానిపై కారణాలు తెలుసుకునేందుకు నిపుణులతో ప్రత్యేకంగా అధ్యయనం జరపాలన్నారు. పర్యాటక రంగంలో ప్రస్తుతం సాధించిన 17.08 శాతం పురోగతి సరిపోదని... ఈ రంగంలో 25 శాతం వ ృద్ధికి అవకాశం ఉందన్నారు. వ ృద్ధిలోనూ అంతర్జాతీయ లక్ష్యాలను అందుకోవాలన్నారు. రైల్వేస్, ట్రాన్స్‌పోర్ట్, హోటళ్లు, కమ్యూనికేషన్స్, బ్యాంకింగ్, ఇన్స్యూరెన్స్, రియల్ ఎస్టేట్ వంటి రంగాలపై ద ృష్టి పెట్టాలని చెప్పారు. శాఖలు, రంగాలు, నియోజకవర్గాల వారీగా జీఎస్డీపీ వివరాలను మరింత లోతుగా నమోదు చేయాలని అన్నారు.

**పరిశ్రమల రంగంలో అత్యధిక వ ృద్ధి** జాతీయ సగటును మించి 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో జీఎస్డీపీలో వ ృద్ధి నమోదైందని రాష్ట్ర ప్రణాళికా విభాగం అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీని విలువ రూ.3,57,894 కోట్లుగా వెల్లడించారు. గత ఏడాది ఇదే కాలంలో రాష్ట్రంలో 9.58 శాతం వ ృద్ధి నమోదు కాగా, ఈ ఏడాది 10.50 శాతం సాధ్యమైందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో దేశ జీడీపీ వ ృద్ధి రేటు 8.8 శాతం ఉంటే, దాని కంటే అధికంగా గణనీయమైన ప్రగతిని కనబరచడం రాష్ట్రం ఆర్థికంగా బలోపేతమైందనే విషయాన్ని రుజువు చేస్తోందన్నారు. ఏపీ జీఎస్డీపీ వ ృద్ధిని రంగాలవారీగా పరిశీలిస్తే పరిశ్రమల శాఖలో 11.91 శాతం, సేవల రంగంలో 10.70 శాతం, వ్యవసాయ రంగంలో 9.60 శాతం, జీవీఏ 10.76 శాతం వ ృద్ధి కనిపిస్తోందని తెలిపారు.

**అధికారులు తెలిపిన వివరాలు...** వ్యవసాయం, అనుబంధ రంగాలు: తొలి త్రైమాసికంలో ప్రస్తుత ధరల్లో పశుపోషణ ఉత్పత్తి విలువ రూ.46,751 కోట్లు (6.65% వ ృద్ధి), చేపల పెంపకం-ఆక్వాకల్చర్ రూ.32,110 కోట్లు (14.52% వ ృద్ధి), మాంసం ఉత్పత్తి 3.15 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 3.41 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగింది (8% వ ృద్ధి), గుడ్ల ఉత్పత్తి 62,157 లక్షల నుంచి 67,450 లక్షలకు పెరిగింది. పరిశ్రమల రంగం: మైనింగ్-క్వారీయింగ్‌లో రూ.10,686 కోట్లు (43.54% వ ృద్ధి), తయారీ రంగం రూ.40,515 కోట్లు (9.93% వ ృద్ధి), నిర్మాణ రంగం రూ.31,550 కోట్లు (9.57% వ ృద్ధి), రోడ్ మెటల్, బ్లాక్ గ్రానైట్, కలర్ గ్రానైట్ ఉత్పత్తి పెరిగింది. సేవా రంగం: హోటళ్లు, రవాణా - పర్యాటక రంగం రూ.25,702 కోట్లు (17.92% వ ృద్ధి), రియల్ ఎస్టేట్ - ప్రొఫెషనల్ సర్వీసులు రూ.34,324 కోట్లు (11.70% వ ృద్ధి), పర్యాటకులు 6.89 కోట్ల నుంచి 8.07 కోట్లకు పెరిగారు (17.08% వ ృద్ధి), విమాన ప్రయాణికులు 13.09 లక్షల నుంచి 15.85 లక్షలకు పెరిగారు (21.1% వ ృద్ధి).

# అనంతపురంలో టీమ్ ఎన్డీఏ తొలిసభకు ఏర్పాట్లు పూర్తి

15 నెలల పాలనా విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో తొలిసారి రాష్ట్రంలోని మూడు ఎన్డీఏ పార్టీలు భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నాయి. అనంతపురంలో 'సూపర్ సిక్స్ - సూపర్ హిట్' పేరిట నిర్వహిస్తున్న ఈ భారీ సభకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. అధికారంలోకి వచ్చాక తొలిసారి టీడీపీ, జనసేన, బీజేపీలు కలిసి ఉమ్మడిగా రాజకీయ సభను నిర్వహిస్తున్నాయి. ఎన్టీఏ కూటమి తొలి ఉమ్మడి సభకు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, రాష్ట్ర బీజేపీ అగ్రనేతలు పీవీఎన్ మాధవ్, మంత్రి సత్యకుమార్ తదితరులు హాజరు కానున్నారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు జరిగే ఈ భారీ బహిరంగ సభకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి 3.5 లక్షల మంది హాజరయ్యేలా ఏర్పాట్లు పూర్తి చేశారు. కూటమికి కంచుకోటగా నిలిచిన అనంతపురం జిల్లా ఈ సభకు వేదికైంది. రాష్ట్రంలో ఎన్డీఏ పార్టీలు నిర్వహించే తొలి రాజకీయ సభ కావటంతో దీన్ని ప్రతిషా'త్మకంగా నిర్వహిస్తున్నారు. ఏడాది కాలంలోనే అత్యంత కీలకమైన నిర?యాలతో పాటు ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను పూర్తి చేసి ప్రజలకు సంక్షేమం అందించటంపై ఈ సభలో ప్రధానంగా మూడు పార్టీల నేతలు ప్రస్తావించనున్నారు. ఉమ్మడిగా అమలు చేసిన సూపర్ సిక్స్ పథకాలతో ఇప్పటికే లక్ష కోట్ల రూపాయలకు పైగా సంక్షేమం, అభివ ృద్ధి ప్రజలకు చేరింది. అలాగే రాష్ట్రంలో అమరావతి, పోలవరం, పోర్టులు, ఎయిర్ పోర్టు ప్రాజెక్టులు సహా వేర్వేరు అభివ ృద్ధి కార్యక్రమాల ప్రాజెక్టులు పట్టాలెక్కి వేగంగా నిర్మాణం పూర్తి చేసుకోనున్న అంశాలను ఈ వేదిక ద్వారా కూటమి పార్టీల అగ్రనాయకత్వం ప్రజలకు వివరించనుంది.

**సూపర్ సిక్స్ పథకాల చిహ్నంతో వేదిక**

కూటమి సర్కారు అమలు చేసిన సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించిన లోగోతో రూపొందించిన భారీ ఎల్ఈడీ స్క్రీన్ తో వేదికను తీర్చిదిద్దారు. 100 అడుగుల పొడవు, 60 అడుగుల వెడల్పుతో ఏర్పాటు చేసిన వేదికపై సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి లోకేశ్ తో పాటు బీజేపీ రాష్ట్ర నాయకత్వం, మంత్రులు, ఎమ్మెల్యేలు ఆసీనులయ్యేందుకు వీలుగా ఏర్పాట్లు చేశారు. సభ నిర్వహిస్తున్న 70 ఎకరాల ప్రాంగణంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ పేరిట జెండాలను, హోర్డింగ్ లను ఏర్పాటు చేశారు. ఇక వేదిక ప్రాంగణానికి దారితీసే మార్గాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రధాని మోదీ, లోకేశ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తదితరుల ఫ్లెక్సీలను పార్టీ శ్రేణులు ఏర్పాటు చేశాయి. అనంతపురంలోని ప్రధాన కూడళ్లతో పాటు దారి పొడవునా టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలకు చెందిన జెండాలు, తోరణాలతో సభకు వచ్చేవారిని ఆహ్వానించేలా స్వాగత ఏర్పాట్లు చేశారు. మూడు పార్టీల తరఫున ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు హాజరుకానున్న నేపథ్యంలో అనంతపురంలో పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నారు. అలాగే భారీస్థాయిలో జనం తరలిరానున్న నేపథ్యంలో తాగునీరు, భోజనాలకు ఇబ్బంది లేకుండా ఎక్కడికక్కడే ఆహారం సరఫరా అయ్యేలా చర్యలు తీసుకున్నారు.

**ఎన్డీఏ పార్టీల ఐక్యతా నినాదం**

ఎన్నికలకు ముందు నుంచి కలసికట్టుగా ఉన్న మూడు పార్టీలు.. అధికారంలోకి వచ్చాక కూడా ఎలాంటి పొరపొచ్చాలు

లేకుండా ఐక్యంగానే ముందుకు వెళుతున్నాయి. 15 నెలల పాలనా కాలంలో సీఎం చంద్రబాబు-డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్-మంత్రి లోకేశ్, బీజేపీ అగ్ర నేతలు అత్యంత సమన్వయంతో పనిచేస్తున్నారు. అవసరమైన సమయాల్లో కేంద్రంతో, ప్రధాని మోదీతో సంప్రదింపులు జరుపుతూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివ ృద్ధి దిశగా అడుగులు వేయిస్తున్నారు. కలిసి వచ్చాం, కలిసి గెలిచాం, కలిసి పనిచేస్తున్నాం... ఇక భవిష్యత్తులోనూ కలిసే ఉంటాం నినాదాన్ని మరింత బలంగా ఈ వేదిక ద్వారా పంపాలని కూటమి భావిస్తోంది.

## ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాక ృష్ణన్‌విజయం

ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాక ృష?న్ విజయం సాధించారు. మొత్తం 781 మంది సభ్యులకు గాను 767 మంది పార్లమెంటు సభ్యులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ శాతం 98.2గా నమోదైంది. సీపీ రాధాక ృష?న్‌కు 452 మొదటి ప్రాధాన్యత ఓట్లు రాగా, ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు లభించాయి. 15 ఓట్లు చెల్లనివిగా రిటర్నింగ్ అధికారి పీసీ మోదీ వెల్లడించారు.పార్లమెంటు నూతన భవనంలోని ఎఫ్-101 వసుధలో ఉదయం 10 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. సాయంత్రం 6 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. ఉపరాష్ట్రపతి ఎన్నికలకు బీఆర్ఎస్, బీజేడీ, శిరోమణి అకాలీదళ్ సభ్యులు దూరంగా ఉన్నారు. మొత్తమ్మీద 152 ఓట్ల మెజారిటీతో సీపీ రాధాక ృష?న్ విజయం అందుకున్నారు.

# పేరుకే రాష్ట్ర పండుగ.. నిధులివ్వరు నిండుగా..

**దసరా ఉత్సవాల ఖర్చు భారమంతా దేవస్థానంపైనే**

**రాష్ట్ర హోదా కల్పించినా పైసా విదల్చని ప్రభుత్వాలు**

'రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల్లో శ్రీదుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం ఒకటి. ఇక్కడ ఏటా జరిగే దసరా ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటిస్తున్నాం.' 2017లో అధికారంలో ఉన్న టీడీపీ ప్రభుత్వం చేసిన ప్రకటన ఇది. నాటి నుంచి ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి ఉత్సవాలు రాష్ట్ర పండుగగానే జరుగుతున్నాయి. ఇంతవరకు బాగానే ఉన్నా నిధుల కేటాయింపులో మాత్రం స్పష్టత లేదు. దసరాను రాష్ట్ర పండుగగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేయడం తప్ప అందుకు అవసరమైన నిధులు మాత్రం విడుదల చేయట్లేదు. ఆ భారమంతా దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంపై పడుతోంది.

**అక్కడ బతుకమ్మ.. ఇక్కడ దసరా ఉత్సవాలు** ఆంధ్రాలో దసరా శరన్నవరాత్రులు ప్రారంభమైతే, తెలంగాణలో బతుకమ్మ సంబరాలు ఆరంభమవుతాయి. 2014లో రాష్ట్ర విభజన జరిగాక బతుకమ్మను తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించుకుని ప్రత్యేక నిధులు కేటాయిస్తోంది. 2017లో అప్పటి టీడీపీ ప్రభుత్వం దసరాను రాష్ట్ర పండుగగా ప్రకటించింది. కానీ, ఎలాంటి నిధుల కేటాయింపులు చేయలేదు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం దసరాను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తామని ప్రకటనలు చేసింది. శరన్నవరాత్రుల నిర్వహణకు ఒక్క రూపాయి కేటాయించలేదు. నాలుగేళ్ల క్రితం సీఎంగా ఉన్న జగన్ మూలానక్షత్రం రోజున పట్టువస్త్రాలు సమర్పించడానికి రావడానికి ముందు కొండచరియలు విరిగిపడ్డాయి. ఆ సమయంలో ఆలయ అభివ ృద్ధికి రూ.70 కోట్ల నిధులు కేటాయిస్తున్నట్టు ప్రకటించారు. ఇందులో కొంత మాత్రమే విడుదల చేసి మిగతా వదిలేసింది. అంతే తప్ప శరన్నవరాత్రుల నిర్వహణకు మాత్రం ఇప్పటివరకు ఏ ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులివ్వలేదు. శరన్నవరాత్రుల్లో విధుల నిర్వహణకు వివిధ ఆలయాల నుంచి అధికారులు, సిబ్బంది వస్తారు. వారు కాకుండా బందోబస్తు నిమిత్తం పోలీసులు, ప్రాథమిక వైద్యసేవలు నిర్వహించడానికి వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది వివిధ జిల్లాల నుంచి వస్తుంటారు. పారిశుధ్య నిర్వహణకు వీఎంసీ కార్మికులు, స్నానఘాట్ల వద్ద గస్తీకి ప్రక ృతి విపత్తుల నిర్వహణ శాఖ సిబ్బంది ఉంటారు. వీరందరికీ భోజన, వసతి సదుపాయాలను దేవస్థానం కల్పించాలి. అంత సామర్థ్యం దేవస్థానానికి లేదు. దేవస్థానం దినదినాభివ ృద్ధి చెందుతున్నా దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఇక్కడ ఎలాంటి వసతి సదుపాయం లేదు. దీంతో ఉత్సవాల్లో పాలుపంచుకున్న వివిధ శాఖలు తీసుకొచ్చే సిబ్బందికి ఆ శాఖాధికారులే భోజన, వసతి సదుపాయాలు కల్పిస్తున్నారు. దీనికయ్యే ఖర్చును మాత్రం దేవస్థానం చెల్లించాలి.

**ఏటా పెరుగుతున్న భారం** ఉత్సవాల నిర్వహణ భారం మొత్తం దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంపైనే పడుతోంది. ఏటా ఈ భారం పెరుగుతోంది. ప్రభుత్వాలు నిధులు కేటాయించకపోవడంతో మొత్తం నిధులను దేవస్థానం సమకూర్చుకోవాల్సి వస్తోంది. శరన్నవరాత్రులకు రూ.15 కోట్ల నుంచి రూ.20 కోట్ల వరకు ఖర్చును దేవస్థానమే సమకూర్చుకోవాలి.

## అమెరికా టారిఫ్‌ల పెంపుపై కేంద్రమంత్రి పీయూష్ గోయల్ స్పందన

**అమెరికా అధిక సుంకాలతో మన జీడీపికి వచ్చిన నష్టమేమీ లేదన్న కేంద్ర మంత్రి**

**భారత్ జీడీపీపై పెద్దగా ప్రభావం ఉండదని స్పష్టీకరణ**

**దేశీయ మార్కెట్ పటిష్టంగా ఉందని వెల్లడి**

**టెక్స్‌టైల్ రంగానికి మాత్రం ఇబ్బందులు తప్పవని సూచన**




అమెరికా ప్రభుత్వం దిగుమతులపై సుంకాలను పెంచినప్పటికీ, భారత జీడీపీపై దాని ప్రభావం అంతగా ఉండదని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ స్పష్టం చేశారు. మన దేశ ఆర్థిక వ్యవస్థ వ ృద్ధి కేవలం ఎగుమతులపైనే ఆధారపడలేదని, బలమైన దేశీయ మార్కెట్ మనకు ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, అమెరికా టారిఫ్‌ల వల్ల రెండు, మూడు రంగాలపై ప్రభావం ఎక్కువగా ఉంటుందని, అందులో టెక్స్‌టైల్ రంగం ఒకటని ఆయన అంగీకరించారు. ఈ రంగం కొంత సవాలును ఎదుర్కొనే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. మరోవైపు, దేశీయంగా ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే అంశాలను గోయల్ ప్రస్తావించారు. జీఎస్టీ రేట్ల తగ్గింపు వల్ల ప్రజల చేతుల్లో ఖర్చు చేయగల ఆదాయం పెరుగుతుందని, ఇది ఆర్థిక వ్యవస్థలో డిమాండ్‌ను పెంచి వ ృద్ధికి దోహదపడుతుందని వివరించారు. గత 11 ఏళ్లలో ప్రధాని నరేంద్ర మోదీ తీసుకున్న ప్రణాళికాబద్ధమైన నిర?యాలతో దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేశారని ఆయన ప్రశంసించారు. "నన్ను నిద్రపోనివ్వకుండా చేసేది అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కాదు, ప్రజల కోసం పనిచేయాలన్న ప్రధాని మోదీ సంకల్పం" అని ఆయన చమత్కరించారు. భారత్, అమెరికా రెండు ముఖ్యమైన దేశాలని, మంచి స్నేహితులని పీయూష్ గోయల్ పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్య చర్చల గురించి ప్రస్తావిస్తూ, "మంచి పనులు జరగడానికి సమయం పడుతుంది" అని ఆయన వ్యాఖ్యానించారు. ఇటీవల బీజింగ్‌లో జరిగిన ఎస్‌సీవో సమావేశం తర్వాత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రధాని మోదీ మధ్య స్నేహపూర్వక ప్రకటనలు వెలువడిన నేపథ్యంలో గోయల్ వ్యాఖ్యలకు ప్రాధాన్యత ఏర్పడింది.

# కుందూనదిలో కృత్రిమ వరదలను నిలవరించండి .

## వెలుగోడు రిజర్వాయర్ స్పిల్ గేట్ల నుండి గాలేరు నదిలోకి నీటి విడుదల తక్షణమే ఆపండి. నంద్యాల జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేసిన బొజ్జా దశరథరామిరెడ్డి.

పల్లె వెలుగు నంద్యాల. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుండి విడుదల చేస్తున్న కృషా? జలాలలో సగానికిపైగా కుందూనదిలోనికి విడుదల చేయడం వలన కృత్రిమ వరదలతో రైతుల పంట పొలాలు జలమయం అవుతున్నాయని, ఇప్పటికైనా కుందూనదిలోకి విడుదల చేసే నీటిని గణనీయంగా తగ్గించాలని మంగళవారం నాడు కలెక్టర్ కార్యాలయంలో నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి ని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి కలిసి విన్నవించారు. రాయలసీమ సాగునీటి సాధన సమితి కార్యవర్గ సభ్యులతో, వరద నీటితో ముంపుకు గురైన పాములపాడు, కోవెలకుంట్ల, పెద్దముడియం మండల రైతు ప్రతినిధులతో కలిసి బొజ్జా దశరథరామిరెడ్డి కలెక్టర్ ని కలిశారు. కుందూనదిలో వరదలతో పాటు, బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ నుండి గోరుకల్లు రిజర్వాయర్ వరకు కృషా? జలాలను తీసుకొని పోయే ప్రధాన కాలువ సామర్థ్యాన్ని 22,000 క్యూసెక్కులకు పెంచినప్పటికీ, కొన్ని వంతెనలు, ఆక్వడెక్టుల నిర్మాణాలు పూర్తి కాకపోవడం వల్ల 10,000 క్యూసెక్కులకు మించి నీటిని తరలించలేని పరిస్థితిలో కూడా 13,000 క్యూసెక్కుల నీటిని తరలించడంతో పాములపాడు మండలంలో పొలాలు మునగడం, జోము ఉండటంతో వేలాది ఎకరాలలో రైతులు నష్టపోతున్న విషయాన్ని కలెక్టర్ దృష్టికి బొజ్జా తీసుకుని వచ్చారు.



ఈ వరదల వల్ల పంట నష్టపోవడం, ఉప్పలం పొంగడంతో వ్యవసాయానికి పనికిరాకుండా పోవడం, పొలాలు కోతలకు గురవడం తదితర ఇబ్బందుల వలన రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్న విషయాలను కూడా కలెక్టర్ గారి దృష్టికి బొజ్జా తీసుకొచ్చారు. కుందూనదిలోకి నీటి విడుదలను తగ్గించడానికి జలవనరుల శాఖ అధికారులకు, మరియు ముంపు వలన నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇచ్చేలాగా రెవెన్యూ అధికారులకు తగిన ఆదేశాలు ఇవ్వాలని బొజ్జా ఈ సందరరేగా కలెక్టర్ ని కోరారు. వెలుగోడు రిజర్వాయర్ స్పిల్వేగేట్ల ద్వారా నిరంతరము గాలేరు నదిలోనికి నీరు విడుదల చేయడం వలన కుందూనది పరీవాహక ప్రాంతంలో వరదలు సృష్టించడమే కాకుండా వెలుగోడు స్పిల్వేగేట్లకు కూడా భద్రత లేని పరిస్థితి కలుగుతున్న నేపథ్యంలో వెలుగోడు రిజర్వాయర్ స్పిల్వేగేట్ల ద్వారా నీటి విడుదలను ఆపాలని బొజ్జా కలెక్టర్ కి విజ్ఞప్తి చేశారు. ప్రపంచ బ్యాంకు నిధులతో నిర్మించిన ఎస్ ఆర్ బి సి రెగ్యులేటర్ ద్వారా కృషా? జలాలు ఎస్ ఆర్ బి సి ప్రధాన కాలువకు చేరకుండా కాలువను శాశ్వతంగా మూసివేసి, ఆ కాలువను నిప్పులవాగుకు మళ్లించిన అంశంపై కూడా ప్రభుత్వానికి నివేదిక పంపాలని బొజ్జా ఈ సందరరేగా కలెక్టర్ ని కోరారు. పై అంశాలపై సానుకూల నిర?యాలు తీసుకుంటామని కలెక్టర్ ఈ సందరరేగా రాయలసీమ సాగునీటి సాధన సమితి ప్రతినిధుల బృందానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు వై.యన్. రెడ్డి, కార్యదర్శి మహేశ్వరరెడ్డి, ప్రచార కార్యదర్శి నిట్టూరు సుధాకర్ రావు, కార్యవర్గ సభ్యులు కృష?మోహన్ రెడ్డి, కుందూ పరిరక్షణ సమితి నాయకులు డాక్టర్ శ్రీధర్ రెడ్డి, కడప జిల్లా పెద్దముడియం మండలంలో కుందూనది వరదలతో నష్టపోతున్న రైతుల ప్రతినిధి బసవేశ్వర రైతు సంఘం కార్యదర్శి ఎం సి కొండారెడ్డి, ఎస్ ఆర్ బి సి ప్రధాన కాలువ వరదలతో నష్టపోతున్న పాములపాడు మండల రైతులు వెంకటేశ్వర్లు, చిన్న ఆవులరెడ్డి, కుందూనది వరదలతో నష్టపోతున్న కోయిలకుంట్ల మండలం రైతుల ప్రతినిధి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారత ఉప రాష్ట్రపతి ఎంపికకు ఓటు హక్కు వినియోగించుకున్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



పల్లె వెలుగు నంద్యాల. ఢిల్లీలోని భారత పార్లమెంట్ ఆవరణలో మంగళవారం జరుగుతున్న భారత ఉపరాష్ట్రపతి ఎంపిక ఎన్నికల్లో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి క్యూలో నిలిచి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ప్రజాస్వామ్యం భారతదేశ బలానికి ప్రతీక అని, ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వామిగా ఉండేందుకు నా ఓటు హక్కు వినియోగించుకోవడం గర్వంగా ఉందని ఆమె చెప్పారు.

# మాధవ నగర్ లో గుంతకు మోక్షం:

## పల్లె వెలుగు కథనంతో స్పందించిన అధికారులు



పల్లె వెలుగు
కర్నూలు మాధవ నగర్ లో రోడ్డు ప్రమాదాలకు
నిలయంగా మారిన గుంత

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నగరంలోని మాధవ నగర్ వాసులకు పల్లె వెలుగు దినపత్రిక శుభవార్త చెప్పింది. ఇటీవల ఈ ప్రాంతంలో ప్రమాదాలకు కారణమవుతున్న పెద్ద గుంతపై పల్లె వెలుగులో ప్రచురితమైన కథనానికి మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి, ఆ గుంతను పూడ్చివేశారు. గత 25 రోజులుగా ఈ గుంత రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారిందని, ఎన్నో ఫిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకోలేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. బైకులు, ఆటోలు గుంతలో పడి ఇబ్బందులు పడటమే కాకుండా, పెద్ద వాహనాల రాకపోకలకు కూడా ఇది అడ్డంకిగా మారిందని ప్రజలు ఫిర్యాదు చేశారు. పల్లె వెలుగు దినపత్రిక 'మున్సిపల్ కమిషనర్ కు దృష్టికి గుంత' శీర్షికతో ఈ సమస్యపై ఒక కథనాన్ని ప్రచురించింది. ఈ కథనానికి అధికారులు వెంటనే స్పందించారు. వార్త ప్రచురితమైన కొద్ది గంటల్లోనే మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు గుంతను పూడ్చే పనులు చేపట్టారు. ఈ చర్య పట్ల మాధవ నగర్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సమస్యను గుర్తించి, వేగంగా స్పందించినందుకు పల్లె వెలుగు దినపత్రికకు మరియు మున్సిపల్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంఘటన ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో మీడియా పోషించే పాత్రకు మరో నిదర్శనంగా నిలిచింది.



# మెడికల్ కాలేజీ లపై వైసీపీ తప్పుడు ప్రచారం





నంద్యాల సెప్టెంబర్ 09 . పల్లె వెలుగు ):కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత గత ప్రభుత్వం చేసిన వినాశనం నుంచి రాష్ట్రాన్నీ కాపాడటానికి ప్రత్యేక దృష్టి పెట్టిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు .ఈ సందరరేగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ నంద్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాలను సందర్శించి అక్కడ జరుగుతున్న పనితీరును అడిగి తెలుసుకున్నారు అలాగే మెడికల్ కాలేజీని ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడున్న విద్యార్థులకు వసతులను ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు.ఈ సందరరేగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటీకరించడం లేదని మౌలిక సదుపాయాలను వేగంగా నిర్మించడానికి, మరిన్ని వైద్య సీట్లను కల్పించడానికి పిపిపి నమూనాను అవలంబిస్తోందని వైద్య సేవలు ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటుందన్నారు. రాష్ట్రంలో ఇంతకు ముందెన్నడూ చూడని సంక్షేమం మేము అందిస్తున్నామని. ప్రజలకు వేగవంతమైన మెరుగైన చికిత్స అందించడానికి కొత్త సార్వత్రిక బీమా పథకం తీసుకొస్తున్నామన్నారు... జగన్మోహన్ రెడ్డి పెట్టిపోయిన ఆరోగ్యశ్రీ అప్పుల కుప్ప కూడా కూటమి ప్రభుత్వం చెల్లించిందన్నారు . కూటమి ప్రభుత్వం ఈ అసంపూర్తి పనులను వేగంగా పూర్తి చేస్తూ, పిపిపి మోడల్ 10 కొత్త కాలేజీలను స్థాపిస్తోందని .ఇవి ఛారిటబుల్ ట్రస్ట్ లేదా సెక్షన్ 8 కంపెనీల ద్వారా లాభాపేక్ష లేకుండా సేవాభావంతో నిర్వహించబడతాయి అన్నారు . ఇందులో ఎక్కడ దోపిడీ ఉందో జగన్మోహన్ రెడ్డి నిరూపించాలన్నారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించడం లేదని , జగన్మోహన రెడ్డి పూర్తి చేయకుండా వదిలివేసిన కాలేజీలను ఫేజ్-1లో మార్కాపురం, మదనపల్లి, పులివెందుల, ఆదోని కాలేజీలను త్వరగా పూర్తి చేసి, మరిన్ని వైద్య సీట్లు, ఉన్నత సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడానికి పనిచేస్తున్నామన్నారు . 14 సంవత్సరాల ముఖ్యమంత్రి కాలంలో చంద్రబాబు గారు రాష్ట్రానికి తెచ్చిన మెడికల్ కాలేజీలు 22. జగన్ రెడ్డి ఐదేళ్లలో తెచ్చింది కేవలం 5 మాత్రమే అన్నారు. తిరుపతిలో బర్డ్ ఆస్పత్రి, టాటా క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ తెచ్చిన ఘనత చంద్రబాబు గారిదే అని. అన్న ఎన్టీఆర్ రాష్ట్రంలోని వైద్య కళాశాలలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకురావాలనే ఉద్దేశంతో 1986లో విజయవాడలో హెల్త్ యూనివర్సిటీ స్థాపించారని అన్నాడు . 2015లో కేంద్రం నుంచి చంద్రబాబు ప్రతిష్టాత్మక ఎయిమ్స్ ను రాష్ట్రానికి తీసుకువచ్చారని. మరి జగన్ రెడ్డి చేసిందేమిటి? అని ప్రశ్నించారు.రాష్ట్రంలో పది మెడికల్ కాలేజీలను పీపీపీ పద్ధతిలో నిర్మించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర?యాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారని తెలిపారు. ఈ కాలేజీలను 2027-28లోగా పూర్తి చేయడం ద్వారా ఒక్కో కాలేజీలో 150 మెడికల్ సీట్లు పెరుగుతాయని చెప్పారు. కాలేజీల నిర్మాణం పూర్తయ్యాక వాటి నిర్వహణ, యాజమాన్య హక్కులు పూర్తిగా ప్రభుత్వం వద్దే ఉంటాయని, తద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో నిర్మించిన కాలేజీల్లో కనీస మౌలిక వసతులు కూడా లేవని, 59 శాతం మేర ప్రొఫెసర్ల కొరత ఉందని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చాక ఆయా కాలేజీల్లో అన్ని సదుపాయాలు కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కాలేజీల నిర్మాణం త్వరగా పూర్తయితే మన ప్రాంత విద్యార్థులు వేరే రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదని చెప్పారు. ఇక్కడే వైద్యులను తయారు చేసుకోవచ్చన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైద్య శాఖలో మూడు వేల పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుందని, రూ.4500 కోట్లతో ఆస్పత్రుల అభివృద్ధికి శ్రీకారం చుట్టిందని మంత్రి ఫరూక్ వెల్లడించారు. బయూటీపార్లర్



# వంగూరు రాజు యాదవ్ విజ్ఞప్తికి స్పందించిన అధికారులు:

## రూ.4.05 కోట్లతో రోడ్డు నిర్మాణం ప్రతిపాదనలు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న వంగూరు రాజు యాదవ్ విజ్ఞప్తికి కర్నూలు జిల్లా ఆర్%డ%బి (%=డీ%) అధికారులు సానుకూలంగా స్పందించారు. గూడూరు మండలం బూడిదపాడు గ్రామం నుంచి కోడుమూరు మండలం లద్దగిరి వరకు కొత్త బీటీ రోడ్డు నిర్మించాలని గతంలో ఆయన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ఆర్%డ%బి అధికారులు వంగూరు రాజు యాదవ్ ను కలిసి, కృష? నాగలాపురం గ్రామం నుంచి అనుగొండ గ్రామం వరకు 8 కిలోమీటర్ల పొడవున కొత్త బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. 4 కోట్ల 5 లక్షల అంచనా వ్యయంతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఈ విషయాన్ని లిఖిత పూర్వకంగా కూడా ఆయనకు తెలియజేశారు. ప్రభుత్వం నిధులు విడుదల చేసిన వెంటనే రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభిస్తామని అధికారులు హామీ ఇచ్చారు.ఈ సందరరేగా వంగూరు రాజు యాదవ్, తాను విజ్ఞప్తి చేసిన వెంటనే స్పందించి చర్యలు తీసుకున్న కర్నూలు జిల్లా ఆర్- బి అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తూనే ఉంటామని ఆయన అన్నారు. వంగూరు రాజు యాదవ్ కేంద్ర యువజన క్రీడా మంత్రిత్వశాఖ (%చీఖ%) కర్నూలు జిల్లా సలహాదారులు %డ% బీజేపీ యువ మోర్చా కోడుమూరు అసెంబ్లీ ఇంచార్జ్.

# కూటమి సర్కార్‌పై వైఎస్సార్సీపీ పోరు

# ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై రైతన్నకు బాసట






పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కూటమి ప్రభుత్వం రైతులను దగా చేస్తోందని ఆరోపిస్తూ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కర్నూలులో నిరసన ర్యాలీ చేపట్టింది. ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్సార్సీపీ అధ్యక్షులు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, కర్నూలు జిల్లా అధ్యక్షులు, అసెంబ్లీ ఇన్‌ఛార్జ్ ఎస్వీ మోహన్ రెడ్డి ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.

**'అన్నదాత పోరు' ర్యాలీతో నిరసన** "ఎరువుల బ్లాక్ మార్కెట్ పై అన్నదాత పోరు" పేరుతో వైఎస్సార్సీపీ చేపట్టిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. కర్నూలులోని చిల్డ్రన్ పార్క్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ, ఆర్డీఓ కార్యాలయం వరకు కొనసాగింది. రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆర్డీఓకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందరరేగా ఎస్వీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎరువుల ధరలు పెరిగాయని, బ్లాక్ మార్కెట్‌లో విక్రయాలు జోరుగా సాగుతున్నాయని ఆరోపించారు. దీనివల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం వెంటనే ఈ సమస్యపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. రైతన్నకు వైఎస్సార్సీపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గంగుల ప్రభాకర్ రెడ్డి, స్టేట్ మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వీ విజయ మనోహరి, కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, అదిమలపు సతీష్, మేయర్ బి.వై. రామయ్య, అహ్మద్ అలీ ఖాన్, నియోజకవర్గ కార్పొరేటర్లు, అనుబంధ విభాగాల నాయకులు, రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ఎస్వీ మోహన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



# కానాల లో దోమల బెడద నుండి ప్రజలను కాపాడండి . ఎస్ డి పి ఐ కానాల పంచాయతీ.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల మండల పరిధిలోని కానాల గ్రామంలో విజృంభిస్తున్న దోమల బెరద నుండి ప్రజలను కాపాడాలని ఈరోజు మేజర్ పంచాయతీ అయినటువంటి కానాల గ్రామంలో దోమల పెరుగుదల పై ఎస్డిపిఐ కానాల గ్రామ పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ పి. అంసర్ కానాల పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందరరేగా ఎస్ డి పి ఐ నాయకులు మాట్లాడుతూ కానాల గ్రామంలో రోజు రోజుకు దోమలు విపరీతంగా పెరగడం వలన, ప్రజలు ముఖ్యంగా చిన్నపిల్లలు విష జ్వరాలతో బాధపడుతున్నారు. చిన్నపిల్లకు, పెద్ద వాళ్లకు దగ్గు, జలుబు మరియు జ్వరాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. అందువలన దోమలు పెరుగుదలను ఆపే విధంగా చర్యలు చేపట్టాలని కానాల గ్రామపంచాయతీ సెక్రటరీ కి సోషియల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా ఫిర్యాదు ఇవ్వడం జరిగింది.ఎక్కడైతే అపరిశుభ్రత, ప్రధాన వీధులలో కాలువలు,ఆగి ఉన్న నీరు, మురికి వాడలు ఉన్నాయో బ్లీచింగ్ పౌడర్ చల్లడం, ఫాగింగ్ చేయడం వంటి చర్యలు తీసుకోవాలని యస్ డి పి ఐ గ్రామపంచాయతీ వైస్ ప్రెసిడెంట్ అంసర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముల్లా ఇస్మాయిల్ , కలాం, ఇస్మాయిల్ షేర్ ఆలం మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# అన్నదాత పోరుబాటలో ..రైతుకు గిట్టు పాటు ధర మరియు యూరియా కోసం కదంతొక్కి రోడెక్కిన రైతన్నలు







## -రైతులకు అండగా వైసీపీ, రైతు సంఘాల నేతలు

నంద్యాల సెప్టెంబర్ 09 . పల్లె వెలుగు ):నంద్యాల జిల్లాలో రైతన్నలు సాగు వదిలి యూరియా కోసం రోడెక్కి అన్నదాత అగచాట్లు పడుతున్నాడు. రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కోసం రైతులు ఆందోళనలు చేస్తున్నా కూటమి ప్రభుత్వానికి నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని , కూటమి ప్రభుత్వంలో వ్యవసాయరంగం కుదేలైపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్తా యూరియా కోసం గంటలతరబడి పడిగాపులు కాస్తున్న రైతులకు ఎరువులు సరిపడా అందక పంట అదనులో యూరియా అందక దిగాలు పడుతున్నారు. ఈనేపథ్యంలో దిక్కుతోచని రైతన్నలు నేడు అన్నదాత పోరుకు సిద్ధం అయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ మంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు అన్నదాతలకు అండగా నిలుస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు నంద్యాల, ఆళగడ్డ, పాణ్యం నియోజకవర్గాల నుండి పాణ్యం మాజీ ఎమ్మెల్యే మరియు నంద్యాల జిల్లా వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, ఆళ్ళగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, రాష్ట్ర మాజీ మర్కౌడ్ ఛైర్మన్ పి.పి నాగిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.పి మధుసూధన్ రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ బాబున్నీ సా, ఎం.పి.పి లు ప్రభాకర్, సైమన్, వైసీపీ నాయకుడు భూమా కిషోర్ రెడ్డి, మహిళా విభాగం జాయింట్ సెక్రటరీ డా. శశి కళ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దాల్మిల్ అమీర్ బాష, సూర్య నారాయణ రెడ్డి, జిల్లా వైఎస్సార్సీపీ నేతలు, రామలింగా రెడ్డి, రైతు సంఘాల నేతలు, అన్నదాత పోరుబాట పట్టారు. అన్నదాత కష్టాలను తీర్చాలని యూరియా కొరత లేకుండా అందించాలని, ఉల్లికి గిట్టుబాటు ధర కల్పించాలని పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని నంద్యాల ఆర్ డీఓ విశ్వనాథ్ కు అందజేశారు. అన్నదాత పోరు కార్యక్రమానికి రైతులు కదంతొక్కారు. ఈ సందరరేగా మాజీ ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్ రెడ్డి, శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, గంగుల బిజేంద్రారెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, వైసీపీ నేతలు మాట్లాడుతూ...రాష్ట్రంలో గత రెండు నెలలుగా యూరియా కొరతతో రైతన్నలు రోడెక్కారని, కూటమి ప్రభుత్వం యూరియా నిల్వలు ఉన్నాయని చెబుతున్నారని, అయితే రాష్ట్రంలో ఏ గ్రామంలో చూసినా యూరియా కోసం రైతులు ఎందుకు అగచాట్లు పడుతున్నారని ప్రశ్నించారు. యూరియా కొరత ఉందని టీడీపీ అనుకూల పత్రికల్లో కూడా ప్రధాన శీర్షికల్లో వార్తలు వస్తున్నా కూటమి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తిన రీతిగా వ్యహరించడం జరుగుతుందని విమర్శించారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను కల్పించలేకపోతున్నారని, ఉల్లిధర పడిపోయిన పరిస్థితిలో ప్రభుత్వం మద్దతు ధర కల్పించలేదన్నారు. కూటమి ప్రభుత్వం మంచి చేస్తే రైతులు ఎందుకు రోడ్కెక్కుతారని సూటిగా ప్రశ్నించారు. సీఎం చంద్రబాబుకు వ్యవసాయంపై అవగాహన లేదన్నారు. వైసీపీ పాలనలో వ్యవసాయం పండగలా ఉన్నదని, నేడు వ్యవసాయరంగం తీవ్ర సంక్షోభంలో ఉందని విమర్శించారు. అధికారయంత్రాంగం నిద్రపోతున్నదని, యూరియా పంపిణీలో టీడీపీ వారే వారికి చెందిన రైతులకే యూరియాను అందించి క ృత్రిమ కొరత స ృష్టిస్తున్నారని ఆరోపించారు. రైతాంగం తీవ్ర సంక్షోభంలో పడిపోయిందని, రైతలు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, నేడు వ్యవసాయం మానుకొనే పరిస్థితి నెలకొన్నదని తెలిపారు. నాడు రైతులపై భషీర్ బాగ్ లో జరిగిన కాల్పులు నేటికి రైతన్నలు నురచిపోలేదన్నారు. రైతులకు పార్టీలు అంటగట్టడం, కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం సరికాదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతన్నల సమస్యలను పరిష్కరించాలని వారి ఆవేదనను అధికారులకు విన్నవించేందుకు రైతన్నలకు అండగా రాకూడదా అని ప్రశ్నించారు. తమకు అడుగడుగున ఆంక్షలను విధుస్తున్నారని ఇది సరైనది కాదన్నారు. కొరతతో యూరియా బ్లాక్ మార్కెట్ కు తరలిపోతున్నదని, ప్రక్కదారి పడుతున్నదని ఆరోపించారు.

ఇప్పటికైనా అధికార యంత్రాంగం మేలుకోవాలని, ధరల స్థిరీకరణ తీసుకువచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగేంత వరకు వారికి అండగా ఉంటామని, తాటాకు చప్పుల్లకు భయపడే ప్రసక్తేలేదని, రైతుల కోసం ఎందాకైనా వెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సోమ శేఖర్ రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు పురుషోత్తమ రెడ్డి, విజయ శేఖర్ రెడ్డి, మాజీ పి.ఎ.సి.ఎస్ ఛైర్మన్ రామసుబ్బా రెడ్డి, వైసీపీ నేతలు పద్మజ రెడ్డి, నంద్యాల జిల్లా వైసీపీ నేతలు, రైతు సంఘాల నేతలు, రైతులు పాల్గొన్నారు.





## ప్రజా ఆరోగ్యం కోసం వైద్య సిబ్బంది పరుగులు



బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 9 : వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రజా ఆరోగ్యం కోసం పల్లెలకు పరుగులు తీస్తున్నారు. సమాచారం అందిందే తడవుగా సిబ్బంది గ్రామాలకు వెళ్లి వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రస్తుతం గ్రామాలలో సాధారణ వ్యాధులు విజ ృంభిస్తూ ఉండడంతో ప్రజలు ఆందోళన చెందుతూ ఉండగా వైద్య సిబ్బంది గ్రామాలలో కి వెళ్లి పరీక్షలు నిర్వహిస్తూ ఇవి సాధారణ జ్వరాలేనంటూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు దినేష్ కుమార్, సమీరాల పర్యవేక్షణలో హెల్త్ అసిస్టెంట్లు ఆశా వర్కర్లు గ్రామాలలో వైద్య సేవలు అందిస్తున్నారు. మంగళవారం ఓంకారం, మణికంఠపురం,నాయిని చెరువు ప్రాంతాలలో సిహెచ్ఓ శ ృతి, హెల్త్ అసిస్టెంట్లు మోహన్ నాయక్, దేవి, ఏఎన్ఎం వనజ, ఆశా వర్కర్లు సువర?, పార్వతి గంగమ్మలు పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించారు. లింగాపురం గ్రామంలో కూడా వైద్య సిబ్బంది పాల్గొని ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి ప్రజలకు పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను మాత్రలను పంపిణీ చేశారు.

## సులవాయి విద్యార్థి బస్సు కోసం పడిగాపులు

హొళగుంద. పల్లె వెలుగు సెప్టెంబర్09 సులవాయి గ్రాము సమయానికి బస్ నడపాలని బస్సు విద్యార్థులు విద్యార్థి సంఘం నాయకులు గ్రామవాసూలు బస్ ను అడ్డుకున్నారు సిఐటియు మండల కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ సులవాయి పెద్దహేట మూగమనగుంది సమతగేరి దాదాపు 100 మంది విద్య కోసం హ్నొళగుందకు వస్తున్నటువంటి బస్సులను పాఠశాల కళాశాల సమయానికి అనుకూలంగా నడపాలని విద్యార్థులు కోరారు. తాము ప్రతిరోజు పాఠశాల కళాశాలకు వస్తున్నప్పటికీ బస్సుల ఆలస్యంతో తమకు ఆబ్సెంట్ పడుతుందని ఇదేవిధంగా ఆబ్సెంట్ పడితే హాజరు తక్కువ ఉందని హాల్ టికెట్లు ఇవ్వక పరీక్షలకు కూడా కూర్చోబెట్టరని విద్యార్థులు తెలిపారు.సాయంత్ర సమయంలో కూడా ఇంటికి వెళ్లేసరికి రాత్రి 7 ఐతుందని విద్యార్థులు తెలియజేసారు పోయాయని ఆర్టీసీ అధికారులను అడిగితే రోడ్లు బాగా లేకపోతే మేమేం చేయాలని మీ ఊరికి త్వరలోనే సర్వీసులను నిలిపివేస్తామని చెబుతున్నారని పేర్కొన్నారు. బస్సును అడిగితే రోడ్ల గురించి చెబుతున్నారని ప్రభుత్వం రోడ్లు వేయకపోతే తామేం చేయాలని ప్రశ్నించారు. తమకు పాఠశాల కళాశాల సమయానికి అనుకూలంగా బస్సులు, హెరీల్గుందకు సర్వీస్ లు నడపాలని కోరారు. ఇంతకుముందే అడిగినప్పటికీ అధికారుల నుండి స్పందన లేదని ఇదే జరిగితే పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సులవాయ్ ముగుమానేగుంది విద్యార్థులు గ్రామ ప్రజలు విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.



## “అన్నదాత పోరు” ఆదోనిలో జోరు...

### రైతులకు మద్దతుగా వైసీపీ భారీ ర్యాలీ
### రైతు సమస్యల పరిష్కారమే లక్ష్యం....
### మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి



ఆదోని, అర్బన్ పల్లె వెలుగు సెప్టెంబర్ 09 : ఆదోనిలో అన్నదాత పోరు కార్యక్రమం వైసీపీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగింది. మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి నేత ృత్వంలో పార్టీ కార్యకర్తలు వైసీపీ కార్యాలయం నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు భారీ పాదయాత్ర నిర్వహించి అక్కడ ధర్నా చేపట్టారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బుట్టా రేణుక, ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, వైసీపీ యువనేత ప్రదీప్ రెడ్డి, ఆదోని మున్సిపల్ చైర్‌పర్సన్ సి.హెచ్ లోకేశ్వరి తదితరులు పాల్గొని రైతులకు సంఘీభావం తెలిపారు. అనంతరం నేతలు సబ్ కలెక్టర్ కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేశారు.నేతలు రైతుల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. రైతులకు అవసరమైన యూరియా ఎరువును తక్షణం అందించాలనీ, బ్లాక్ మార్కెట్‌ను కట్టడి చేసి ఎరువులను పక్కదారి పట్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మూడు నియోజకవర్గాల వైసీపీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, ఆదోని పట్టణ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొ న్నారు. రైతుల సమస్యలు పరిష్కరించే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని నేతలు హామీ ఇచ్చారు.



## గణేష్ నగర్ హత్య కేసులో నిందితురాలి అరెస్టు

### కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్




పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలులోని గణేష్ నగర్లో ఈ నెల 1వ తేదీన జరిగిన కాటసాని శివలీల (75) హత్య కేసును కర్నూలు త్రీ టౌన్ పోలీసులు ఛేధించారు. ఈ కేసులో నిందితురాలు, ఇంట్లో పనిమనిషి అయిన కురువ వరలక్ష్మి (49)ని అరెస్టు చేసినట్లు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ.. శివలీల ఇంట్లో పనిచేసే వరలక్ష్మి, ఆమెను రోకలిబండతో తలపై కొట్టి హత్య చేసిందని, ఆ తర్వాత ఆమె ఒంటిపై ఉన్న 11 తులాల బంగారు ఆభరణాలు, బ్యాంకు పాసుపుస్తకాలు, చెక్ బుక్లు తీసుకువెళ్లిందని తెలిపారు. మెయిన్ రోడ్డులో ఉన్న సీసీటీవీ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా నిందితురాలిని గుర్తించినట్లు ఎస్పీ చెప్పారు. హత్యకు ఉపయోగించిన రోకలిబండతో పాటు, చోరీకి గురైన ఆభరణాలు, బ్యాంకు పాసుపుస్తకాలు, చెక్ బుక్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందరరేగా కేసును త్వరితగతిన ఛేధించిన కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్, త్రీ టౌన్ సిఐ శేషయ్య, రూరల్ సిఐ చంద్రబాబు నాయుడు, మరియు పోలీస్ సిబ్బందిని ఎస్పీ అభినందించి రివార్డులు అందజేశారు.

## ఎరువుల బ్లాక్ మార్కెట్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరసన ర్యాలీ



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నంద్యాల జిల్లాలో “ఎరువుల బ్లాక్ మార్కెట్ పై అన్నదాత పోరు” పేరిట నిరసన ర్యాలీ నిర్వహించారు. రైతన్నకు బాసటగా వైఎస్ఆర్సీపీ తరపున రైతుల సమస్యల పరిష్కారానికి, రైతులతో కలిసి నంద్యాలలోని బొమ్మల సత్రం నుండి ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీగా వెళ్లారు. అనంతరం ఆర్డీవో గారికి వినతిపత్రం అందజేసి రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మాజీ ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి , ఎమ్మెల్సీ ఇషాక్ భాష , మాజీ ఎమ్మెల్యేలు శిల్ప రవిరెడ్డి , గంగుల నాని , రాష్ట్ర కార్యదర్శులు బుడ్డా శేష రెడ్డి , భూమా కిషోర్ రెడ్డి , పీపీ మధుసూదన్ రెడ్డి , పీపీ నాగి రెడ్డి , మాజీ మార్కెట్ చైర్మన్, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిస , పాణ్యం మాజీ జడ్పీటీసీ సూర్య నారాయణ రెడ్డి మరియు నంద్యాల డివిజన్ పరిధిలోని ఆళ్లగడ్డ, నంద్యాల, పాణ్యం నియోజకవర్గ ముఖ్య నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రతి రైతుకు యూరియా అందజేస్తాం.

### మండల వ్యవస్థాయాధికారి నాగేశ్వర్ రెడ్డి.



మహానంది, పల్లె వెలుగు రైతులు యూరియా కోసం ఎటువంటి ఆందోళన చెందవద్దని, రైతు సేవా కేంద్రాలు,ప్రైవేటు డీలర్ల ద్వారా అందజేస్తామని మండల వ్యవసాయాధికారి నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలం గాజులపల్లి గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.రైతులు సాధారణ యూరియాకు బదులు నానో యూరియాను వాడాలన్నారు. నానో యూరియా వాడుట ద్వారా పంటకు 80 శాతం నత్రజని అందుతుందని, దీని పంటపై నేరుగా పిచికారి చేస్తాం కాబట్టి పంట అన్ని భాగాలకు ఇది సులభంగా చేరుతుందన్నారు. పర్యావరణ కాలుష్యం తగ్గుతుందని, నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునని, ఖర్చు కూడా తగ్గించుకోవచ్చు అన్నారు. అనంతరం గ్రామంలో ప్రతి రైతు ఇంటికి తిరుగుతూ యూరియా అందిందా లేదా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతి రైతుకు యూరియా అందాలనేది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అన్నారు.ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు ,ఆఖరి సెప్టెంబర్ 30వ తేదీ లోపల చేయించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీనివాస రెడ్డి, వెంకటేశ్వర్లు, గ్రామ ఉద్యాన అధికారి విశ్వద రైతులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం స్వాధీనం

బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 9 : నంద్యాల ఫరూక్ నగర్ కు చెందిన గని ఇరాన్ అనే వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద 13 బస్తాల నిత్యావసర పంపిణీకి సంబంధించిన బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై జగన్మోహన్ తెలిపారు. ఇరాన్ ఏ కోడూరు గ్రామంలోని గంగమ్మ గుడి వద్ద ప్రజా పంపిణీకి ఇచ్చిన రేషన్ బియ్యాన్ని గ్రామంలో ప్రజల వద్ద కొని వాటిని అధిక ధరలకు అమ్ముకునేందుకు గాను అతని ఆటో అయిన ఏపీ 21 టిటి 9118 ఆటోలో తరలిస్తుండగా మంగళవారం ఉదయం అతన్ని అరెస్టు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. అతని వద్ద ఉన్న 13 బస్తాల రేషన్ బియ్యం తో పాటు ఆటోను సీజ్ చేసి బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ వివరించారు

## నిందితులను కఠినంగా శిక్షించాలి.

### డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ డిమాండ్.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. విశాఖ సీతమ్మధారలో ఆదివారం అత్యాచారానికి గురైన మైనర్ మూగ బాలికను ఇద్దరు యువకులు మద్యం మత్తులో అఘాయిత్యానికి పాల్పడడం చాలా విచారించదగ్గ విషయమని డిజేబుల్డ్ రైట్స్ వెలేరే అసోసియేషన్ ఏపీ (డి ఆర్ డబ్ల్యు ఏ/ఏపీ) వ్యవస్థాపక అధ్యక్షులు డిపి మస్తాన్ వలి ఆవేదన వ్యక్తం చేశారు . నంద్యాల పట్టణంలోని స్థానిక జగజ్జనని నగర్ లో ఉన్న డిజేబుల్డ్ రైట్స్ వెలేరే అసోసియేషన్ కార్యాలయంలో మస్తాన్ వలి, మాట్లాడుతూ సభ్య సమాజం తలవంచుకునేలా చివరికి దివ్యాంగుల పైన కూడా అత్యాచారాలు జరుగుతుంటే రాష్ట్ర హెూంమంత్రి అనిత మహిళా అయినప్పటికీ మహిళలపై అత్యాచారాలు,దాడులు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలు జరగడం దురద ృష్టకరమని అన్నారు. తక్షణమే ఈ ప్రభుత్వము ఈ ఘటనపై పూర్తిగా విచారణ చేసి దోషులకు దివ్యాంగుల చట్టం 2016 సెక్షన్ 89,91,92 ప్రకారం కఠిన శిక్ష విధించి ఆ కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేసియా అందించి ఆ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్,సభ్యులు జాకీర్, కేశవ, జైలాన్ భాష తదితరులు పాల్గొన్నారు.



# మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయాలనుకోవడం చాలా దారుణం

## బి.ఎస్.పి ప్రొద్దుటూరు అసెంబ్లీ అధ్యక్షులు కిరణ్ డిమాండ్



**ప్రొద్దుటూరు సెప్టెంబర్ 9 పల్లె వెలుగు** రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న మెడికల్ కాలేజీలను పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్‌షిప్ (పీపీపీ) మోడల్ ద్వారా నిర్వహించాలనే నిర?యాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని బి ఎస్ పి ప్రొద్దుటూరు అసెంబ్లీ అధ్యక్షులు కిరణ్ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు పట్టణంలోని బీఎస్పీ కార్యాలయం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు, ఈ సందరరేగా అతను మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాలను కాపాడాల్సిన ప్రభుత్వమే, వైద్య విద్యను ప్రైవేట్ వ్యాపార వర్గాల చేతికి అప్పగించడం మాకెంతో ఆందోళన కలిగిస్తోందని అన్నారు,ప్రజలకు నాణ్యమైన వైద్య విద్య అందించాలి అంటే అది ప్రభుత్వ భాధ్యత. కానీ ప్రైవేట్ భాగస్వామ్యాన్ని తీసుకురావడం వల్ల,వైద్య విద్య పూర్తిగా లాభాపేక్షల వ్యాపారంగా మారుతుందని, పేద, మధ్యతరగతి విద్యార్థులకు అవకాశాలు తగ్గిపోతాయని,ఫీజులు పెరగడం వల్ల సామాన్య విద్యార్థులకు డాక్టర్ అవ్వడం కష్టతరం అవుతుందని, మెడికల్ సేవలు కూడా వ్యాపార ధోరణిలోకి వెళ్లి, ప్రజా ఆరోగ్య రంగం మరింత దెబ్బతింటుందని,కనుక

ప్రభుత్వం ఈ నిర?యాన్ని వెనక్కి తీసుకోవాలని గట్టిగా హెచ్చరిస్తూ కోరుతున్నామని అన్నారు మెడికల్ కాలేజీలు పూర్తిగా ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ఉండాలనిప్రజలకు అందుబాటులో ఉన్న వైద్య విద్య, వైద్య సేవలను కాపాడాలనిప్రభుత్వం తన బాధ్యతను మరవకుండా, ప్రజా ప్రయోజనాన్ని కాపాడే విధంగా

వ్యవహరించాలని,లేకుంటే మేము ఉద్యమ పథంలోకి వెళ్లక తప్పదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పొద్దుటూరు అసెంబ్లీ నాయకులు హుస్సేన్ భాష నవీన్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

## ఇసుక దోపిడీని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా

### ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి



**ఆదోని రూరల్ పల్లె వెలుగు సెప్టెంబర్ 9** కర్నూలు జిల్లా మరియు ఆదోని నియోజకవర్గంలో జరుగుతున్న ఇసుక దోపిడీని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకెళ్లి ఆపడానికి ప్రయత్నం చేస్తామని ఎమ్మెల్యే పార్థసారథి తెలియజేశారు. మంగళవారం ఆదోని నియోజకవర్గం లోని ఇసుక తోలే టిప్పర్ల ఓనర్లు అంతా కలసి ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి కలిసి మంత్రాలయ నియోజకవర్గంలో ఉన్నటువంటి ఇసుక రీచులలో ఇసుక దోపిడీ ఏ విధంగా జరుగుతుందో ఎవరి కనుసన్నల్లో జరుగుతుందో ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి కి వివరించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేదలకు ఇల్లు కట్టుకోవడానికి ద ృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి ఉచితంగా ఇసుక పథకాన్ని చాలా ప్రతిష్టాత్మకంగా ఏపీలో తీసుకొస్తే కర్నూలు జిల్లాలో మాత్రం జరుగుతున్నదని దానిపైన ఇదివరకే సబ్ కలెక్టర్ జిల్లా కలెక్టర్ చాలా సీరియస్ గా కంప్లైంట్ చేసి వినతి పత్రం రాసి ఇసుక దోపిడీని ఆపాలని లేక రాశామన్నారు.ఈ యొక్క ఇసుక మాఫియా తో అధికారుల ఏమైనా చేతులు కలిపి ఇసుకో మాఫియా ముఠాకు సహకరిస్తు న్నారన్న అనుమానం నాకు వస్తుందని కాబట్టి ఈ విషయాన్ని అసెంబ్లీలో మాట్లాడి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ద ృష్టికి , ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ ద ృష్టికి తీసుకెళ్లి ప్రజలకు ఉచిత ఇసుక ఇప్పించడంలో పారదర్శకత తీసుకువస్తామని ఎమ్మెల్యే పార్థసారధి హామీ ఇచ్చారు. ఇసుక టిప్పర్ల ఓనర్లకు ఇలాంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటామని తెలిపారు.

## నారిశెట్టి సుప్రజమ్మకు ఘన సన్మానం బద్వేల్ మార్కెటింగ్ యార్డ్ చైర్‌పర్సన్ పదవిలోకి ఎంపిక నేపథ్యంలో బీజేపీ సన్మాన సభ



**పోరుమామిళ్ల, సెప్టెంబర్ 9 పల్లె వెలుగు** బద్వేల్ మార్కెటింగ్ యార్డ్ చైర్‌పర్సన్‌గా నారిశెట్టి సుప్రజమ్మకు పదవి లభించిన సందరరేగా కడప జిల్లా బీజేపీ కార్యాలయంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది. పోరుమామిళ్ల మండలం టేకురుపేట పంచాయతీ టేకూరు గ్రామానికి చెందిన నారిశెట్టి సుప్రజమ్మను జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకట సుబ్బారెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు పుప్పాల శ్రీనాథ్ రెడ్డి, కందుల మురళీమోహన్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నా రోజు రమణాచారి కలిసి నారిశెట్టి సుప్రజమ్మ, ఆమె భర్త నారిశెట్టి నాగేంద్రను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల మండల బీజేపీ నాయకులు దూల శ్రీనివాస్ రెడ్డి, పోకల బ్రహ్మయ్య, దూల మోహన్ రెడ్డి, కందుకూరి చెన్నయ్య, తమ్మిశెట్టి రమణయ్య, తిరుమల శెట్టి సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత పోరులో వైఎస్సార్ కాంగ్రెస్ బద్వేలు ర్యాలీతో వ్యతిరేకత వ్యక్తం

**బద్వేలు, సెప్టెంబర్ 9: పల్లె వెలుగు** రాష్ట్రవ్యాప్తంగా యూరియా, విత్తనాల కొరత, ప్రభుత్వ ఆర్థిక సహాయం లేకపోవడంపై వ్యతిరేకతగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్నదాత పోరు కార్యక్రమాన్ని చేపట్టింది. బద్వేలు పట్టణంలో నాలుగు రోడ్ల కూడలిలోని జడ్పీహెచ్ఎస్ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి రైతులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు.

**యూరియా బ్లాక్ మార్కెట్ పై ఘాటు విమర్శలు** రైతులకు అందాల్సిన యూరియా బస్తాలు బ్లాక్ మార్కెట్‌కు మళ్లించి, ఒక్క బస్తాను రూ.270 బదులు రూ.450%--%600 కు విక్రయించడం దారుణమని వైఎస్సార్ సీపీ నేతలు మండిపడ్డారు. బస్తా వెనుక ఉన్న లాభాల వేట ఎవరి జేబులోకి వెళ్లిందో రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించాల్సిన అవసరం ఉందని నేతలు డిమాండ్ చేశారు.

**ప్రభుత్వ వైఫల్యంపై తీవ్ర విమర్శలు** ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే సుధమ్మ, రాష్ట్ర విద్యార్థి విభాగ ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి పాల్గొని ఆర్డీవో చంద్రమోహన్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం ఎరువుల సరఫరాలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ప్రైవేటుకు అధికంగా ఎరువులు కేటాయించి, మార్క్‌ఫెడ్ హక్కును హరించారని పేర్కొన్నారు. దీంతో యూరియా బస్తాలను బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయించి, దాని లాభం కొందరి జేబుల్లోకి వెళ్లిందన్నారు.

**టీడీపీ హయాంలో రైతుల పరిస్థితి దారుణం** రైతులు ఎరువుల కొరతతో పాటు పంటలకు గిట్టుబాటు ధరలు లేక నష్టపోతున్నారని తెలిపారు. వరుసగా పంటల ధరలు పడిపోతున్నా, ప్రభుత్వం జోక్యం చేసుకుని రైతులను ఆదుకునే నిష్క్రమ చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. వరి, మిరప, పత్తి, కందులు, చీనీ, మొక్కజొన్న, ఉల్లి వంటి పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడం వల్లే రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు.

**వైఎస్సార్ సీపీ డిమాండ్లు**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ప్రభుత్వానికి పలు డిమాండ్లు చేశారు:యూరియా సహా అన్ని ఎరువులను తక్షణమే పంపిణీ చేయాలిబ్లాక్ మార్కెట్ నిలుపుదలపై చర్యలు తీసుకోవాలి ఎరువుల సరఫరాను గ్రామస్థాయిలో పర్యవేక్షించాలిగిట్టుబాటు ధరలతో పాటు ఉచిత పంటల బీమా పునరుద్ధరించాలివర్షాల వల్ల నష్టపోయిన రైతులకు వెంటనే ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలి వైఎస్సార్ సీపీ హయాంలో రైతులకు గౌరవం మాజీ ప్రభుత్వం రైతులకు చేయూతగా నిలిచిన విధానాలను గుర్తు చేస్తూ, పంట నష్టాల సమయంలో సత్వర సహాయం అందించామన్నారు. ఉల్లిపాయ కొనుగోలుతో రైతులకు మద్దతుగా నిలబడ్డామన్న వైఎస్సార్ సీపీ నేతలు, ఇప్పుడు ఆ విధానాలన్నింటినీ ధ్వంసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



## దోమల నివారణ మందు పిచికారి



**కమలాపురం సెప్టెంబర్ 9 పల్లె వెలుగు** కమలాపురం నగర పంచాయతీ కమీషనర్ శ్రీ. బి. ప్రహ్లాద్ ఆదేశాల మేరకు ఆర్ఎస్ రోడ్డు మరియు బీడీ కాలనీ ప్రదేశాలలో దోమల నివారణ మందు పిచికారి చేయడం జరిగింది. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలను రక్షించడానికి చర్యలు చేపట్టారు... కమలాపురం నగర పంచాయతీనిలో ప్రతి ఒక్క కాలనీలో దోమల నివారణ మందును పిచికారి చేస్తామని హామీ ఇచ్చారు..అలాగే ఆర్ఎస్ రోడ్డు మరియు బీడీ కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

### ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి కే భార్గవి.

**ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 9**ఐ.సి.డి.యస్ ప్రాజెక్ట్ ఆదోని పరిధిలో అంగన్ వాడి కార్యకర్త మరియు ఆయా ల నియమనమునకై అర్హులైన స్త్రీ అభ్యర్థుల నుండి ధరఖాస్తులు కోరడమైనది. ఆదోని ప్రాజెక్ట్ అంగన్ వాడి కార్యకర్త యొక్క ఖాళీల సంఖ్య -01 వాటి యొక్క వివరములు. 1.జాలిమంచి - (సెంటర్ నెం:2)-(ఓసి) ఆదోని ప్రాజెక్ట్ అంగన్ వాడి ఆయాల యొక్క ఖాళీల సంఖ్య -08 వాటి యొక్క వివరములు.

1.మదిరె -(సెంటర్ నెం: 2)-(ఓసి). 2.ఆరెకల్- (2 30: 2) -(బిసి-డి). 3.పెద్ద హరివాణం- ( 30: 3)- (ఎస్సీ) పార్ట్-2. 4.పెద్దహరివానం-(సెంటర్ 2)-(ఓసి). 5.నెట్టేకల్-( 30: 1)-(బి సి-డి) 6.పాండవగల్లు-(బీసీ-ఏ) 7.నిజాముద్దీన్ కాలనీ - (సెంటర్ నెం:2)- (బిసి-ఈ).8.కార్వాన్ పీట (దుల్షన్ భావి -2) (ఈ డబ్ల్యూ ఎస్).

**అంగన్వాడీ కార్యకర్త పోస్టునకు కావలసిన అర్హతలు.** 1.అంగన్వాడి కార్యకర్త పోస్టుకు అభ్యర్థి తప్పని సరిగా10వ తరగతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చే గుర్తింపు పొందిన బోర్డుల ద్వారా ఉతిరు?లై ఉండవలను. 2.అభ్యర్థినులు తేదీ 01.07.2025 నాటికి 21 సంవత్సరాలు వయస్సు నిండి 35 సంవత్సరాలు వయస్సు లోపు వారై ఉండవలెను.3.అభ్యర్థినులు తప్పనిసరిగా వివాహితురాలై ఉండవలెను మరియు స్థానిక నివాసితురాలై ఉండవలెను (అదే వార్డ్ కి మరియు గ్రామము సంబందించిన వారై ఉండవలెను). అంగన్వాడీ ఆయా పోస్టునకు కావలసిన అర్హతలు 1.అంగన్వాడి ఆయా పోస్టుకు 7వ తరగతి ఉత్తీరు?లై ఉండవలను, అంతకన్నా ఎక్కువ విద్యార్హత వారికి ప్రాధ్యానత ఇవ్వబడును.2.అభ్యర్థినులు తేదీ 01.07.2025 నాటికి 21వ సం.ల వయస్సు నిండి 35 సం.ల వయస్సు లోపు వారై ఉండవలెను. 3.అభ్యర్థినులు తప్పనిసరిగా వివాహితురాలై ఉండవలెను మరియు స్థానిక నివాసితురాలై ఉండవలెను (అదే వార్డ్ కి మరియు గ్రామము సంబందించిన వారై ఉండవలెను. 4.యస్.సి. యస్ టి రోస్టర్ లో అభ్యర్థినిల లో 21 సంవత్సరాలు వయసు నిండిన వారు లేనిచో దిగువ వయస్సు 18 సంవత్సరాలు నిండిన వారిని పరిగాణలోనికి తీసుకొనబడను.

**జతపరచవలసిన ధ ృవ పత్రములు** 1.పుట్టిన తేదీ/ వయస్సు ద ృవీకరణ పత్రము. 2. కుల ద ృవీకరణ పత్రము. 3.విద్యార్హత ద ృవీకరణ పత్రము - యస్.యస్.సి మార్క్ లిస్ట్, టి.సి, మరియు యస్.యస్.సి. లోపు చదివిన వారు 7 వ తరగతి మార్క్ లిస్ట్ మరియు టీ.సి. జతపరచవలెను. 4.నివాస స్థల ద ృవీకరణ పత్రము. 5.వితంతువు అయినచో భర్త మరణ ద ృవీకరణ పత్రము. 6.వికలాంగులు అయినచో పీ.హెచ్ సర్టిఫికేట్. 7.వితంతువు అయినచో 18 సం.ల పిల్లలు ఉన్నచో, పిల్లల వయసు ద ృవీకరణ పత్రము. 8.ఆధారు కార్డ్. 9. రేషన్ కార్డ్ లేదా ఓటర్ ఐ.డి. దరఖాస్తు వెంట ధ ృవ పత్రములు జిరాక్స్ కాపిలను, సెల్ౌ అడ్రస్ కవర్లు రిజిస్టర్ పోస్ట్ కొరకు స్టాంప్ లు (సెల్ౌ అటెస్టేషన్ చేయవలెను) జతపరచి సంబంధిత సి.డి.పి.ఓ కార్యాలయమునకు తేదీ 09.09.2025 నుండి 17.09.2025 సాయంత్రము 5.00 గంటల లోపల సమర్పించవలెను. ఈ యొక్క నోటిఫికేషన్ కు సవరించుట లేదా రద్దు చేయుటకు ఈ క్రింద సంతకము చేసినవారికి అధికారము కలదు.

**గమనిక: ఎంపికలో రూల్ ఆఫ్ రిసర్వేషన్ పాటించబడుతుంది.**

## పంచాయతీలకు నిధులు మంజూరు



**దొర్నిపాడు సెప్టెంబర్ 9 పల్లె వెలుగు న్యూస్** దొర్నిపాడు మండలంలోని 11 గ్రామ పంచాయతీలకు 2024-25 ఆర్థిక సంవత్సరం రెండో విడతా 15 ఆర్థిక సంఘం విడుదల అయినట్లు ఎంపీడీఓ సావిత్రి మంగళవారం తెలిపారు. అమ్మిరెడ్డినగరం 68,159, అర్జునాపురం రూ.85072. బుర్రారెడ్డిపల్లె - రూ.1,53,484, చాకరాజువేముల రూ.5.45,141, దొర్నిపాడు. 7.27,120, గుండుపాపల 62, 926 కొండాపురం 1,47, 281 క్రిష్టిపాడు 2,6 2,9 26 రామచంద్రాపురం1,7 9,5 95డబ్ల్యూ కొత్తపల్లె 3,43,781 డబ్ల్యూ గోవిందీన్నే కు 3,6 7,4 44 నిధులు వచ్చాయన్నారు. పంచాయతీల్లో పారిశుద్ధ్యం, అభివ ృద్ధి పనులు, వెచ్చించాల్సి ఉందన్నారు.ఈనిధులను గ్రామ తాగునీరు మరమ్మతులకు ఉపయోగించాలన్నారు

## ఎరువులు వాడకంపై రైతులకు అవగాహన సదస్సు

### కౌతాళం మండల వ్యవసాయ అధికారి.



**ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 9** ఈ రోజు యూరియా డిస్ట్రిబ్యూషన్ గురించి మరియు స్టేట్ లెవెల్ యూరియా ఔట్రిచ్ మరియు ఎరువుల పంపిణీ విధానంపై రైతులకు అవగాహన కల్పిస్తూ నానో యూరియా గురించి ప్రత్యేకత ను వివరించి, ఎరువులు యొక్క లభ్యత పుష్కలంగా ఉందని రాబోయే రోజుల్లో కావలసినంత ఎరువులు రైతులకు ఆర్ఎస్కే ల ద్వారా అందిస్తామని వ్యవసాయ అధికారి మరియు వ్యవసాయ సంచాలకులు ఆదోని వారు వివరించారు ఆదోని మార్కౌడ్ వారి దగ్గర దాదాపుగా 2000 టన్నులు యూరియా వచ్చిందని యూరియాకి సంబంధించి ఎటువంటి కొరత లేదని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో కౌతల%శీ% మండల తాసిల్దార్ వారు పాల్గొని రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఎరువుల పంపిణీ విధానాన్ని పర్యవేక్షించారు.

## పేరూరు గ్రామంలో స్మశాన వాటిక స్థల సమస్యను పరిష్కరించాలి.... టిడిపి నాయకుడు రామనాథ్ రెడ్డి.



**రుద్రవరం. పల్లె వెలుగు :** మండలంలోని పేరూరు గ్రామంలో నెలకొన్న స్మశాన వాటిక స్థల సమస్యను అధికారులు వెంటనే పరిష్కరించాలని టిడిపి నాయకులు రామనాథ్ రెడ్డి కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ అన్ని మతాలకు సంబంధించి స్మశాన వాటికలు ఏటిగట్టు, వంకలు వాగులు ఉన్నచోట ఏర్పాటు చేయడం వల్ల వర్షాకాలంలో ఎవరైనా చనిపోయిన సమయంలో నీరు ప్రవహిస్తూ ఉండడంతో దహన సంస్కారాలు నిర్వహించుకోవడానికి గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పేరూరు గ్రామంలో హిందూ స్మశాన వాటిక ఉన్న ప్రాంతంలో బ్రిడ్జి నిర్మాణం పనులు చేపట్టారన్నారు. సంబంధిత కాంట్రాక్టర్లు అక్కడ బ్రిడ్జి నిర్మాణానికి మట్టిని ఉపయోగించుకోవడంతో స్మశాన వాటికకు ఏర్పాటుచేసిన స్థలము లో గుంతలు ఏర్పడ్డాయి అన్నారు. దీంతో దహన సంస్కారాలు నిర్వహించుకోవడానికి ఇబ్బందికరంగా మారిందన్నారు. ఈ సమస్య గురించి బ్రిడ్జి నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్లతో చెప్పినప్పటికీ వారు ఇంతవరకు ఎటువంటి పనులు చేపట్టలేదు అన్నారు. స్మశాన వాటిక సమస్యపై ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ద ృష్టికి తీసుకువెళ్లామని ఆమె కూడా సానుకూలంగా స్పందించారని త్వరలోనే సమస్యను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. బ్రిడ్జి నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్లు వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు.

## ఈనెల 11న మండల సర్వసభ్య సమావేశం....ఎంపీడీఓ సుబ్రమణ్యం.



**రుద్రవరం. పల్లె వెలుగు:** ఈనెల 11వ తేదీన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సుబ్రహ్మణ్యం తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ 11వ తేదీ ఉదయం 10: 30 నిమిషాలకు ఎంపీపీ బాలస్వామి అధ్యక్షతన సమావేశము ప్రారంభమవుతుందన్నారు. ఈ సమావేశానికి మండలంలోని ఎంపీటీసీలు ,జడ్పిటిసి సర్పంచులు , పంచాయతీ కార్యదర్శులు ఆయా శాఖలకు చెందిన అధికారులు వారి వారి ప్రగతి నివేదికలతో సమావేశానికి తప్పకుండా హాజరుకావాలని ఎంపీడీవో కోరారు.

## అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు కొనసాగించాలి..... సిఐటి యు.



**రుద్రవరం.పల్లె వెలుగు :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తామని వేతనాలు పెంచుతామని చెప్పి వేతనాలు పెంచకపోగా ఈరోజు అంగన్వాడీలకు గతంలో వచ్చే సంక్షేమ పథకాలు అన్నిటిని కూడా అమలు చేయకుండా నిలిపివేయడం అన్యాయం అని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు జిల్లా కార్యదర్శి తల శ్రీనివాసులు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి రామచంద్రుడు అన్నారు. వారు మంగళవారం రుద్రవరంలో విలేకరులతో మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా తమ కుటుంబాలకు పోషణకు సరిపడని వేతనం ఇవ్వకపోయినా తల్లి బిడ్డ పౌష్టికాహారం అందించే విషయంలోనూ ప్రభుత్వానికి అనేక సమాచారం అందించే విషయంలో అంగన్వాడీలు ముందు వరుసలో ఉంటున్నారు కానీ వారికి సంక్షేమ పథకాలు అమలు కాకుండా చూడటం అన్యాయం. ఈరోజు అంగన్వాడీలు వారు ప్రభుత్వ ఉద్యోగులుగా చూపిస్తా ఉన్నారు. రేషన్ కార్డుకు వెళ్తే మీరు ప్రభుత్వ ఉద్యోగికదా మీకు రేషన్ కార్డు లేదంటున్నారు. తల్లికి వందనం అప్లై చేస్తే మీరు ప్రభుత్వ ఉద్యోగి కదా మీరు అర్హులు కాదు అంటున్నారు. ఈరోజు అంగన్వాడిలకి ఇచ్చే జీతం రూ 11500 ఇందులో సెక్టార్ మీటింగ్లకు ప్రాజెక్ట్ మీటింగులకు విజిట్లకు అనేక రిపోర్ట్ లో జిరాక్సు తమ సొంత డబ్బులు ఖర్చు చేసుకున్నటువంటి పరిస్థితి కూడా ఉంది పైగా 11500 జీతం ఇచ్చి నువ్వు ప్రభుత్వ ఉద్యోగి అంటే ఎంత మాత్రం సబబు. నిజంగా ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని గత కొన్ని సంవత్సరాలుగా మేం ప్రభుత్వంను కోరుతూ ఉన్నాం . అంగన్వాడీలు ప్రభుత్వ ఉద్యోగులు కానే కాదు ముమ్మాటికి అంగన్వాడీలు గౌరవ వేతనం తీసుకుండే కార్మికులు మాత్రమే అని ప్రభుత్వం చెబుతోంది. సంక్షేమ పథకాల విషయానికొస్తే మీరు ప్రభుత్వ ఉద్యోగు లని నెట్టివేయడం సరైనది కాదు. కావున కూటమి ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీల ప్రకారం అన్ని సంక్షేమ పథకాలను అంగన్వాడీ వర్కరు, ఆయాల కుటుంబాలకు వర్తింపజేయాలి అలాగే జీతం పెంచుతామనేటువంటి హామీని కూడా అమలు చేయాలని చెప్పి ఈ సందరరేగా ప్రభు త్వాన్ని డిమాండ్ చేస్తా ఉన్నాం లేని పక్షంలో ఖచ్చితంగా రాబోయే నవంబర్ డిసెంబర్ మాసాల్లో అంచలంచలుగా మా ఉద్యమాల్ని తీవ్రతరం చేయాల్సి వస్తుందని ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు.

## జింకవంక సమస్య నుండి రైతులను కాపాడుకుంటా - ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి



**ఆదోని రూరల్ పల్లె వెలుగు సెప్టెంబర్ 9** ఆదోని మండల పరిధిలోని మండగిరి రైతుల ప్రధాన సమస్యను పరిష్కరించడానికి ఆదోని ఎమ్మెల్యే ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి రైతుల అభ్యర్థన మేరకు జింకవంక స్థలానికి అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే డా పీవీ పార్థసారధి మాట్లాడుతూ ఆదోని పట్టణం నుండి ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీ(జగనన్న కాలనీ) కి వెళ్లే ప్రధాన రోడ్డులో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలకు మీరు వర్షపు వరద నీరు చేరి చెరువును తలపించే విధంగా ఉండడంతో సుమారు 150 ఎకరాల రైతులు పచ్చని పంట పొలాల్లో వర్షపు వరద నీరు చేరడంతో వేసిన పంట మొత్తం వర్షపు నీటిలో నాశనం అయిపోయిందని మా సమస్యను పరిష్కరించాలంటూ ఆదోని ఎమ్మెల్యేకు విన్నవించడంతో మంగళవారం అధికారులతో కలిసి పరిశీలించి గతంలో ఎలా ఉండేదో అలాగే వర్షపు నీరు పంట పొలాల నుండి జింక వంక రూపము లో వెళ్లిపోయే విధంగా చర్యలు వెంటనే చేపట్టాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.ఈ విషయంలో ఎలాంటి వారు ఎదురొచ్చిన పట్టించుకోవద్దని రైతులకు ఎటువంటి సమస్య లేకుండా చూడాలని ఆదేశించారు .అనంతరం సమస్య పరిష్కారానికి క ృషి చేసిన ఎమ్మెల్యే కు పలువురు రైతులు పూలమాలలు వేసి క ృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో రెవిన్యూ ఆర్ ఐ,పంచాయతీ రాజ్ శాఖ డి ఇ రాణి , ఏఈ లతో పాటు మరికొందరు అధికారులు, రైతులు పాల్గొన్నారు.



# రైతులకు అండగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ






## పత్తికొండలో అన్నదాత పోరు కార్యక్రమం విజయవంతం.

**ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 9** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆలూరు వైస్సార్సీపీ ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి, పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీ దేవమ్మ, వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి, పత్తికొండ పరిశీలకులు తెర్నేకల్ సురేందర్ రెడ్డి మరియు ముఖ్య నాయకులు పత్తికొండ అంబేద్కర్ సర్కిల్ దగ్గర నుండి ఆర్డిఓ ఆఫీస్ వరకు నిరసన ర్యాలీ అనంతరం ఆర్డీవో వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సురేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతన్నలపై కూటమి ప్రభుత్వం పక్షపాతం చూపిస్తుంది. రైతన్నల మీద ఎందుకు ఇంత కక్ష. మనుషులు తాగే లిక్కర్ మాత్రం లక్ష కేసులైన తయారు చేస్తారేమో గానీ ఈ కూటమి ప్రభుత్వ. మూడు నెలల నుంచి రైతులు ఇబ్బంది పడుతుంటే ఈ ప్రభుత్వానికి కొంచమైనా ఉనికి లేదు. రైతు పంట పండించడానికి యూరియా మాత్రం తెప్పించరు. రైతు భరోసా లేదు ఇన్పుట్ సబ్సిడీ లేదు. మా వైస్సార్సీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు రైతులకు ఏ కొరత లేకుండా ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించిన నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి. రైతన్నలకు రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు ఎరువులు అపర చేశారు. రైతు భరోసాగా సంవత్సరానికి 12500 రూపాయలు ఇవ్వడం జరిగింది. రైతులు నష్ట పోకూడదని ధరల స్థిరీకరణ నిది 3000 కోట్లు ఏర్పాటు చేసి రైతులు పండించిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేసిన వైయస్సార్సీపి ప్రభుత్వం చేసింది. మరి కూటమి ప్రభుత్వం ఎందుకు చేయలేక పోతుంది. రైతన్నల కోసం ప్రజల కోసం వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అండగా ఉంటుంది రైతుల కోసమే పోరాడుతుంది. రైతన్న పడుతున్నటువంటి ఇబ్బందులు యూరియా రైతన్నకు భరోసా కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని తెర్నకల్ సురేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ మండల కన్వీనర్లు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు,తాలూకా కార్యవర్గ సభ్యులు, మండల కార్యవర్గ సభ్యులు,వైస్ ఎంపీపీ లు సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, కో కన్వీనర్, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## కట్టలపై కందిసాగు, బీటలు భారీపంటకాల్వలు ధ్వంసం

### ధ్వంసం అయిన పంటకాల్వలు - కాల్వల నిండా పేరుక పోయిన గడ్డి



**దొర్నిపాడు సెప్టెంబర్ 9 పల్లె వెలుగు న్యూస్** పంట కాలువల కట్టెల పైన కంది సాగు ఇతరత్రా పంటలు సాగు చేయడం వల్ల పంట కాలువకు ఏర్పాటుచేసిన సిమెంటులైన్లు బీటలు భారీపంటకాల్వలు ధ్వంసం కావడంతో చివరి ఆయకట్టు పొలాలకు సాగునీరు ప్రశ్నార్థకంగా మారింది. కెసి కెనాల్ ప్రధాన కాలవ నుండి పంట కాలువల ద్వారా పొలాలకు నీళ్లను పెట్టుకోవడానికి ఏర్పాటుచేసిన కాలువ గట్ల పైన రైతులు పంటలు సాగు చేయడంతో వేర్లు భూమిలోకి తెచ్చుకొని పోయి కాలువ కట్టలు సన్నగిల్లి కాలువకు ఏర్పాటుచేసిన లైనింగులు బీటలు మారడంతోచివరి ఆయకట్టుకు నీరు చేరడం ప్రశ్నార్థకమని చెప్పవచ్చు, దొర్నిపాడు, భాగ్యనగరం, రామచంద్రాపురం, కొండాపురం గ్రామాల రైతులు చాలా మంది తమ వరిపంట సమీపంలోని పంటకాల్వ కట్టలను సైతం వదలడం లేదు. ప్రతి ఏటా కట్టలపై కంది పంటను సాగుచేస్తున్నారు. దీంతో టాక్టర్ల ద్వారా సేద్యం చేయడంతో పంటకాల్వలు ఇలా ధ్వంసం అవుతున్నాయి. అంతేగాక ఎక్కడ బడితే అక్కడ నీటి మల్లింపుకుకాల్వలను పగలుగొట్టి దారులు ఏర్పాటు చేస్తున్నారు. లైనింగ్లు పగుళ్లు ఇవ్వడంతో నీరంతా వ ృధా అవుతూ చివరి పంటలకు చేరడం లేదు. అధికారులు స్పందించి తగుచర్యలు తీసుకోవాలని రైతులుకోరుతున్నారు.





## కాణిపాక వరసిద్ధి వినాయకునికి పట్టు వస్త్రాలు.



**మహానంది, పల్లె వెలుగు** మహానంది దేవస్థానం తరపున ఆలయ ఈవో ఎన్ శ్రీనివాసరెడ్డి కాణిపాకంలో వెలసిన వరసిద్ధి వినాయక స్వామికి పట్టు వస్త్రాలు మంగళవారం సాయంత్రం సమర్పించారు. కాణిపాక ఆలయ ఈవో కే పెంచల కిషోర్ వీరికి స్వాగతం పలికారు. అనంతరం క్షేత్రంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు .కాణిపాక క్షేత్రంలో జరిగే వరసిద్ధి వినాయక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆనవాయితీ ప్రకారం మహానంది ఆలయం తరపున పట్టు వస్త్రాలను సమర్పించినట్లు మహానంది ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. పూజా కార్యక్రమాలు అనంతరం మహానంది దేవస్థానం ఈవో శ్రీనివాసరెడ్డి, ఏఈఓ మధులను కాణిపాక దేవస్థానం ఈవో పెంచల కిషోర్ శేష వస్త్రాలతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహానంది దేవస్థానం పర్యవేక్షకులు అంబటి శశిధర్ రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య, వేద పండితులు రవిశంకర అవధాని, నాగేశ్వర శర్మ, ఉప ప్రధానార్చకులు కొమ్మద్ది శంకరయ్య, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం ద్వారా వాషింగ్ మిషన్లు పంపిణీ..

### బిజెపి మండల నాయకులు దేశాయ్ గురురాజ్

**నందవరం పల్లె వెలుగు సెప్టెంబర్ 9** నందవరంలో తపాలా కార్యలయంలో దేశాయ్ నెట్వర్క్ అదినేత మరియు బిజెపి నాయకులు గురురాజ్ దేశాయ్ లబ్దిదారులకు వాషింగ్ మిషన్లు పంపిణి చేసారు. ఈ సంధర్బంగా గురురాజ్ దేశాయ్ మాట్లాడుచూ దేశములో బడుగు బలహీన వర్గాల ప్రజలకు పెద్దపీట వేసిన పార్టి ఎదయినా ఉంటే అది బిజెపి పార్టీ ఒక్కటే అని చెప్పారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం ద్వారా అన్ని కులాలవారికి పనిముట్ల కొరకు దాదాపుగా 20 వేల రూపాయలవరకు బిజెపి ప్రభుత్వం సహయం చేస్తుంది. అలాగే లబ్దిదారులకు శిక్షణ ఇచ్చి వారికి స్టయిఫండ్ కూడా ఇవ్వడం జరుగుతుంది. ఈ అవకాశాన్ని అర్హత ఉన్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బడుగు బలహీన వర్గాల ప్రజలకు దాదాపుగా 29 పథకాలను మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టింది పేదలపాలిట ఆశాజ్యోతి మన భారత దేశ ప్రధాని మోదీగారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోస్టుమాస్టర్ మరియు వారి సిబ్బంది, సినియర్ నాయకులు బి ఎల్ నారాయణ గారు, మాజీ సర్పంచు రామన్న గౌడు గారు, బిజెపి నాయకులు భీమేష్, బిజెపి నాయకుడు %ఖ%. శివ, బిజెపి మైనారిటి నాయకుడు అబ్దుల్, విక్టర్, పెయింటర్ శ్రీను, మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## బాలాజీ పాఠశాలలో వైభవంగా తెలుగు భాష దినోత్సవం

**ములుగు జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 09:( పల్లె వెలుగు)** ములుగు జిల్లా కేంద్రంలోని బాలాజీ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ రాజేంద్రప్రసాద్ రెడ్డి విచ్చేసి ఉపాధ్యాయులకు విద్యార్థిని,విద్యార్థులకు తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షుడు పాఠశాల ప్రధానాచార్యులు కొలగాని రజనీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ తొలి పొద్దు,వేగుచుక్క, ఉద్యమమే ఊపిరిగా, తెలంగాణ గొడవను,నా గొడవగా భావించి నిజాం పాలకుల నిరంకుశత్వాన్ని అక్షరాయుధంతో అణిచివేసిన ప్రజా కవి కాళోజి జన్మదినమే తెలంగాణ తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నాం అని అన్నారు.”ఉదయం కానే కాదు అనుకోవడం నిరాశ “ఉదయం అలాగే ఉండాలనుకోవడం దురాశని” నొక్కి వక్కాణించిన కాలన్న అని విద్యార్థులకు వివరించారు యాస,ప్రాసలతో కూడిన తెలుగు భాషను మనమందరం గౌరవించాలని విద్యార్థులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పూరే?ందర్, చంద్రమౌళి, సుక ృత, సురేష్, సోనియా, రవి, శ్రీకాంత్ మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆదోని జిల్లా సాధన ఐక్య వేదిక ప్రభుత్వానికి విజ్ఞప్తి

### ఆదోని ప్రాంతం మెడికల్ కాలేజీని ప్రభుత్వమే నిర్వహించాలి.

### ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన ఆదోని జిల్లా సాధన కన్వీనర్ నూర్ అహ్మద్.



**ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 9** అత్యంత వెనుకబడిన ఆదోని ప్రాంత మెడికల్ కాలేజీని ప్రభుత్వమే నిర్వహించాలని ఆదోని జిల్లా సాధన ఐక్యవేదిక తరపున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము. ఎందుకంటే రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన ప్రాంతమైన ఆదోని ప్రాంతాన్ని ప్రభుత్వము ఎంతో ఆదుకోవాల్సిన అవసరం ఉంది. గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో ఆదరాబాదరాగా మెడికల్ కాలేజీల నిర్మాణం ఆరంభించి కేంద్రం నుండి అనుమతులు తీసుకురావటంలో మోసపూరిత విధానాలు అవలంబించటంతో రాష్ట్రం ఎన్నో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు కోల్పోయింది. రాష్ట్రంలో ఇతర మెడికల్ కాలేజీ గురించి ప్రస్తావించము కాని ఆదోని ప్రాంతంలో ఉన్న అత్యంత పేదరికం,నిరక్షరాస్యత,వెనుకబాటుతనం గల ప్రజలకు వైద్య సౌకర్యాల కల్పన కోసం ఆదోని మెడికల్ కాలేజీని ఆంధ్ర ప్రదేశ రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత తీసుకుని నిర్వహించాలని ప్రార్థిస్తున్నాము. ఈ విషయమై ప్రత్యేక జీ.ఓ. తీసుకు రావాలని ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు ఆదోని జిల్లా సాధన ఐక్యవేదిక తరపున,యావత్ ఆదోని ప్రాంత ప్రజానీకం తరపున విజ్ఞప్తి చేస్తున్నాము. ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి మరియు ఆదోని, ఆలూరు, ఎమ్మిగనూరు, మంత్రాలయం మరియు పత్తికొండ ప్రజా ప్రతినిధులు మరియు ప్రతిపక్ష నాయకులు ఆదోని మెడికల్ కాలేజీ హెూదా కోసం ప్రయత్నించాలని ఆదోని జిల్లా సాధన ఐక్యవేదిక తరపున విజ్ఞప్తి.

## ఎరువులు వాడకంపై రైతులకు అవగాహన సదస్సు

### కౌతాళం మండల వ్యవసాయ అధికారి.



**ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 9** ఈ రోజు యూరియా డిస్ట్రిబ్యూషన్ గురించి మరియు స్టేట్ లెవెల్ యూరియా ఔట్రిచ్ మరియు ఎరువుల పంపిణీ విధానంపై రైతులకు అవగాహన కల్పిస్తూ నానో యూరియా గురించి ప్రత్యేకత ను వివరించి, ఎరువులు యొక్క లభ్యత పుష్కలంగా ఉందని రాబోయే రోజుల్లో కావలసినంత ఎరువులు రైతులకు ఆర్ఎస్కే ల ద్వారా అందిస్తామని వ్యవసాయ అధికారి మరియు వ్యవసాయ సంచాలకులు ఆదోని వారు వివరించారు ఆదోని మార్కొడ్ వారి దగ్గర దాదాపుగా 2000 టన్నులు యూరియా వచ్చిందని యూరియాకి సంబంధించి ఎటువంటి కొరత లేదని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో కౌతల%శీ% మండల తాసిల్దార్ వారు పాల్గొని రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఎరువుల పంపిణీ విధానాన్ని పర్యవేక్షించారు.

## రాష్ట ఉత్తమ అధ్యాపకునిగా అవార్డు అందుకున్న సయ్యద్ బాబు



**పాణ్యం, సెప్టెంబర్ 9, పల్లె వెలుగు:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జువాలజీ అధ్యాపకునిగా పనిచేస్తున్న సయ్యద్ బాబు రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపకునిగా అవార్డు లభించినట్లు ప్రిన్సిపల్ పివి రామన్ తెలిపారు. ఈ సందఠరేగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ అధ్యాపకుడు దాదాపు 33 సంవత్సరాల నుండి ఈ విద్యా వ ృత్తిలో కొనసాగుతున్నాడు అని, ఈ అధ్యాపకుని విశిష్ట సేవలు గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం 2025 సంవత్సరానికి గాను రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపకునిగా ఎంపిక చేయడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ గా నేను నాతోపాటు తోటి అధ్యాపకులు ఎంతో ఆనంద పడుతున్నామని అన్నారు. గురుపూజోత్సవం సందఠరేగా ఈనెల సెప్టెంబర్ 5వ తేదీన విజయవాడలో జరిగిన సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ఈ అవార్డు స్వీకరించడం ఎంతో అభినందనీయమని ఆయన అన్నారు. ఇందులో భాగంగా స్వర? పథకం, ప్రశంసా పత్రం, మేమెంటో,నగదు పురస్కారం అధ్యాపకునికి అందజేశారు. ఈ పురస్కారం సందఠరేగా కళాశాలలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయునికీ జనసేన నాయకుల సత్కారం.

**సి బెళగల్ పల్లెవెలుగు సెప్టెంబర్ 9** కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గం సి.బెళగల్ మండల పరిధిలో ఉన్నటువంటి బురాన్ దొడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో తెలుగు ఉపాధ్యాయుని గా నిర్వహిస్తున్న గోపాల్ ఆచారి ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎన్నికైన సందఠరేగా జనసేన నాయకులు పెమర దస్తగిరి, పోలకల్ మామిడి చెట్ల బాలముని, గుండ్రేవుల గోపి, బురాన్ దొడ్డి సురేష్ బాబు తదితరులు కలిసి ఉత్తమ ఉపాధ్యాయుని శాలువాకప్పి,పూలమాలవేసి సత్కరించారు. కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థినీలు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## గోదావరి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు సమగ్ర ప్రణాళికను రూపొందించాలి :జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి సెప్టెంబర్ 09 పల్లె వెలుగు ప్రతినిధి**: గోదావరి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు సమగ్ర ప్రణాళికను రూపొందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో గోదావరి పుష్కరాలు నిర్వహణకు శాఖల వారిగా చేయాల్సిన ఏర్పాట్లుపై రెవెన్యూ,పోలీస్,పంచాయతీ రాజ్,మిషన్ భగీరథ,ఇరిగేషన్,అగ్నిమాపక,వైద్య,ఆర్టీసీ,విద్యుత్తు, ఉద్యానఆర్ అండ్ బి,మహిళా సంక్షేమ,జాతీయ రహదారులు,మత్స్య,దేవాదాయ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ 2027 సంవత్సరంలో జరుగనున్న గోదావరి పుష్కరాల సందరరేగా లక్షలాది భక్తులు రానున్న నేపథ్యంలో అన్ని శాఖలు సమన్వయంతో ముందుగానే భక్తులకు చేపట్టాల్సిన సౌకర్యాలపై సమగ్ర కార్యచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, విద్యుత్, శానిటేషన్, వైద్య, రవాణా, భద్రత తదితర సౌకర్యాలను సమగ్రంగా కల్పించాల్సిన అవసరం ఉన్నందున రానున్న 3 రోజుల్లో చేపట్టాల్సిన పనులపై అంచనా నివేదికలు అందచేయాలని ఆదేశించారు. ప్రత్యేకంగా ఘాట్ల వద్ద శుభ్రత, భద్రతా చర్యలు,ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాలు, తాత్కాలిక వసతి గ ృహాలు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేసే దిశగా తక్షణం శాఖల వారీగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి,ఇతర శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ గుర్తింపు ప్రక్రియ వల్ల విద్యార్థుల,సిబ్బంది హాజరు నమోదులో పారదర్శకత ఉంటుంది :జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి సెప్టెంబర్ 09 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, సంక్షేమ వసతి గ ృహాల విద్యార్థుల యు-డైస్ నమోదు, విద్యార్థులు, సిబ్బంది ముఖ గుర్తింపు హాజరు నమోదు నూరు శాతం అమలు కావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో విద్యార్థులు వివరాలు యు-డైస్ లో నమోదు, ముఖ గుర్తింపు ద్వారా విద్యార్థులు, సిబ్బంది హాజరు నమోదు, అడ్మిషన్ల పురోగతి, ఉత్తమ ఫలితాల సాధన, సౌకర్యాల కల్పన వంటి అంశాలపై జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, సంక్షేమ అధికారులు, మోడల్ ఇంటర్ కళాశాలల ప్రత్యేక అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి హాజరు, ప్రతి ఉపాధ్యాయుని సమయపాలన పారదర్శకంగా నమోదు చేసేందుకు ప్రభుత్వం చేపట్టిన ముఖ గుర్తింపు నమోదును నూరు శాతం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ముఖ గుర్తింపు ప్రక్రియ వల్ల విద్యార్థుల, సిబ్బంది హాజరు నమోదులో పారదర్శకత ఉంటుందని తెలిపారు. ఇంటర్ లో ప్రతి విద్యార్థి ఉత్తీర?త, నూరు శాతం ఫలితాలు సాధించాలని స్పష్టం చేశారు. విద్యార్థుల ఉజ్వలన భవిష్యత్తు కల్పనలో భాగంగా లెక్చరర్లు ప్రతి విద్యార్థి ఉత్తీర?త సాధనకు క ృషి చేయాలని తెలిపారు. జిల్లాలో మొత్తం 34 జూనియర్ కళాశాల్లో ఇంటర్ మొదటి సంవత్సరంలో 1644 మంది, ఇంటర్ రెండో సంవత్సరంలో 1566 మంది విద్యార్థులు విద్యానభ్యసిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఇంటర్మీడియట్ అధికారి వెంకన్న, డీఈఓ రాజేందర్, అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, మోడల్ కళాశాలల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి నియోజకవర్గని అన్ని విధాల అభివ ృద్ధి చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి సెప్టెంబర్09** భూపాలపల్లి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల సమగ్రాభివ ృద్ధే ప్రధాన లక్ష్యమని, నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు క ృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం భూపాలపల్లి నియోజకవర్గంలోని మొగుళ్ళపల్లి, టేకుమట్ల, చిట్యాల మరియు గణపురం మండలాల్లోని వివిధ గ్రామాలల్లో ఎమ్మెల్యే పర్యటించారు. మంగళవారం ఒక్కరోజే సుమారు రూ.16 కోట్ల 40 లక్షలతో వివిధ అభివ ృద్ధి పనులకు శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ. పార్టీలకతీతంగా అన్ని గ్రామాలను అభివ ృద్ధి పరచనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజాప్రతినిధుల సమన్వయంతో, ప్రజల భాగస్వామ్యంతో సీఎం నేత ృత్వంలోని ప్రజా ప్రభుత్వం అభివ ృద్ధి చేయడానికి దోహదపడుతుందని తెలిపారు. చేపట్టిన అభివ ృద్ధి పనులు నాణ్యతతో పాటు సకాలంలో పూర్తయ్యేలా కాంట్రాక్టర్లు, గుత్తేదారులు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజల డబ్బుతో జరుగుతున్న ప్రతి పనిలో పారదర్శకత ఉండాలని, అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివ ృద్ధి పనులు చేస్తూ, ప్రతి గ్రామంలో సమగ్రాభివ ృద్ధి సాధించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం మొగుళ్ళపల్లి మండలం రంగాపురం గ్రామంలో రంగాపురం నుండి జూకల్ వరకు రూ.30 లక్షలు, ఇస్సిపేటలో ఇస్సిపేట నుండి చింతలపల్లి వయా పాత ఇస్సిపేట వరకు రూ.100 లక్షలు, ఇస్సిపేట నుండి వాగోడ్డుపల్లి వరకు రూ.120 లక్షలతో శంకుస్థాపనలు చేశారు. టేకుమట్ల మండలం అంకుశాపూర్ గ్రామంలో అంకుశాపూర్ నుండి సుబ్బక్కపల్లి వరకు రూ.10 లక్షలు, రామక ృషా?పూర్(టి) ఆర్ అండ్ బి రోడ్డు నుండి అంకుశాపూర్ వరకు రూ.10 లక్షలు, రామక ృషా?పూర్(టి) నుండి వ్యవసాయ పంట పొలాలకు వెళ్లే రోడ్డు రూ.100 లక్షలు, వెలిశాల గ్రామంలో రూ. 20 లక్షలతో కొత్తగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. చిట్యాల మండలం గిద్దెముత్తారం గ్రామంలో గిద్దెముత్తారం నుండి కాల్వపల్లి గ్రామాల మధ్యలో రూ.100 లక్షల రూపాయలతో స్లాబ్ కల్వర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గణపురం మండలం గణపురం మండల కేంద్రంలో చర్లపల్లి చింతల నుండి లడ్డబండ వాగు వరకు రూ.130 లక్షలు, ఆర్ అండ్ బీ రోడ్డు బీసీ కాలనీ బుద్ధారం నుండి చెంచు కాలనీ మీదుగా రామాంజపూర్ వరకు రూ.400 లక్షల, గణపురం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ నుండి లడ్డబండ వాగు వరకు రూ.20 లక్షలు, కోటగుళ్ల నుండి మామిండ్ల పంపు వరకు రూ.50 లక్షలు, కోటగుళ్ల నుండి స్మశాన వాటిక వరకు రూ.250 లక్షలు, చెల్పూర్ గ్రామంలోని పంచాయతీరాజ్ రోడ్డు నుండి చెల్పూర్ మాటు వరకు రూ.100 లక్షలు, పిడబ్ల్యుడి రోడ్డు కుందయ్యపల్లి నుండి చెల్పూర్ వరకు రూ.100 లక్షలు, రవి నగర్ నుండి టేకులపాడు వరకు రూ.100 లక్షలతో రోడ్ల అభివ ృద్ధి పనులకు స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, గ్రామస్తులతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పోలినేని లింగారావు, మొగుళ్లపల్లి తహసిల్దార్ జాలీ సునీతా రెడ్డి, మొగుళ్లపల్లి ఎంపీడీవో గోడిశాల సురేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తక్కలపల్లి రాజు, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ, మొగుళ్ళపల్లి పిఏసిఎస్ చైర్మన్ సంపెల్లి నరసింహారావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కుమారస్వామి, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## దేవస్థాన అభివ ృద్ధికి

### 48 లక్షల రూపాయల నిధులు మంజూరు



**గూడూరు పల్లెవెలుగు సెప్టెంబర్ 9** గూడూరు మండలం పెంచికలపాడు గ్రామంలోని శ్రీ ఆంజనేయ రామేశ్వర స్వామి దేవస్థాన పునరుద్ధరణపనులకోసం రాష్ట్ర ప్రభుత్వానికి మరియు దేవాదాయ ధర్మాదాయ శాఖామంత్రి అనం రామనారాయణ రెడ్డిని నిధుల కోసం సహాయం కోరడంతో ఆలయ అభివ ృద్ధి పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం 48 లక్షల రూపాయలు మంజూరు చేసిన సందరరేగాకేడీసీసీబీ చైర్మన్ డి విషు?వర్ధన్ రెడ్డి కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మంగళవారం పెంచికలపాడు గ్రామ పెద్దలకు ఆలయ కమిటీ సభ్యులకు మంజూరైన పత్రాన్ని అందజేశారు. ఈ నిధులు మంజూరు కావడంతో గ్రామస్తులు రాష్ట్ర ప్రభుత్వానికి సిఎం నారా చంద్రబాబు నాయుడుకి మరియు మంత్రికి మరియు డి.విషు?వర్ధన్ రెడ్డికి ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి లకు ధన్యవాదాలు తెలిపారు.

## అనంత విద్యాసంస్థల విద్యార్థుల ప్రభంజనం...

### 15 మందికి మెగా డీఎస్సీలో ఉద్యోగాలు..

### అభ్యర్థులకు అభినందన సభ నిర్వహించి సత్కారం





**ఆళ్లగడ్డ సెప్టెంబర్ 9 పల్లె వెలుగు** ఆళ్ళగడ్డ పట్టణంలోని అనంత విద్యాసంస్థలో టిటిసి, డిగ్రీ విద్యను అభ్యసించిన 15 మంది విద్యార్థులు ఇటీవల నిర్వహించిన మెగా డీఎస్సీ పరీక్షలో ఎస్ జి టి, స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగాలను సాధించారు. ఈ సందరరేగా అనంత కళాశాల ఆవరణలో మంగళవారం నిర్వహించిన విద్యార్థుల అభినందన సభలో కళాశాల అధినేత అనంత రామ సుబ్బారెడ్డి, చైర్మన్ అనంత విజయలక్ష్మి ఉద్యోగాలు సంపాదించిన అభ్యర్థులను అభినందించారు. విద్యాసంస్థల అధినేత రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ తమ ఇన్స్టిట్యూషన్ స్థాపించిన అనతికాలంలో ఇక్కడ చదువుకున్న 15 మందికి ఒకేసారి ఉద్యోగాలు రావడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. అనంత ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ లో భాగమైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర డి ఈ డి, డిగ్రీ కాలేజీ లో చదివిన విద్యార్థులే కైవసం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ సందరరేగా అభ్యర్థులను ఆయన ఘనంగా సత్కరించారు. అమ్మ కళాశాలలో చదివిన చిరంజీవి అనే విద్యార్థి చిన్నతనంలోనే తల్లిదండ్రులు కోల్పోయిన, మేనమామ సహాయంతో తమ కళాశాలలో ఎంతో పట్టుదలగా చదువుకొని డీఎస్సీలో ఏకంగా మూడు ఉద్యోగాలు సాధించి అందరికీ ప్రేరణగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోట కందుకూరు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎర్రమల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సాహిత్యం ద్వారా సమాజ మార్పుకు క ృషి చేసిన ప్రజాకవి కాళోజి

### కాళోజి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించిన :జిల్లా కలెక్టర్





**భూపాలపల్లి సెప్టెంబర్ 09 పల్లె వెలుగు ప్రతినిధి**: సాహిత్యం ద్వారా సమాజ మార్పుకు కృషి చేసిన ప్రజాకవి కాళోజీ నారాయణరావును సూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపునిచ్చారు. మంగళవారం ఐడిఓసి కార్యాల యంలో నిర్వహించిన కాళోజీ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందరరేగా కలెక్టర్ కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కాళోజీ రచనలు ప్రజల్లో చైతన్యం నింపాయని, ఆయన జీవితం అందరికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. తన కవిత్వం ద్వారా స్వరాష్ట్ర ఆకాంక్షను రగిలించి, తెలంగాణ ప్రజలను జాగ ృతం చేసిన మహాకవి కాళోజి నారాయణరావు జయంతిని రాష్ట్ర ప్రభుత్వం తెలుగు భాషా దినోత్సవంగా ప్రకటించినట్లు తెలిపారు.తెలంగాణా భాషా దినోత్సవంగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 9న నిర్వహించడం ద్వారా కాళోజి సాహిత్య సేవలను స్మరించుకోవడం గర్వకారణమని, కాళోజి కవిత్వంలో మన భాష, మన భూమి, మన సంస్కృతి ప్రతిబింబించాయని పేర్కొన్నారు.కాళోజి కవి మాత్రమే కాదని, సామాజిక చైతన్యానికి మార్గదర్శకులని కొనియాడారు.కాళోజి చూపిన మార్గంలో సాగితే మన భాష, మన సంస్కృతి మరింత వెలుగొందుతాయని సూచించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్,కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మావోయిస్టు పార్టీ కమాండర్ ఇన్ చీఫ్ గా తిప్పరి తిరుపతి?



**ఖమ్మం సెప్టెంబర్09 పల్లె వెలుగు ప్రతినిధి:** మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న నంబాల కేశవరావు, అలియాస్ బస్వరాజు అలియాస్ గంగన్న ఎన్‌కౌంటర్ నేపథ్యంలో ఆ పార్టీ కొత్త దళపతి ఎవరనే చర్చ ప్రారంభమైంది. కమ్యూనిస్టు, విప్లవ శ్రేణులతో పాటు సాధారణ ప్రజలతో పాటు సర్కారు వర్గాల్లో ముఖ్యంగా సాయుధ బలగాల్లో ఈ ప్రశ్న ఉదయిస్తోన్నమాట వాస్తవమే.ప్రస్తుతం మావోయిస్టు పార్టీలో కీలక స్థానాల్లో ఉన్న ఇద్దరు తెలంగాణ నేతల్లో ఒకరికి లేదా? బెంగాల్‌కు చెందిన నాయకునికి ఈ బాధ్యతలు తాత్కాలికంగా అప్పగిస్తారనే అభిప్రాయా లు వ్యక్తం అవుతుండగా. తాజాగా మావోయిస్టు పార్టీ కొత్త చీఫ్‌గా తిప్పిరి తిరుపతి అలియాస్ దేవుజీ,ని కొత్త సెక్రెటరీగా నియమించినట్టు తెలిసింది.అయితే.. మావోయిస్టు పార్టీలో ప్రత్యేక ప్లీనరీ, లేదా మహాసభల్లో మాత్రమే పూర్తి స్థాయి ప్రధాన కార్యదర్శిని ఎన్నుకునే అవకాశం ఉంటుంది. ఎన్కౌంటర్లో మరణించిన కేశవరావు,ఆలియాస్ బసవరాజు,మ ృతి చెందిన మూడున్నర నెలల తర్వాత మావోయిస్టు పార్టీ కరీంనగర్ జిల్లాకు చెందిన తిప్పరి తిరుపతి అలియాస్ దేవోజిని, కొత్త కేంద్ర నాయ కుడిగా నియమించినట్లు సమాచారం.

# అన్ని గ్రామాల సమగ్రాభివ ృద్ధే ప్రధాన లక్ష్యం





### రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు క ృషి చేస్తా ఎమ్మెల్యే జీఎస్సార్..

### - రూ.1640 లక్షలతో వివిధ అభివ ృద్ధి పనులకు శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే..

### - పనులన్నీ నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని గుత్తేదార్లకు సూచించిన ఎమ్మెల్యే..

**భూపాలపల్లి సెప్టెంబర్ 09 పల్లె వెలుగు ప్రతినిధి**: నియోజకవర్గంలోని అన్ని గ్రామాల సమగ్రాభివ ృద్ధే ప్రధాన లక్ష్యమని,నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు క ృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని మొగుళ్ళపల్లి, టేకుమట్ల, చిట్యాల మరియు గణపురం మండలాల్లోని వివిధ గ్రామాలల్లో ఎమ్మెల్యే పర్యటించారు.ఒక్కరోజే సుమారు రూ.16 కోట్ల 40 లక్షలతో వివిధ అభివ ృద్ధి పనులకు శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు చేశారు.అనంతరం ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మాట్లాడారు.పార్టీలకతీతంగా అన్ని గ్రామాలను అభివ ృద్ధి పరచనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజాప్రతినిధుల సమన్వయంతో, ప్రజల భాగస్వామ్యంతో సీఎం నేత ృత్వంలోని ప్రజా ప్రభుత్వం అభివ ృద్ధి చేయడానికి దోహదపడుతుందని తెలిపారు. మంగళవారం నాణ్యతతో పాటు సకాలంలో పూర్తయ్యేలా కాంట్రాక్టర్లు, గుత్తేదారులు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజల డబ్బుతో జరుగుతున్న ప్రతి పనిలో పారదర్శకత ఉండాలని, అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివ ృద్ధి పనులు చేస్తూ, ప్రతి గ్రామంలో సమగ్రాభివ ృద్ధి సాధించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే చెప్పారు.రంగాపురం గ్రామంలో రంగాపురం నుండి జూకల్ వరకు రూ.30 లక్షలు, ఇస్సిపేటలో ఇస్సిపేట నుండి చింతలపల్లి వయా పాత ఇస్సిపేట వరకు రూ.100 లక్షలు, ఇస్సిపేట నుండి వాగోడ్డుపల్లి వరకు రూ.120 లక్షలతో శంకుస్థాపనలు చేశారు.అంకుశాపూర్ గ్రామంలో అంకుశాపూర్ నుండి సుబ్బక్కపల్లి వరకు రూ.10 లక్షలు,రామక ృషా?పూర్(టి) ఆర్ అండ్ బి రోడ్డు నుండి అంకుశాపూర్ వరకు రూ.10 లక్షలు,రామక ృషా?పూర్(టి) నుండి వ్యవసాయ పంట పొలాలకు వెళ్లే రోడ్డు రూ. 100 లక్షలు, వెలిశాల గ్రామంలో రూ. 20 లక్షలతో కొత్తగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు.గిద్దెముత్తారం గ్రామంలో గిద్దెముత్తారం నుండి కాల్వపల్లి గ్రామాల మధ్యలో రూ.100 లక్షల రూపాయలతో స్లాబ్ కల్వర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.గణపురం మండల కేంద్రంలో చర్లపల్లి చింతల నుండి లడ్డబండ వాగు వరకు రూ.130 లక్షలు, ఆర్ అండ్ బీ రోడ్డు బీసీ కాలనీ బుద్ధారం నుండి చెంచు కాలనీ మీదుగా రామాంజపూర్ వరకు రూ.400 లక్షల రూపాయలు. గణపురం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ నుండి లడ్డబండ వాగు వరకు రూ.20 లక్షలు, కోటగుళ్ల నుండి మామిండ్ల పంపు వరకు రూ.50 లక్షలు. కోటగుళ్ల నుండి స్మశాన వాటిక వరకు రూ.250 లక్షలు, చెల్పూర్ గ్రామంలోని పంచాయతీరాజ్ రోడ్డు నుండి చెల్పూర్ మాటు వరకు రూ.100 లక్షలు, పిడబ్ల్యుడి రోడ్డు కుందయ్యపల్లి నుండి చెల్పూర్ వరకు రూ.100 లక్షలు, రవి నగర్ నుండి టేకులపాడు వరకు రూ.100 లక్షలతో రోడ్ల అభివ ృద్ధి పనులకు స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, గ్రామస్తులతో కలిసి శంకుస్థాపనలు చేశారు.



# మేడారం ఖ్యాతిని ప్రపంచం నలుమూలల తెలిసేలా మేడారం జాతర ఏర్పాట్లు.





## మంత్రి ధనసరి అనసూయ ,సీతక్క.

ములుగు జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 9, (పల్లె వెలుగు న్యూస్) ఈ నెల 13 న మేడారం విచ్చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత రెడ్డి పర్యటనను విజయవంతం చేయండి. ఆసియా ఖండంలో అతి పెద్ద రెండవ కుంభమేళాను భక్తులకు ఇబ్బందులు లేకుండా నిర్వహిస్తాం. ఈరోజున గోవిందరావుపేట మండల కేంద్రంలోని సోమలగడ్డ రోడ్డు ఎదురుగా ఉన్న పి.ఎస్.ఆర్. గార్డెన్స్ యందు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ములుగు జిల్లా స్థాయి ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖా మంత్రి దనసరి అనసూయ సీతక్క విచ్చేసి మేడారం సమ్మక్క - సారలమ్మ తల్లుల విశిష్'త ప్రపంచం నలుమూలల తెలిసేలా మేడారం జాతర ఏర్పాట్లు నిర్వహిస్తామని, ఈ నెల 13న మేడారం జాతర ఏర్పాట్లను పరిశీలించడానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని కార్యకర్తలను కోరారు. ఈ సందరమ్ముగా సీతక్క మాట్లాడుతూ బి.ఆర్.ఎస్. పార్టీ పదేండ్లు అధికారంలో ఉండి లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తా అని భర్తీ కూడా చేయలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే 53000 ఉద్యోగాలను భర్తీ చేశాం అని, ఇంకా 22000 ఉద్యోగాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం అని, అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నాం అని, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేసిందని, కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి ఐ.టి.డి.ఏ. పరిధి నుండి గిరిజన ప్రాంతాల్లో ఇండ్లు ఎక్కువగా వచ్చేలా మాట్లాడి, 1500 ఇండ్లు అదనంగా ఇవ్వడం జరిగిందని, అలాగే రైతు భరోసాతో సంవత్సరానికి 12000/- రూపాయలు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో రైతు కూలీలకు సంవత్సరానికి 12000/- రూపాయలు, రేషన్ కార్డులు లేని వారికి అందరికీ రేషన్ కార్డులు ఇస్తున్నాం అని, అలాగే ఇందిరమ్మ ఇండ్ల రెండవ విడతంకుడా మంజూరు చేస్తాం అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పని చేయాలని కోరారు. ప్రజల్లోకి కార్యకర్తలు చొచ్చుకొని పోవాలి అని ప్రజా సమస్యల పరిష్కారం దిశగా నాయకులు అడుగులు వేసి అర్హులైన వారికి ప్రజాపాలన పథకాలు చేరే విధంగా కృషి చేయాలని అన్నారు. అలాగే ప్రతి ఒక్క కార్యకర్త సమన్వయంతో పని చేయాలని, ప్రభుత్వం వచ్చిన రెండేళ్ల లోపు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని, మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఉచిత డ్వాక్రా రుణాలు ఇచ్చి మహిళలను అభివృద్ధి పథంలో నడుపుతున్నదని, అలాగే రైతులకు పెద్ద పీట వేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని రైతులకు 2018 నుండి డిసెంబర్ 9 2023 వరకు పంట రుణాలు తీసుకున్న వారికి 2 లక్షల పంట రుణమాఫీ అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీది, అలాగే రైతు భరోసా ద్వారా ఎకరానికి 12000 రూపాయలు సంవత్సరానికి రైతులకు అందించడం జరిగింది అని, అలాగే రైతు కూలీలకు కూడా 12000 రూపాయల భరోసా కూడా అందించడం జరిగింది అని, కాబట్టి ప్రతి ఒక్క పథకం కూడా గడప గడపకు చేర్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పని చేయాలని సూచించారు. ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా నేను ఉంటానని, రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు కూడా అర్హులకు అందేలా నాయకులు కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు సముచిత పదవులు దక్కుతాయని అన్నారు. అలాగే రానున్న మేడారం జాతర పనులను పరిశీలించడానికి, మేడారం సమ్మక్క - సారలమ్మ తల్లుల ఆశీర్వాదం కోసం ఈ నెల 13న విచ్చేస్తున్న మన ప్రియతమ నేత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. కొందరు బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు వారి రాజకీయ లబ్ధి కొరకు శవ రాజకీయాలు చేస్తున్నారని, మేడారం సమ్మక్క - సారలమ్మ దేవతలను అడ్డుపెట్టుకుని నీచ రాజకీయాలు చేస్తున్నారని, అలాంటి వారికి ఆ దేవతల శాపాలు తగులుతాయని వాపోయారు. నేను ప్రజాక్షేత్రం నుండి ప్రజా సమస్యపై పోరాడి వచ్చిన వ్యక్తిని అని, మీ నక్క జిత్తులు, వినయాలు ఇక్కడ పారవని, ములుగు జిల్లా ప్రజలు చైతన్యవంతులు అని, మీరు గత పదేండ్లు అధికారంలో ఉండి ములుగు జిల్లాకు చేసిన అభివృద్ధి ఏమి లేదని, మీరు ఇవ్వాళ నా గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.

మీ కుటిల రాజకీయాలను, దీచ రాజకీయాలకు లొంగిపోయే వ్యక్తిని కాదని అన్నారు. మేడారం సమ్మక్క - సారలమ్మ జాతర ఖ్యాతిని పెంచేలా, ప్రపంచం నలుమూలల మేడారం జాతర విశిష్'త తెలిసేలా మేడారం జాతర నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మల్లాది రాంరెడ్డి, ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష?, ములుగు జిల్లా రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు కు ఎన్నికైన సందర్భంగా విద్యార్థులు సన్మానాలు



నందవరం పల్లె వెలుగు సెప్టెంబర్ 9 నందవరం మండలంలో కనకవీడు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితం ఉపాధ్యాయుడు గా పనిచేస్తున్న నాగేంద్ర కుమార్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికైన సందర్భంగా పాఠశాలలో ఈరోజు ఉపాధ్యాయ సిబ్బంది ప్రదానోపాధ్యాయులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ...మా పాఠశాల నుండి మా తోటి ఉపాధ్యాయుడు నాగేంద్ర కుమార్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నిక కావడం మా పాఠశాల కు మరియు మా కనకవీడు గ్రామానికే గర్వకారణం అని ప్రదానోపాధ్యాయులు శ్రీనివాసులు తెలియజేశారు పాఠశాల విద్యార్థుల కోసం , వారి విధ్యాభివృద్ధి నిరంతరం పాటుపడేవారని , సామాజిక సేవా కార్యక్రమాలలో కూడా నాగేంద్ర కుమార్ ఎప్పుడూ ముందుండే వారని ప్రదానోపాధ్యాయులు కొనియాడారు.ప్రతి తరగతి విద్యార్థులు నాగేంద్ర కుమార్ ని సన్మానించడం చాలా ఆనందంగా సంతోషంగా ఉందని , సార్ పట్ల పిల్లలకు గల ప్రేమ , ఆపాయ్యతలకు ఇది నిదర్శనం అని తెలియజేశారు. ..కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు యల్లప్ప , విజయ్ ,రాము , శంకర్ , వెంకటేశప్ప , రాజశేఖర్, గురు , నాగరాజు , శ్రీరాములు , రామాంజనేయులు ,విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజమార్గం

## మొగుళ్ళపల్లి ఎస్ఐ బి, అశోక్

## -లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి



మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి సెప్టెంబర్09 రాజీ మార్గమే రాజమార్గమని, కలహాలతో ఉన్న కక్షిదారులు సెప్టెంబర్ 13న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టులో నిర్వహించబోయే నేషనల్ లోక్ అదాలత్ కు కలిసివచ్చి..కేసులను పరిష్కరించుకొని, కలిసి పోవాల్సిందిగా మొగుళ్ళపల్లి ఎస్ఐ బోరుగుల అశోక్ మొగుళ్ళపల్లి మండల ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం ఆయన తన చాంబర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ లోక్ అదాలత్ లో న్యాయ శాస్త్ర కోవిదులు, అధికార, అనధికార ప్రముఖుల సమక్షంలో.. స్నేహపూరితమైన వాతావరణంలో ఉభయ పక్షాలకు ఆమోదయోగ్యమైన తీర్పు ద్వారా మీకు ఉండబడినటువంటి కేసులలో తుది పరిష్కారం పొందవచ్చని తెలిపారు. వ్యయ ప్రయాసలు లేని సత్వర న్యాయం పొందాలంటే లోక్ అదాలత్ వ్యవస్థను వినియోగించుకోవాలన్నారు. చిరకాలంగా కోర్టులందు అపరిష్కృతంగా నిలిచిపోయిన కేసులను తక్కువ వ్యవధిలో ఖర్చు లేకుండా లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. భార్యాభర్తల మధ్య గల వివాహ సంబంధమైన వివాదములు, మనోవర్తి, విడాకులు, అత్తింటి వారి ఆరళ్లు పిల్లల మనోవర్తి, అన్ని రకాల సివిల్ కేసులు, భూ వివాదాలు, చట్టరీత్యా రాజీకి అర్హతైన అన్ని రకాల క్రిమినల్ కేసులు మరియు చెక్ బౌన్స్ మొదలైన కేసులకు లోక్ అదాలత్ ద్వారా శాశ్వతమైన, అంగీకారమైన, యోగ్యమైన సత్వర పరిష్కారాలను పొందవచ్చన్నారు. కోర్టుల చుట్టూ పలుమార్లు తిరగవలసిన పని లేకుండా స్నేహ ృదావే వాతావరణంలో అప్పీలు లేని, న్యాయబద్ధమైన అంతిమ తీర్పులు పొందాలంటే లోక్ అదాలత్ లను వినియోగించుకోవాలన్నారు. కోర్టులో పెండింగ్ కేసులు ఉన్న వారు ఎస్ఐ బి, అశోక్ ఫోన్ నం:- 8712658126, కోర్టు కానిస్టేబుల్ సుమలత ఫోన్ నం:- 9603396097, పోలీస్ స్టేషన్ ఫోన్ నం:- 8712658147 లకు ఫోన్ చేసి సంప్రదించాలని కోరారు.

## త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ వల్ల అన్నె బోయినపల్లి రైతులు ఆగమవుతారు...

### మాజీ ఎంపీటీసీ గ్యార వెంకటయ్య( చంటిబాబు)



నాగర్ కర్నూల్ ప్రతినిధి సెప్టెంబర్ 09( పల్లెవెలుగు) : మాడ్గుల మండలం అన్నె బోయినపల్లి గ్రామానికి చెందిన చిన్న సన్నకారు రైతుల భూములు రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ప్రారంభించనున్న త్రిబుల్ ఆర్ రోడ్డులో తీవ్రంగా నష్టపోనున్నట్లు మాజీ ఎంపిటిసి చంటిబాబు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే గ్రామంలో డిండి ఇరిగేషన్ ప్రాజెక్టు వల్ల రైతులు భూములు ఇచ్చి నష్టపోయారని, త్రిబుల్ ఆర్ రీజనల్ రింగ్ రోడ్డు వల్ల ఉన్న కాస్త భూములు కోల్పోయి తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి అంతకుముందు ప్రతిపాదించినట్లు రోడ్డును వేయాలని కోరారు. లేనిపక్షంలో గ్రామ ప్రజలు, రైతులు, ప్రజా సంఘాలతో ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

## గర్భిణీ స్త్రీలకు ఉచిత స్కానింగ్ పరీక్షలు



పోరుమామిళ్ల,సెప్టెంబర్09 : గైనకాలజిస్ట్ డాక్టర్ మృదుల ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గర్బిణీ స్త్రీలకు ఉచిత స్కానింగ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని మంగళవారం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాగలక్ష్మి తెలిపారు. ప్రధానమంత్రి మాతృ శిశు సంక్షేమ పథకం క్రింద ప్రతి నెలా ఉచిత స్కానింగ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ నర్స్ సరోజమ్మ, ఏఎన్ ఎమ్ లు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఏకలవ్య స్కూల్లో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు



నాగర్ కర్నూల్ ప్రతినిధి సెప్టెంబర్ 09( పల్లెవెలుగు ) : వెల్దండ మండలం, గుండాల గ్రామంలో గల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో సెప్టెంబర్ 9 కాళోజి నారాయణ రావు గారి జయంతి సందరరేగా ఉపాధ్యాయులు, విద్యార్థులు కాళోజి గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ,నివాళులర్పించారు. ఈ సందరరేగా ప్రిన్సిపాల్ సుమన్ కుమార్ మాట్లాడుతూ' తెలంగాణ భాషాభివృద్ధికి నిరంతరం పాటుపడిన ఉద్యమ కవి కాళోజి గారని, ఆయన జన్మదినం నాడు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవం జరుపుకుంటామని' తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుమన్ కుమార్ , వైస్ ప్రిన్సిపల్ కోడం భాస్కర్, ఉపాధ్యాయులు రీనా పాంచల్, రాహుల్, దీపక్, సుధీర్ నాయక్, చంద్రబాబు ,అరుణ,కమల్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలి

## యూనియన్లకు సంఘాలకు అతీతంగా జర్నలిస్టు తరలిరండి.

## టీయూడబ్ల్యూజే కొల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు మాలే రాజేందర్ గౌడ్ పిలుపు





నాగర్ కర్నూల్ ప్రతినిధి సెప్టెంబర్ 09( పల్లెవెలుగు) : నేడు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్స్ లో ప్రారంభం కానున్న జర్నలిస్టులకు ఉచిత మెగా వైద్య శిబిరం.కొల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన వర్కింగ్ జర్నలిస్టులందరు సద్వినియోగం చేసుకోవాలని టియుడబ్ల్యూజే ఐజేయు జర్నలిస్ట్ యూనియన్ కొల్లాపూర్ నియోజక వర్గ అధ్యక్షుడు మాలే రాజేందర్ గౌడ్ తెలిపారు.నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ లో కెఎల్ఐ అతిథి గృహంలో టియుడబ్ల్యూజే ఐజేయు జర్నలిస్టు యూనియన్ కొల్లాపూర్ నియోజక వర్గ అధ్యక్షుడు మాలే.రాజేందర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి .వెంకటస్వామి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు.టియుడబ్ల్యూజే ఐజేయు జర్నలిస్టు యూనియన్ కొల్లాపూర్ నియోజక వర్గ అధ్యక్షుడు మాలే.రాజేందర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి బొల్ల%శీ%.వెంకటస్వామి మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో టియుడబ్ల్యూజే ఐజేయు జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి రామనారాయణ, రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ ఆదేశానుసారం నిర్వహిస్తున్న జర్నలిస్టు కుటుంబాలకు ఉచితంగా మెగా వైద్య శిబిరం కార్యక్రమానికి కొల్లాపూర్ నియోజక వర్గంలోని వర్కింగ్ జర్నలిస్టులందరూ హాజరై సద్వినియోగం చేసుకోవాలని కోరారు.యూనియన్లకు సంఘాలకు అతీతంగా ప్రతి ఒక్క వర్కింగ్ జర్నలిస్టు ఉచిత మెగా హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.జర్నలిస్టులు తమ ఆరోగ్యాలను కుటుంబలను పక్కనపెట్టి మరి సమాజ శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తూ వార్తా సేకరణ చేస్తున్నారని ప్రాణాలను పణంగా పెట్టి పనిచేస్తున్నారని అలాంటి జర్నలిస్టుల కోసం ఉచిత మెగా హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లాలో మొట్టమొదటిసారిగా టీయూడబ్ల్యూజే ఐజేయు జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఉచిత మెగా హెల్త్ క్యాంపును నిర్వహించడం అభినందనీయం అన్నారు. కొల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన కోడేరు పెద్దకొత్తపల్లి పానగల్ వీపనగండ్ల పెంట్లవెల్లి చిన్నంబావి కొల్లాపూర్ మండలాలకు చెందిన ప్రతి ఒక్క జర్నలిస్టు ఈ హెల్త్ క్యాంపు లో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యశోద ఆసుపత్రి మలక్ పేట బ్రాంచ్ వారితో రక్త ,మూత్ర పరీక్షలు, గుండె పరీక్షలు ,టూడి ఈకో, ఎముకల్లోని కాలుష్యం వంటి వాటికి ఉచితంగా టెస్టులు జరిపి గైనకాలజిస్ట్ స్త్రీల వైద్య నిపుణులు జనరల్ మెడిసిన్ గుండె సంబంధిత వ్యాధులు న్యూరాలజీ ఎముకల వైద్య నిపుణులతో ఉచిత మందులు ఉచిత వైద్యం చేయనున్నట్లు వెల్లడించారు. ఈ హెల్త్ క్యాంపు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో సాయి గార్డెన్ లో ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమై సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క జర్నలిస్టు సద్వినియోగం చేసుకొని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె ఐజెయు నియోజకవర్గ ఉపాధ్యక్షుడు పుల్లయ్య,కోశాధికారి నరసింహ,జిల్లా సహాయ కార్యదర్శి వినోద్,ఈసీ మెంబర్లు రాజేష్ గౌడ్,చిక్కిరాల నాగేంద్రం,తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ (టి ఏ ఈ ఎం జె) జిల్లా ఉపాధ్యక్షుడు చాంద్ పాషా, ఈసీ మెంబర్ వెంకటేష్ చారి,రాయుడు, రమేష్, వీరాచారి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరత తీరేనా! పంట దిగుబడి పెరిగేనా !!




వెల్దండ సెప్టెంబర్ 9 పల్లె వెలుగు దినపత్రిక: నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ముందు యూరియా కోసం రైతులు గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి మంగళ వారం ఉదయం చోటు చేసుకుంది.కొంత మంది రైతులు క్యూ లైనులో నిలబడే ఓపిక లేక పాదరక్షలు, ఖాళీ కొబ్బరి బొండాలను, రాళ్ళు కూడా లైన్ లో ఉంచారు.యూరియా కొరత వల్ల రైతాంగానికి తీవ్రమైన నష్టం జరిగే అవకాశం ఉందని అంటున్నారు.ఒక్క బస్త యూరియా కోసం పొద్దంతా ఎదురు చూస్తున్నామని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పంట ఎదుగుదల సమయంలో యూరియా వేయకపోతే పంట దిగుబడి తగ్గిపోతుందని మొక్కఎదుగుదలకు అవరోధం ఏర్పడి పసుపు రంగులోకి మారి పైరు ఎదగడంలేదని ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి రైతులకు తక్షణమే యూరియా సరఫరా చేయాలని కోరుతున్నారు.

## చర్లకొల శ్వేత ప్రథమ వర్ధంతి సందర్భంగా విగ్రహావిష్కరణ

### హాజరైన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రి హరీష్ రావు.



నాగర్ కర్నూల్ ప్రతినిధి సెప్టెంబర్ 09( పల్లెవెలుగు ) : మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి సతీమణి కీ.శే.చర్లకొల శ్వేత ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి స్వగ్రామం నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజీ పేట మండలం ఆవంచ గ్రామంలో విగ్రహావిష్కరణ చేసిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రులు హరీష్ రావు, డా.సి.లక్ష్మారెడ్డి. శ్వేత విగ్రహానికి పూలమాల వేసి, పుష్పాంజలి ఘటించి నివాళులర్పించిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రి హరీష్ రావు,అనంతరం ఆవంచ గ్రామం లో వెంకటేశ్వర స్వామి ఆలయం లో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రి హరీష్ రావు.జడ్చర్ల ప్రేమ్ రంగా గార్డెన్స్ లో జరిగిన ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి హాజరై కీ.శే.శ్రీమతి శ్వేత చిత్రపటానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రి హరీష్ రావు పుష్పాంజలి ఘటించారు.ఈ కార్యక్రమానికి మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్,నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి,ఉమ్మడి జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, మర్రి జనార్ధన్ రెడ్డి, చిట్టెం రామ్మోహన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, అంజయ్య యాదవ్, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి, గద్వాల బిఆర్ఎస్ ఇన్చార్జ్ బాస్ హనుమంతు నాయుడు,మాజీ కార్పొరేషన్ చైర్మన్ లు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు హాజరయ్యారు.



## దసరా సెలవులు రాకతో విద్యార్థులలో ఆనందం


### ఈనెల 21 నుంచి అక్టోబర్ 3 వరకు సెలవులు



నాగర్ కర్నూల్ ప్రతినిధి సెప్టెంబర్ 09( పల్లెవెలుగు ) : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 20 ఒకటి నుంచి అక్టోబర్ 3 వరకు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు దసరా పండుగలు పురస్కరించుకొని ప్రభుత్వం సెలవులను ప్రకటించింది. ఈ సంవత్సరం జూన్ నెల నుంచి ప్రారంభమైన పాఠశాలల్లో విద్యార్థులు విద్యాభ్యాసం చేశారు. జూన్ నెల నుంచి సెప్టెంబర్ వరకు విద్యార్థులకు సెలవులు లేకపోవడంతో ఎంతోమంది విద్యార్థులు తమ తమ తల్లిదండ్రులపై బెంగపెట్టుకొని తమ తమ గ్రామాలకు ఎప్పుడు వెళ్లాలని ఎదురుచూస్తున్న తరుణంలో ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఈ దసరా సెలవులలో విద్యార్థులు ఎంజాయ్ చేయడమే కాక తమ తమ అమ్మమ్మ, నాయనమ్మ నివసిస్తున్న గ్రామాలకు వెళ్లి దసరా సెలవులను దర్జాగా సరదాగా జరుపుకోవడానికి సిద్ధమయ్యారు. ఈ సెలవుల్లో కొంతమంది విద్యార్థులు వివిధ విహారయాత్రలు పోవడానికి సిద్ధమయ్యారు. మొత్తం మీద దసరా పండుగలు ఉద్దేశించి ప్రభుత్వం పాఠశాలలకు సెలవులు ప్రకటించగా మరో పక్క ఈనెల 28 అక్టోబర్ 5 వరకు వివిధ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేట్ జూనియర్ కళాశాలలకు కూడా సెలవులను ఇంటర్నెట్ విద్యాశాఖ ప్రకటించింది. ఈ సెలవుల్లో పాఠశాలలు నడుపుతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. దసరా సెలవులలో విద్యార్థులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా తల్లిదండ్రులు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సరదాగా గడిపి తిరిగి పాఠశాలలకు పంపించే ఏర్పాట్లు తల్లిదండ్రులు చూసుకోవాలని విద్యాశాఖ అధికారులు తెలిపారు.

# 15వ ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్

### తొలి ప్రాధాన్యత లోనే 452 ఓట్లు జస్టిస్ సుదర్శన్ రెడ్డి పై విజయం



నాగర్ కర్నూల్ ప్రతినిధి సెప్టెంబర్ 09( పల్లెవెలుగు ) : భారత 15వ ఉపరాష్ట్రపతి క్యాంద్రాపురం పొన్ను సామి రాధాకృష?న్ ఎన్నికయ్యారు ఈ మేరకు ఆయన ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ పి సుదర్శన్ రెడ్డి పై విజయం సాధించారు రాధాకృష?న్ కు తొలి ప్రాధాన్యతలోనే 452 ఓట్లు వచ్చాయి. దీంతో 152 ఓట్ల తేడాతో ఎన్డీఏ అభ్యర్థి సిపి రాధాకృష?న్ విజయం సాధించారు ఈ ఎన్నికల్లో 98.4 శాతం పోలింగ్ నమోదయింది మొత్తం హౌటల్లో సంఖ్య 788 ఉండగా 768 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 13 మంది ఓటింగ్కు గైహాజరు అయ్యారు. అందులో టిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపీలు నలుగురు. బి జె డి కి చెందిన ఎంపీలు ఏడుగురు. అ కాళిదాల్ నుంచి ఒకరు. ఇండిపెండెంట్ సభ్యుడు ఒకరు ఉన్నారు

## రామగుండం పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా కాళోజి జయంతి వేడుకలు.



మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 9, పల్లె వెలుగు ప్రజా కవి కాళోజీ 111వ జయంతి ఉత్సవాన్ని (తెలంగాణ తెలుగు భాష దినోత్సవం) రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనరేట్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.?ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..... తెలంగాణ యాసలో సామాజిక రచనలు చేసి ప్రజలను చైతన్యపరిచి, సామాజికంగా మేల్కొల్పిన గొప్ప ప్రజాకవి కాళోజి అని ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం పద్మవిభూషణ్ బిరుదు తో గౌరవించిందన్నారు. కాళోజి జీవితం అందరికి స్పూర్తిదాయకమని ఆయన సాహిత్యం ఉద్యమ సాధనలో స్పూర్తిని నింపిందని, అన్నివేళలా ఆదర్శం అని అన్నారు. కాళోజీ కి నివాళులు అర్పించిన వారిలో అడ్మిన్ ఇంచార్జ్ ఏసీపీ శ్రీనివాస్, ఏవో శ్రీనివాస్, ఆర్ఐ లు దామోదర్బి, శ్రీనివాస్, మల్లేశం, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్లు, సీపీఓ సూపరిడెంట్లు, సిబ్బంది, ఇతర పోలీస్ సిబ్బంది వున్నారు.

## విద్య రంగ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి.

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.



మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 9, పల్లె వెలుగు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సౌకర్యార్థం సకల సదుపాయాలు కల్పిస్తూ నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని భీమారం మండలం కాజీపల్లి గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల హాజరు పట్టిక, మధ్యాహ్న భోజనం నాణ్యత, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్య రంగా అభివృద్ధి దిశగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, ఈ నేపథ్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో నాణ్యమైన, పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. దాంపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నిబంధనల ప్రకారం నిర్దేశిత విస్తీర?ంలో ఇంటిని నిర్మించుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, బిల్లుల చెల్లింపులు సులభతరం అవుతాయని తెలిపారు. గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అంగన్వాడి పరిధిలో గర్భిణులు, బాలింతలు, పిల్లల సంక్షేమం కొరకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని సకాలంలో లబ్ధిదారులకు అందించాలని తెలిపారు. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ లోపం ఉన్న పిల్లలను గుర్తించి సాధారణ స్థితికి తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం ఏర్పాటు కొరకు స్థల పరిశీలన చేసినట్లు తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, తరగతి గదులు, వంటశాల, వంట సామాగ్రి భద్రపరచు గది, పరిసరాలను పరిశీలించారు. 6వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలు కల్పించి విద్య అందించడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో విద్యార్థుల సంఖ్య పెంపొందించేందుకు కృషి చేయాలని తెలిపారు. అనంతరం గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించి, వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో నిర్మిస్తున్న ఇంటర్మీడియట్ అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి పనులను వేగవంతం చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రజల సౌకర్యార్థం వైద్య సేవలను వేగంగా, మరింత మెరుగ్గా అందించేందుకు ప్రభుత్వం ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సతీష్ రెడ్డి, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



నాగర్ కర్నూల్ ప్రతినిధి సెప్టెంబర్ 09( పల్లెవెలుగు ) : కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం.ఆచారి అన్న సేవా సమితి ఆధ్వర్యంలో ఈరోజు తలకొండపల్లి మండల కేంద్రంలో గత వారం రోజుల కిందట ఎర్ర లక్ష్మమ్మ గారు మరణించడం జరిగింది ఆవిషయం తెలుసుకున్న మాజీజాతీయ బీసీ కమిషనర్ నెంబర్ తల్లోజ్ ఆచారి అన్న గారి పిలుపు మేరకు. శానమోని పాండు అన్న గారు. 50. కిలోల బియ్యం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి మరియు తలకొండపల్లి బిజెపి నాయకులు శానమోని పాండు పడకల్ నరసింహ పుట్ట లక్ష్మయ్య.మాజీ%వీరుజ% పెరుమళ్ళ రాజు మాజీ ఉప సర్పంచ్ పద్మ అనిల్ కటికల శ్రీశైలం మండల బిజెపి ప్రధాన కార్యదర్శి పసునూరి హరికాంత్ అశ్వ నరసింహ అశ్వ ప్రహ్లాద్ శీను శేషు మహేష్ కుమార్ శ్రీనివాస్ మరియు తలకొండపల్లి బిజెపి నాయకులు పాల్గొనడం జరిగింది

## తెలంగాణ ఉద్యమ ప్రతిధ్వని "కాళోజీ"

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.



మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 9, పల్లె వెలుగు తెలంగాణ ఉద్యమ ప్రతిధ్వనిగా కాళోజీ నారాయణరావు తెలంగాణ ప్రజలందరికీ చిరస్మరణీయులని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవనంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలకు హాజరై కాళోజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... తెలంగాణ ప్రజల ప్రతి ఉద్యమం ప్రతిధ్వనిగా కాళోజి నారాయణరావు తెలంగాణ ప్రజలందరికీ సుపరిచితులని అన్నారు. తెలంగాణ వైతాళికుడిగా జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని, తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమమే ఊపిరిగా జీవించాలని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కాళోజీ జయంతి రోజున తెలంగాణ భాషా దినోత్సవంగా కాళోజి సేవలను భావితరాలకు తెలిసేలా వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. తెలంగాణలోని ప్రతి గ్రామంలో ఒక గ్రంథాలయం ఉండాలన్నది కాళోజీ ఆకాంక్ష అని, విద్యార్థి దశలోనే నిజాం ఎదిరించి తెలంగాణలో విద్యా వ్యాప్తికి కృషి చేశారని తెలిపారు. తన రచనలతో ప్రజలను చైతన్య పరుస్తూ ఆదర్శంగా నిలిచారని అన్నారు. మహనీయుల ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి దిశగా అందరూ సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ పాఠశాలకు ఎంపికైన శ్వేతా విద్యా మందిర్ విద్యార్థి మా యు ర్



నాగర్ కర్నూల్ ప్రతినిధి సెప్టెంబర్ 09( పల్లెవెలుగు) : కోయిలకొండ మండలంలోని పారుపల్లి శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థి మాయూర్ మహబూబ్ నగర్ నవోదయ పాఠశాలకు ఎంపికైనట్లు పాఠశాల చైర్మన్ నరేందర్, పాఠశాల ప్రిన్సిపాల్ సుహార మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందరరేగా పాఠశాల చైర్మన్ నరేందర్, ప్రిన్సిపాల్ సుహార మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మా పాఠశాలలో గురుకుల పాఠశాలలకు, నవోదయ పాఠశాలలకు ఎంతోమంది విద్యార్థులు ఎంపిక కావడం జరుగుతుందన్నారు. పదవ తరగతి పరీక్ష ఫలితాలలో జిల్లాలోనే మా పాఠశాల విద్యార్థులు ప్రథమ ,ద్వితీయ స్థానాలలో నిలవడం జరిగిందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యనందిస్తూ మా పాఠశాల జిల్లాలోని ఆదర్శంగా నిలవడం జరిగిందన్నారు. నవోదయ పాఠశాలకు ఎంపికైన విద్యార్థి మాయూర్ ను పాఠశాల అధ్యాపకులు, తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పంటలకు సరిపడా యూరియాను అందించండి, రైతులను ఆదుకోండి

### సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి




నాగర్ కర్నూల్ ప్రతినిధి సెప్టెంబర్ 09( పల్లెవెలుగు) : రైతులకు సరైన సమయంలో యూరియా అందక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని,సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డఅన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వ్యవసాయ అధికారిని ఉష గారిని కలిసి యూరియా అందక రైతులు పడుతున్న ఇబ్బందులను వివరించినట్లు తెలిపారు. కడ్తాల్, ఆమనగల్, తలకొండపల్లి, మాడ్గుల్ మండలాలలో రైతులకు సరిపడా యూరియా అందకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తద్వారా పంటలను నష్టపోయే పరిస్థితులు తలెత్తుతాయని, వెంటనే రైతులకు వీలైనంత తొందరగా యూరియా అందజేయాలని కోరుతూ వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ సందరరేగా లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ రైతులు వ్యవసాయ పనులను, పాడి పశువులను వదిలి యూరియా సెంటర్ల దగ్గర రోజుల తరబడి యూరియా కోసం ఎదురు చూస్తున్నప్పటికిని, రైతులకు మేలు జరిగే చర్యలు చేపట్టకపోవడం బాధాకరమని అన్నారు. రైతులకు సరైన సమయంలో యూరియా అందకపోవడంతో పంట దిగుబడి రాదని, తద్వారా వ్యవసాయ పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితులు ఉండవని స్పష్టం చేశారు. రైతులు రోజు మొత్తం యూరియా సెంటర్ల దగ్గర పడిగాపులు కాస్తే ఒకటి, రెండు యూరియా బస్తాలు మాత్రమే దొరకడంతో రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని తెలిపారు. ఇట్టి విషయంలో రైతులకు సరిపడా యూరియాను వెంటనే అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మక్తమాదారం మాజీ సర్పంచ్ సాయిలు, కడ్తాల్ బీసీ మండల అధ్యక్షులు పిప్పళ్ళ వెంకటేష్, గూడ పర్వత్ కుమార్ యాదవ్,జంబుల అభిషేక్ రెడ్డి,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చేయూత



నాగర్ కర్నూల్ ప్రతినిధి సెప్టెంబర్ 09( పల్లెవెలుగు ) : నాగర్ కర్నూలు జిల్లా చారకొండ మండలం జేపల్లి గ్రామంలో నిర్మిస్తున్న శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణం కోసం ఉప్పల చారి టబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్ ద అండగా నిలిచారు. మేరకు ఆలయ కమిటీ సభ్యులు, యువత బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ని ఇటీవల మర్యాద పూర్వకంగా కలిసి దేవాలయ నిర్మాణం కోసం మీ సహాయ సహకారాలు అందిం చాలని కోరారు. వెంటనే స్పందించిన ఉప్పల వెంకటేష్ తన ట్రస్టు ద్వారా దేవాలయ నిర్మాణానికి సిమెంట్ ఇవ్వడం జరిగింది. ఈ సందరరేగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మా యొక్క దేవాలయ నిర్మాణానికి సహకరించిన తలకొండపల్లి మాజీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ వైస్ చైర్మన్ మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ కు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అని చెప్పడం జరిగింది. రానున్న రోజుల్లో దేవాలయ నిర్మాణ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని చెప్పినట్లు వారు తెలిపా రు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, వెంకటయ్య, శేఖర్, రమేష్, పరుశురాం, నరేందర్ తదితరులు పాల్గొ న్నారు.

# వాహనాల తనిఖీ



వెల్దండ సెప్టెంబర్ 9 పల్లె వెలుగు దినపత్రిక: నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలంలో మంగళ వారం సాయంత్రం స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఎస్ఐ కురుమూర్తి వాహనాల తనిఖీ నిర్వహించారు.నంబర్ ప్లేటు లేకుండా, లైసెన్స్, ఇన్సూరెన్స్, హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపరాదన్నారు. రాంగ్ రూట్ లో వాహనాలు నడపరాదన్నారు.రాంగ్ పార్కింగ్ చేయరాదని,ట్రాఫిక్ సూచనలు పాటించి పోలీస్ వారికి సహకరించి సురక్షితమైన గమ్యానికి చేరుకోవాలన్నారు.

## పిల్లలందరూ సురక్షితంగా ఉన్నారు.

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత.

మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 9, పల్లె వెలుగు

జిల్లాలోని హాజీపూర్ మండలం చందనాపూర్ లో గల తెలంగాణ రాష్ట్ర అర్బన్ డెవలప్మెంట్ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులందరూ సురక్షితంగా ఉన్నారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.అనిత ఒక ప్రకటనలో తెలిపారు. దోమల నివారణలో భాగంగా పాఠశాల తరగతి గదులలో పిచికారి చేసిన దోమల మందు కారణంగా పాఠశాలలో 6, 7, 8 తరగతులు చదువుతున్న కొంతమంది విద్యార్థులకు అలెర్జీ వచ్చిందని, వారిని సోమవారం రాత్రి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించి మంగళవారం రోజున ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ చేయడం జరిగిందని తెలిపారు. ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న పిల్లల వైద్య నిపుణులతో మాట్లాడి పిల్లలకు వైద్య సేవలు అందించడం జరిగిందని, వారిలో ఒక విద్యార్థికి కళ్ళలో మంటలు ఉన్నందున చికిత్స అందించడం జరిగిందని, ప్రస్తుతం పిల్లలందరి ఆరోగ్యం సురక్షితంగా ఉందని తెలిపారు.

# షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి చర్యలు.





## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.

**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 9, పల్లె వెలుగు** జిల్లాలో షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో ఎస్.సి., ఎస్.టి. అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్, డి.సి.పి. ఎ. భాస్కర్, బెల్లంపల్లి సబ్-కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, షెడ్యూల్డ్ కులములు అభివృద్ధి అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా వెనుకబడిన అభివృద్ధి అధికారి పురుషోత్తం లతో కలిసి పోలీస్, రెవెన్యూ, సంబంధిత శాఖల అధికారులు, ఎస్.సి., ఎస్.టి. అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులతో అట్రాసిటీ కేసులు, పరిష్కారం, బాధితులకు న్యాయం అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..... జిల్లాలో నెలకొన్న ఎస్.సి., ఎస్.టి. సమస్యలను పరిష్కరించి బాధితులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలీసు శాఖ పరిధిలోని అట్రాసిటీ కేసులు కార్యచరణ ప్రకారంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు. అట్రాసిటీ కేసులలో మహిళా బాధితులకు సంబంధించి అందించవలసిన పరిహారం, ఇతర బాధితులకు అందించవలసిన పరిహారం వివరాలు అందించినట్లయితే రాష్ట్ర కమిటీకి నివేదిక సమర్పిస్తామని తెలిపారు. అట్రాసిటీ బాధితులలో పిల్లలు ఉన్నట్లయితే షెడ్యూల్డ్ కులములకు చెందిన వారికి గురుకులాలలో, షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారికి ఆశ్రమ పాఠశాలలలో విద్య అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అట్రాసిటీ కేసులలో బాధితులు కుల ధృవీకరణ పత్రాల జారీలో ప్రక్రియ వేగవంతం చేసే విధంగా రాజస్వ మండల అధికారులు చర్యలు తీసుకొని వారి పరిధిలోని తహశిల్దార్లకు తగు సూచనలు చేయాలని తెలిపారు. అట్రాసిటీ కేసులలో తప్పుడు కేసులు నమోదు చేసిన వాటి వివరాలను స్పష్టంగా రికార్డులలో నమోదు చేయాలని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎస్.సి., ఎస్.టి. అట్రాసిటీ కేసులలో ఫిర్యాదుదారులు చేసిన ఫిర్యాదులో వివరాలు సక్రమంగా ఉన్నట్లయితే సమగ్ర విచారణ జరిపి చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎస్.సి., ఎస్.టి.ల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో ఇందిరమ్మ ఇండ్లు, రెండు పడక గదుల ఇండ్ల కేటాయింపులో అట్రాసిటీ కేసులలో హత్య, అత్యాచారం సంబంధిత వాటిలో బాధితులకు ప్రాధాన్యత ఇస్తూ వారి స్థానికత ఆధారంగా కేటాయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, పోలీసు శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వివిధగ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం...



**జూపాడుబంగ్లా సెప్టెంబర్ 9 (పల్లె వెలుగు)** మండల పరిధిలోని తంగడంచ, మండ్లేము గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా మండల వ్యవసాయ అధికారి బి. కృష? రెడ్డి మాట్లాడుతూ మినుము పంటలో సస్య రక్షణ లను వివరించడం, యూరియా ఔట్రిచ్ లో పాల్గొనడం జరిగింది. మండలం లో యూరియా కొరత లేదని యూరియా కావాల్సినటువంటి రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రం నందు రైతు పేరు నమోదు చేసుకొని యూరియా తీసుకోవచ్చు. అధిక మోతాదులో యూరియా వాడడం వలన భూమి మరియు నీరు కలిసితం అవుతుంది అని యూరియాకు బదులుగా నానో యూరియాను నానో డీఏపీని వాడుకోవాల్సిందిగా రైతులను కోరారు, అలాగే ప్రతి రైతు పంట నమోదును కచ్చితంగా చేయించుకోవాల్సిందిగా సంబంధిత రైతు సేవా కేంద్ర సిబ్బందికి సహకరించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమానికి రైతులు, వ్యవసాయ సహాయకులు చంద్రకళ, ప్రసన్న, ప్రవంతి పాల్గొన్నారు.

## ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయాలన్న నిర్ణయం విరమించుకోవాలి.

## గద్దల లాజర్. బిఎస్పీ నంద్యాల ఇంచార్జ్.



**నందికొట్కూరు సెప్టెంబర్ 9( పల్లె వెలుగు )** కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను చేయాలనే నిర?యాన్ని విరమించుకోవాలని బహుజన సమాజ్ పార్టీ నంద్యాల జిల్లా ఇంచార్జ్ గద్దల లాజర్ డిమాండ్ చేశారు. మంగళవారం కూటమి ప్రభుత్వం ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేయాలన్న నిర?యాన్ని ఖండిస్తూ నందికొట్కూరు పట్టణంలో నియోజవర్గ అధ్యక్షుడు మద్దూరు వెంకటరమణ, జిల్లా అధ్యక్షుడు ఎన్ మహేంద్ర ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందరరేగా బిఎస్పి వాటి జిల్లా ఇన్చార్జి గద్దల లాజర్ మాట్లాడుతూ మంచి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని చెప్పుకునే కూటమి ప్రభుత్వం నేడు ముంచే ప్రభుత్వంగా మారిందని విమర్శించారు. ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేసే కుట్టపురితమైన నిర?యం ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేయాలని నిర?యమేనన్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలు ఆర్థిక స్తోమత లేక ఎంతోమంది ఉన్నత విద్యకు నోచుకోవడం లేదని వారు వాపోయారు. ఈ క్రమంలో ఇలాంటి తప్పుడు నిర?యాలు ప్రభుత్వం చేయటం వల్ల బడుగు బలహీన వర్గాల చెందిన విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని పేర్కొన్నారు. ఇకనైనా ప్రభుత్వం మెడికల్ కళాశాలలో ప్రైవేట్ వ్యక్తులకు లీజుకు ఇచ్చే ఆలోచనను విరమించుకోవాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజల పూర్తి ఆరోగ్య భద్రత నాది సోనియా కుటుంబానికి కేవలం 1గంటలో సుమారు రూ:1.50.లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్. ఓ. సీ. పత్రాలు అందజేసిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారధి

**నాణ్యమైన వైద్యం కోసం ప్రభుత్వం రూ, వేల కోట్లు మంజూరు**

**పేద ప్రజల మెరుగైన వైద్యానికి గొప్ప వరం ముఖ్యమంత్రి సహాయనిది రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి**

**నూజివీడు నియోజకవర్గంలో మెరుగైన వైద్యం కోసరం ఆర్థిక భరోసా**

**సుమారు.రూ.1.50లక్షల, ఎల్. ఓ. సీ పత్రాము అందజేసిన మంత్రి**



**నూజివీడు:చీఫ్ బ్యూరో సెప్టెంబరు:9 పల్లె వెలుగు** పేదల నాణ్యమైన వైద్యం కోసరం ప్రభుత్వం వేల కోట్లు కేటాయించిందని, డబ్బులు లేక మెరుగైన వైద్యానికి నోచుకోక అపత్కాలంలో ఉన్న నిరు పేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి, అండగా నిలుస్తుందని రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. నూజివీడు నియోజకవర్గంలో ఆగిరపల్లి మండలంలో అడవినెక్కలం గ్రామానికి చెందిన డి, సోనియా కుటుంబానికి రూ.1.50లక్షల ఎల్. ఓ. సీ. పత్రాన్ని బాధిత కుటుంబాలకు అందజేసిన మంత్రి,సోనియా కుటుంబ సభ్యులు తాము ఆర్థిక ఇబ్బందులు వలన మెరుగైన వైద్యం చేయించుకోలేక బాధపడుతున్నామని, ఏలిన వారు అర్థకంగా ఆదుకోవాలని మంత్రివర్యులను కోరగా తక్షణమే స్పందించి, సుమారు, రూ.1.50లక్షల ఎల్. ఓ. సీ. పత్రాన్ని అందజేసారు. మంత్రివర్యులు గతంలో వైద్యం చేయించుకున్న వారు కూడా వైద్యం చేయించుకున్న బిల్లులను మా కార్యాలయంలో అందజేస్తే ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం వెంటనే అందజేస్తానన్నారు. మెరుగైన వైద్యానికి కూటమి ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తుందని ప్రజలంతా దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయని ప్రజలంతా మెరుగైన వైద్యాన్ని సద్వినియోగం చెసుకోవలన్నారు. రాష్ట్ర మంత్రి పార్ధసారథికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న మా కుటుంబాన్ని దేవుడి లా ఆదుకొన్నారని ఇలాంటి మంత్రి కి జీవితాంతం రుణపడి ఉంటామని, తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు, కుటుంబ సభ్యులు తమ హర్షాన్ని కృతజ్ఞతను తెలియజేసారు,ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ ఉనికి కోసమే వైసీపీ డ్రామాలు - ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

**- వైఎస్ఆర్సీపీ ప్రభుత్వ ఐదేళ్ల అరాచకాలకు విసిగిపోయిన ఏపీ ప్రజలు ఆ పార్టీని ఘోరంగా ఓడించారన్నారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.**

**- ఉపరాష్ట్రపతి ఎన్నికల సందర్భంగా ఢిల్లీలో ఉన్న ఎంపీ పుట్ట మహేష్ కుమార్ ను మీడియా ప్రతినిధులు కలిశారు.**



**ఏలూరు/ఢిల్లీ,చీఫ్ బ్యూరో సెప్టెంబర్ 09: పల్లె వెలుగు** వైసీపీ ప్రభుత్వం చంద్రబాబుని అరెస్ట్ చేసి రెండేళ్లు అయిన సందరరేగా నాటి సంఘటనలు గుర్తు చేసినప్పుడు స్పందించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.. చంద్రబాబువంటి ఒక సీనియర్, విజనరీ లీడర్ ను, వైసీపీ పెద్దలు కేవలం వాళ్ళ ఆనందం కోసం తప్పుడు కేసు పెట్టి అరెస్ట్ చేసినప్పుడు ఎంతో బాధపడ్డామన్నారు. నాడు వైసీపీ పార్టీ చేసిన అరాచకాలకి ప్రజలు సరైన తీర్పు ఇచ్చారని, అయినప్పటికీ తమ అస్తిత్వాన్ని కాపాడుకోవడం కోసం లేని సమస్యలను సృష్టిస్తూ అన్నదాత పోరు పేరుతో ఆందోళనలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో యూరియా కొరత లేదని, కావలసినంత యూరియాను కేంద్రం సరఫరా చేస్తోందని, రైతులు వైసీపీ అసత్య ప్రచారాలను నమ్మరని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రైతులందరూ సంతోషంగా ఉన్నారని, ఇటీవల తమ కృషి ఫలించి పామాయిల్ రైతులకు గిట్టుబాటు ధర కంటే అధికంగా లభిస్తోందని, అదనపు కొనుగోళ్లకు అనుమతులు వచ్చి పొగాకు రైతులు కూడా ఆనందంగా ఉన్నారనన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సంక్షేమ కార్యక్రమాలతో పాటు పరిశ్రమలు, ప్రాజెక్టులను ముందుకు తీసుకువెళుతూ రాష్ట్రం అభివృద్ధి పథంలో వెళుతుంటే చూసి ఓర్వలేని వైసీపీ నాయకులు కేవలం తమ ఉనికి చాటుకోవడానికి అసత్య ప్రచారాలతో శాంతి భద్రతలకు భంగం కలిగించేందుకు ప్రయత్నిస్తున్నారని, వీటిని ప్రజలు గమనిస్తున్నారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విమర్శించారు.

## సీఎం పర్యటన నేపథ్యంలో మొబిలైజేషన్ ప్రణాళిక పకడ్బందీగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,




**అనంతపురంచీఫ్ బ్యూరో, సెప్టెంబర్ 09 పల్లె వెలుగు** సీఎం పర్యటన నేపథ్యంలో మొబిలైజేషన్ ప్రణాళిక పకడ్బందీగా చేపట్టాలని అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ .వి అధికారులకు సూచించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు అనంతపురం జిల్లా పర్యటన నేపథ్యంలో డిఆర్డిఏ, డ్వామా శాఖల అధికారులు, సిబ్బందితో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన నేపథ్యంలో మొబిలైజేషన్ ప్రణాళిక శక్తివంతంగా, పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 14 నియోజకవర్గాల నుంచి సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభలో పాల్గొనేందుకు అత్యంత భారీస్థాయిలో ప్రజలు వస్తున్న నేపథ్యంలో నియోజకవర్గాల వారీగా ప్రణాళికను గూగుల్ షీట్ లో ఎక్కించాలన్నారు. మధ్యాహ్నం నుంచి ఫోన్ చేసి మీ గ్రామాలకు బస్సు చేరిందా, బుధవారం ఎన్ని గంటలకు బయలుదేరుతారు, కార్యక్రమం వద్ద జాగ్రత్తగా ప్రజలను దింపడం, మధ్యాహ్నానికి చేరుకోవడం తిరిగి ఎప్పటికి వారి స్వస్థలాలకు వెళ్తారు అనే వివరాలను ముందుగానే తెలుసుకోవాలన్నారు. మండలాల వారిగా వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేసి అందులో ఏపీఎం, ఏపీవోలు, కమాండ్ కంట్రోల్ రూమ్ సిబ్బందిని యాడ్ చేసి ఎప్పటికప్పుడు మానిటర్ చేసేలా చూడాలని, ఈ విషయమై డ్వామా పిడి పూర్తిగా మానిటర్ చేయాలన్నారు. ఇందులో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్వో ఏ.మలోల, డిఆర్డిఏ పిడి శైలజ, డ్వామా పీడీ సలీం బాషా, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జాతరకు డ్రోన్ల నిఘా

వెంకటగిరి జాతరకు ఈసారి ఐదు డ్రోన్లతో నింగి నుంచీ నిఘా పెట్టనున్నారు. ముఖ్య ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 12 సీసీ కెమెరాలూ ప్రతి సంఘటననూ క్యాప్చర్ చేయనున్నాయి. గత ఐదేళ్ల అనుభవాలు, ఘటనలను దృష్టిలో ఉంచుకుని ఎస్పీ హర్షవర్ధనరాజు భద్రతా చర్యలు చేపట్టారు. ఇప్పటికే అదనపు ఎస్పీ రవిమనోహరాచ్చారి, ఎస్బీ డీఎస్పీ వెంకటనారాయణ, సీఐలు, ఎస్ఐలు ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలి, స్థానిక నాయకులతో సమావేశమై జాతర ఏర్పాట్లపై చర్చించారు. బుధ, గురువారాల్లో పోలేరమ్మ జాతరకు 950 మందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎస్టీఎఫ్.. మూవింగ్ పార్టీలనూ నియమించారు. జాతరలో ఊరేగింపుతో పాటు నిమజ్జనం, భక్తుల తాకిడి ఎక్కువగా వున్న ప్రాంతాల్లో పబ్లిక్ అడ్రస్ సిస్టమ్‌లు ఏర్పాటుచేసి భక్తులకు అవగాహన కల్పించేలా సిబ్బందిని నియమించారు.

## 9 ఎర్రచందనం దుంగలు స్వాధీనం 5గురు స్మగ్లర్లు అరెస్ట్

**తిరుపతి చీఫ్ బ్యూరో సెప్టెంబర్ 9 పల్లె వెలుగు**

రాజంపేట అటవీ పరిదిలో 9 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, ఐదు గురు స్మగ్లరును టాస్క్ ఫోర్స్ పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో డిఎస్పీ ఎండీ షరీఫ్ మార్గనిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ఎస్ఐ సి.వినోద్ కుమార్ టీమ్ రాజంపేట అటవీ పరిధిలోని ఎస్ఆర్ పాలేం ఫారెస్ట్ బీటులో కూంబింగ్ చేపట్టారు. రాళ్ళ మడుగు తుమ్మల బైలు జంక్షన్ వద్ద కొంతమంది వ్యక్తులు ఎర్రచందనం దుంగలు మోసుకుని వెళుతూ కనిపించారు వారిని సమీపించడంతో ఆ వ్యక్తులు పారిపోవడానికి ప్రయత్నించారు. దీంతో టాస్క్ ఫోర్స్ సిబ్బంది వారిని వెంబడించి ఐదుగురిని పట్టుకున్నారు. వారి వద్ద 9 ఎర్రచందనం దుంగలు లభించాయి. ఆ దుంగలను స్వాధీనం చేసుకుని, పట్టుబడిన వ్యక్తులను విచారించగా వారు తమిళనాడు రాష్ట్రానికి చెందిన వారుగా గుర్తించారు. దుంగలతో సహా వారిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. వారిని డీఎస్పీ వి.శ్రీనివాస రెడ్డి, ఏసీఎఫ్ జె.శ్రీనివాస్ లు విచారించారు. సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అతి తెలివికి ఆశాభంగం




**మంత్రాలయం సెప్టెంబరు09 పల్లె వెలుగు (ప్రతినిధి)** విభీషణుడు లంకానగరానికి రాజైన తర్వాత శ్రీరంగపట్నం లోని రంగనాధాలయానికి వెళ్లిస్వామిని దర్శించుకుని వస్తుండేవాడు. ఒకవ్యక్తి ఇది గమనించాడు. అతను ఆశపోతు అతి తెలివి కలవాడు. లంకానగరం చాలాసంపన్నమైనది కాబట్టి ఎలాగైనా విభీషణుని కన్ను గప్పి లంకకు వెళ్తే బోలెడంత డబ్బు, బంగారం తెచ్చు కోవచ్చు అనుకున్నాడు. ఆఆలోచన వచ్చిందే తడవు ఒకరోజున విభీషణుడు పూజలోఉన్న సమయంలో మెల్లగా ఆయన వెంట ఉన్న పూలసజ్జలో దూరాడు. పూజ అయి పోయిన వెంటనే విభీషణుడు ఆ సజ్జను తీసుకుని ఆకాశమార్గాన లంకకు పయనమయ్యాడు. విభీషణుడు రాక్షస జాతిలో జన్మించాడు కాబట్టి, అతనికి ఆవ్యక్తి ఒక చీమ వంటి వాడే . విభీషణుడు లంకకుచేరుకున్న తర్వాత తన పూలసజ్జను దింపాడు.అందులోనుంచి ఈవ్యక్తి బయటికి వచ్చాడు. విభీషణుని చూసి భయంతో వణికి పోయాడు.అతన్ని చూసి ఆశ్చర్య పోయిన విభీషణుడు అతన్ని అనునయించి , భయాన్ని పోగొట్టి మెల్లగా అతని ఉద్దేశాన్ని తెలుసుకున్నాడు. సహజంగానే మంచివాడు. దానగుణం సంపన్నుడు అయిన విభీషణుడు అతని సాహసానికి ముచ్చటపడ్డాడు. అతని కోరిక తీర్చాలనుకుని తన అనుచరులను పిలిచి ఇతనికి ఏమి కావాలో అది ఇచ్చి తిరిగి భద్రంగా శ్రీరంగ పట్నంచేర్చమనిఆదేశించాడు . విభీషణుని సేవకులు అతన్ని అరచేతిలో పెట్టుకుని తీసుకుని వెళ్లి కోశాగారం ముందు దించారు. అక్కడ ఉన్న అమూల్యమైన మణి మాణిక్యాలు,రత్నాభరణాలు అపారమైన సంపదను చూసి సంబ్రమాశ్చర్యాలతోనోటమాట రాలేదు. ఏది కావాలో తేల్చు కోలేక దిక్కులుచూడసాగాడు. విభీషణుని సేవకులు అది చూసి చిన్నగా నవ్వుకుని, ఏం కావాలో తొందరగా చెప్పు అన్నారు. అతను ఎంతో తెలివిగా మీరలా అడిగితే నాకేమి తెలుస్తుంది ? మీ రాజ్యంలోకెల్లాఅమూల్యమైనదీ, అపురూపమైనదీ అయిన వస్తువును తెచ్చి ఇవ్వండి. అన్నాడు.ఆరాక్షసులు కాసేపు అలోచించి ఒక చిన్న బంగారు భరిణను తీసుకొని వచ్చి దానిని అందంగా అలంకరించి ఉన్న ఒక పెద్ద పెట్టెలో పెట్టి అతని ముందుంచారు. మా రాజ్యంలోకెల్లా అపురూపమైన వస్తువు ఇదే . నిన్ను తీసుకుని వెళ్లి మీరాజ్యంలో దించాలి మేము. ఇక రానువ్వ అంటూ కళ్ళు మూసి తెరిచేలోగా అతన్ని శ్రీరంగపట్నంలోని స్వామివారి ఆలయం ముందు ఉంచి, అక్కడినుంచి మాయమై పోయారు ఆవ్యక్తిప్డ ఎంతో ఆత్రంగా ఆపెట్టెలోనుంచి ఆభరిణను బయటకు తీసి , దానిలో ఉన్న వస్తువును చూసి నిరౌంత పోయాడు. ఆ తర్వాత తన అతితెలివికి లబోదిబోమని నెత్తీనోరూ కొట్టుకున్నాడు. ఎందుకంటె అది ఒక సాధారణ మైన సూది మాత్రమే కానీ లంకా నగరవాసులకు అదే ఎంతో అమూల్యమైనది మరి ! ఈసంఘటన నిజంగా జరిగిందో లేదో కానీ , శ్రీ.రామకృష? పరమ హంస ఈ కదా ద్వారా ఆశపోతులకు ఎప్పటికైనా శృంగభంగం తప్పదని శిష్యులకు బోధించేవారు .

# ఏఐటియుసి పోరాట ఫలితంగా, భవణ నిర్మాణ సంక్షేమ బోర్డులో పెరిగిన పరిహారాలు

## ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్




ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 9( పల్లె వెలుగు తెలంగాణ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ ములుగు జిల్లా కమిటీ సమావేశము ములుగు జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల భవణము లో జిల్లా అధ్యక్షులు పోలం కొండయ్య అధ్యక్షతన జరిగినది ఈ సమావేశంలో పాల్గొన్న ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా 2009 లో భవణ నిర్మాణ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడం జరిగినది అన్నారు అలాంటి సంక్షేమ బోర్డు లో సభ్యులు గా నమోదు అయిన కార్మికులకు సంబంధించిన వివాహలకు,ప్రసూతికి రూ 30,000/- వేల చొప్పున, నార్మల్ డెత్ కు రూ 1,30,000/- లు,ప్రమాద మరణానికి రూ,6,30,000/- ల చొప్పున అందిస్తున్నారు ఆది కూడా అనే పోరాటాల ఫలితంగా వస్తున్నాయి అన్నారు, కార్మికుడు చనిపోతే ప్రస్తుతం చెల్లిస్తున్న పరిహారాలు ఇప్పుడు ఉన్న పరిస్థితులకు సరిపోయే పరిస్థితులు లేనందున పరిహారాలు పెంచాలని ఏఐటియుసి అనుబంధ భవణ నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు అనేక రకాలుగా మిలిటెంట్ పోరాటాలు నిర్వహించిన ఫలితంగా సహజ మరణానికి రూ 2,30,000/- లుగా,ప్రమాధ మరణాలకు రూ 10,30,000/- లకు పెంచడం జరిగినది అంధుకు ప్రభుత్వాలకు క్రుతజ్ఞెతలు తెలియ చేస్తున్నాము అన్నారు, దానితో పాటు వివాహనికి,ప్రసూతికి కూడ లక్షావెయ్యి నూటాపధహరు రూపాయలకు పెంచాలని,సహజ మరణానికి కూడా రూ 10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు దానితోపాటు సభ్యులు గా నమోదు కావడానికి వయస్సు 60, ఏండ్లు కటాఫ్ కాకుండా 75 ఏండ్ల వరుకూ అవకాశం ఇవ్వాలని అన్నారు,ఈ సమావేశంలో పాల్గొన్న వారు భవణ నిర్మాణ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండి నర్సయ్య, ప్రధాన కార్యదర్శి కొక్కుల రాజేందర్ కోశాధికారి సామల దేవేందర్, సిపిఐ మండల కార్యదర్శి ముత్యాల రాజు, సీనియర్ నాయకులు ఇంజం కొమురయ్య,బుర్రి క్రాంతి,ఇండ్ల లక్ష్మినారాయణ,గ్రామ పంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బుడిమె సదయ్య తదితరులు పాల్గొన్నారులి

# ప్రధాన ఉపాధ్యాయుని సన్మానించిన ఉపాధ్యాయుడు



ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 9 పల్లె వెలుగు తనకు విద్యాబుద్ధులు నేర్పి తను చదివిన పాఠశాలలోనే ఉపాధ్యాయుడుగా పనిచేస్తూ శిష్యునిగా తన గురువునే సన్మానించిన ఉపాధ్యాయుడు ఎం అశోక్, గురుపూజోత్సవ పురస్కరించుకొని మంగళవారం నాడు ఆళ్లగడ్డ పట్టణంలోని వై పిపిఎం ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీర రాఘవయ్య ను కంప్యూటర్ ఉపాధ్యాయులు ఏం అశోక్ మరియు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు శాలువతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు తాను వైపిపిఎం పాఠశాలలో విద్యను అభ్యసించానని ఈ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా ఉన్న వీర రాఘవయ్య తనకు విద్యాబుద్ధులు నేర్పించి ఉన్నత స్థాయిలో ఉండటానికి ప్రధానోపాధ్యాయులు ఆదర్శంగా తీసుకొని తను చదివిన పాఠశాలలోనే ఉద్యోగ బాధ్యతలను చేపట్టడం సంతోషంగా ఉందని గురువును సన్మానించడం శిష్యునిగా నా పూర్వ జన్మ సుక ృతం అన్నారు. ప్రధానోపాధ్యాయులు వీర రాఘవులు మాట్లాడుతూ శిష్యునిగా ఉపాధ్యాయులుగా తనను సన్మానించడం చాలా సంతోషమన్నారు. అందరికీ ఆయన క ృతజ్ఞతలు తెలిపారు. ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణ పనులకు అత్యధిక ప్రాధాన్యత.



## గ్రామీణ ప్రాంతాలకు, జిల్లా కేంద్రం లో ప్రతి గల్లి లో రోడ్డు నిర్మాణ పనులు.

## రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివ ృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క

ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 9 పల్లె వెలుగు గ్రామీణ ప్రాంతాలతో పాటు జిల్లా మండల కేంద్రాలలో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర?యం తీసుకున్నదని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివ ృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారి 163 నుండి మదనపల్లి క్రాస్ రోడ్డు వరకు నాలుగు కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయనున్న రోడ్డు వెడల్పు, డివైడర్, సెంటర్ లైటింగ్ పనులను జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్., జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలిసి మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయడమే కాకుండా ఇప్పటికీ రోడ్డు సౌకర్యం లేని గ్రామాలకు పూర్తిస్థాయిలో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించిందని వివరించారు. ఇప్పటికే జిల్లా కేంద్రం నుండి పలు గ్రామాలకు వెళ్లే రహదారులను విస్తరించి పనులను పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. బతుకమ్మ పండుగ వరకు రోడ్డు పనులను, నాణ్యత లోపించకుండా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ కమిషనర్ సంపత్, పంచాయతీ రాజ్ ఈ ఈ అజయ్ కుమార్, తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# వర్షాల వలన నష్టపోయిన కుటుంబాలకు నిత్యవసర సరుకుల పంపిణీ

## రాష్ట్రమంత్రి ధనసరి అనసూయ సీతక్క.



ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 9( పల్లె వెలుగు ములుగు జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నష్టపోయిన 495 కుటుంబాలకు యునైటెడ్ వే, ఇనోసేస్ సంస్థల ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ లో భాగంగా గోవిందరావుపేట మండలంలోని ప్రాజెక్టు నగర్ లో పలు గ్రామాల లోని 149 కుటుంబాలకు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివ ృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ స్వఛ్ఛంద సేవా సంస్థ యునైటెడ్ వే ఆధ్వర్యంలో ప్రతి కుటుంబానికి బియ్యం, పప్పులు, నూనె, గోధుమ పిండి, సబ్బులు తదితర నిత్యావసర సరుకులను అంద చేయడం జరుగుతుందని తెలిపారు. బాధిత కుటుంబాల అవసరాలను ద ృష్టిలో ఉంచుకుని తక్షణ సహాయాన్ని అందించడం మూసుకొచ్చారని అన్నారు. ప్రతి సంవత్సరం భారీ వర్షాల వలన పలు గ్రామాల్లో ప్రజలు నష్టపోతుంటారు. ఇలాంటి క్లిష్ట సమయంలో ప్రభుత్వంతో పాటు సేవా సంస్థలు ముందుకురావడంఅభినందనీయమని, ఏ ఒక్క కుటుంబం ఆహారం లేక ఇబ్బందులు పడకుండా నిత్యవసర సరుకులను అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, వర్షాల కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులకు కూడా అవసరమైన సహాయం అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ యునైటెడ్ వే, ఇనోసేస్ సంస్థల ప్రతినిధులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



# లయన్స్ ఎండి 320 అవార్డు నైట్ లో అవార్డ్స్ అందుకున్న ములుగు లయన్స్ సభ్యులు




ములుగు జిల్లాబ్యూరో, సెప్టెంబర్ 9 ( పల్లె వెలుగు లయన్స్ ఇంటర్నేషనల్ ఎండి 320 మల్టిపుల్ అవార్డు నైట్ కార్యక్రమం నిన్న రాత్రి కేబీఎన్ కన్వెన్షన్,కొంపల్లి హైదరాబాద్ నందు అంగరంగ వైభవంగా జరిగినది 2024 25 సంవత్సర కాలానికి 8 డిస్టిక్ల నుండి లయన్స్ సభ్యుల యొక్క సేవలు గుర్తించి వారికి మల్టిపుల్ లెవల్లో ప్రత్యేకమైన అవార్డుతో లయన్ జి బాపూరావు ఐపిడి జి చైర్మన్ ఎల్ సి ఓ ఐ ముఖ్యఅతిథిగా, సునీల్ కుమార్ పి ఐ డి.సి ఏ 6 ఏరియా లీడర్, ఎండి 320 ఏరియామల్టిపుల్ కౌన్సిల్ సభ్యులు, 8 డిస్టిక్ల గవర్నర్ల సమక్షంలో సేవా కార్యక్రమాలు చేసిన లయన్స్ సభ్యులను ఘనంగా సన్మానించి జ్ఞాపకం అందజేశారు. ఈ కార్యక్రమంలో ములుగు లయన్స్ క్లబ్ నుండి 2024 25 కాలంలో అనేక సేవా కార్యక్రమాలు అవగాహన సదస్సులు నిర్వహించినందుకు గాను లయన్ చుంచు రమేష్ సెక్రటరీ, లయన్ సానికొమ్మ రవీందర్ రెడ్డి ట్రెజరర్ లను ముఖ్య అతిథుల చేతుల మీదుగా సన్మానించే జ్ఞాపకం అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి లయన్ జి బాబురావు స్పెషల్ అతిథి లయన్ ఆర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ ఇండియాలో ఎండి 320 చాలా ప్రత్యేకత ఉందని సేవా కార్యక్రమంలో ఇంటర్నేషనల్ లెవల్లో ముందుంటారని అన్నారు రాబోయే కాలంలో కూడా సేవా కార్యక్రమాలు ముందుండాలని ఇంటర్నేషనల్ లెవల్లో అవార్డులు తీసుకోవాలని అన్నారు మెంబర్షిప్ గ్రోత్ లో కూడా ఇంటర్నేషనల్ లెవెల్ లో ఎండి 320 ముందుందని కొనియాడారు. ఈ సందర్భంగా అవార్డ్స్ అందుకున్న లయన్స్ సభ్యులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆవుల గోపాలరావు గ్యాట్ ఏరియా లీడర్,దీపక్ భట్టాచార్జి ఎల్ సి ఐ ఎఫ్ ఏరియా లీడర్, లయన్ రాజేంద్రప్రసాద్ కౌన్సిల్ చైర్మన్,నరేందర్ రెడ్డి ఎల్ సి ఎఫ్ ఏరియా లీడర్, కౌన్సిల్ టీం రాజిరెడ్డి మోహన్రావు, హరీష్ రెడ్డి, వెంకటేశ్వరరావు, శివప్రసాద్, మల్లారెడ్డి,ఎనిమిది డిస్ట్రిక్ట్ గవర్నర్లు ఉప గవర్నర్లు రెండవ గవర్నర్లు లయన్స్ లీడర్స్ లయన్స్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# వీ హబ్ ఆధ్వర్యంలో జిల్లా మహిళా పరిశ్రామికవేత్తలకు "ర్యాంప్ వుమెన్ అక్సెలేరేషన్ ప్రోగ్రాం" పైన అవగాహన కార్యక్రమం.





## ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సీతక్క.

ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 9( పల్లె వెలుగు మహిళలనువ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడానికి రాష్ట్రవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలను చేపడుతోందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివ ృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో వీ హబ్ (ఉమెన్స్ ఇంట్రెప్రెనేర్స్ హబ్, డిపార్ట్మెంట్ ఆఫ్ ఐ టి ఈ.%ః%సి, గౌట్. అఫ్ తెలంగాణ) ఆధ్వర్యంలో జిల్లాలోని ఎస్ హెచ్ జి మహిళలు, మహిళా పరిశ్రామికవేత్తలకు ర్యాంప్ (రైసింగ్ అండ్ యాక్సిలరేటింగ్ ఎం ఎస్ ఎం ఈ పెరార్మేన్స్ స్కీమ్) ప్రోగ్రాం పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివ ృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ "మహిళలను ఆర్థికంగా పరిపుష్టం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం మహిళాశక్తి లో బాగంగా ఎన్నో ప్రోత్సాహకాలు ఇస్తోందన్నారు. దానిలో భాగంగానే వీ హబ్ మహిళలనువ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడానికి రాష్ట్రవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలను చేపడుతోందని అన్నారు. వీ హబ్ ఇంప్లిమెంట్ చేస్తున్న రామ్ ప్రోగ్రాం ను సద్వినియోగం చేసుకొని మహిళలు తమ వ్యాపారాలను అభివ ృద్ధి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., వీ హబ్ సిఈఓ సీత పళ్ళచోళ్ళ, అడిషనల్ కలెక్టర్ సంపత్ రావు, మహిళా పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి మాట్లాడారు. వరల్డ్ బ్యాంక్, కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ ఎం ఎస్ ఎం ఈ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ ప్రోగ్రాం ద్వారా మహిళల ఆధ్వర్యంలో నడుస్తున్న వ్యాపారాలు, ఎం ఎస్ ఎం ఈ లకు బిజినెస్ యక్షలరేషన్ సపోర్ట్ అందనుంది. రెండు సంవత్సరాల పాటు కొనసాగనున్న ఈ ప్రోగ్రాం లో రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన మహిళా పరిశ్రామికవేత్తలకు తమ బిజినెస్ అభివ ృద్ధిని వేగవంతం చేసుకొని తమ ఆదాయాన్ని పెంచుకునే అవకాశం లభిస్తుందని వీ హబ్ సిఈఓ సీత పళ్ళచోళ్ళ తెలిపారు. దీనిలో భాగంగా టెక్స్టైల్స్, ఫుడ్ ప్రాసెసింగ్, మాన్యుఫాక్చరింగ్, హస్తకళలు వంటి రంగాల్లోని వ్యాపారులకు బిజినెస్ నైపుణ్యాలపై శిక్షణ, ప్రొడక్ట్ డెవలప్మెంట్ %ః% డైవర్సిఫికేషన్, బ్రాండింగ్ %ః% మార్కెట్ యాక్సెస్, క్రెడిట్ లింకేజ్, ఎక్స్పర్ట్ మెంటరింగ్ మద్దతు అందనుంది అని వీ హబ్ సోషల్ ఇంపాక్ట్ %ః% ఎంట్రప్రెన్యూషిప్ విభాగం డైరెక్టర్ జాహిద్ షేక్, అసోసియేట్ డైరెక్టర్ ఊహ తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఈ ప్రోగ్రాం పైన అవగాహన కల్పించి వారి నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ వీ హబ్ అసోసియేట్ డైరెక్టర్ ఊహ, డిఆర్డిఓ శ్రీనివాస్ రావు, ప్రాజెక్ట్ మేనేజర్ తాజ్దర్, గురు, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సాయి రామ్, మునీష్, సౌమ్య, జీ.ఎం. ఇండస్ట్రీస్ సిద్దార్థ రెడ్డి, అడిషనల్ డి ఆర్ డి ఓ శ్రీనివాస్, డిపిఎంలు, పాల్గొన్నారు.



# ఖాళీ మద్యం బాటిల్ ఇచ్చి రూ. 20 పొందండి... కేరళలో రేపటి నుంచి అమల్లోకి పథకం

పర్యావరణ పరిరక్షణలో భాగంగా కేరళ ప్రభుత్వం ఒక వినూత్న పథకాన్ని ప్రారంభించింది. ఖాళీ ప్లాస్టిక్ మద్యం సీసాను తిరిగి ఇచ్చిన వారికి రూ. 20 వాపసు ఇచ్చే కార్యక్రమాన్ని రేపటి నుంచి అమలు చేయనుంది. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని కేరళ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (బెవ్‌కో) ఈ వ్యర్థాల నిర్మూలన కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తోంది. ఈ పథకం బుధవారం నుంచి పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభమవుతుంది. మొదటి దశలో తిరువనంతపురం, కన్నూర్ జిల్లాల్లో పది చొప్పున మొత్తం 20 అవుట్‌లెట్లలో దీనిని అమలు చేస్తారు. ఈ కార్యక్రమం విజయవంతమైతే రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు విస్తరించాలని అధికారులు యోచిస్తున్నారు. ఈ పథకం ప్రకారం, క్యూఆర్ కోడ్‌తో కూడిన ప్లాస్టిక్ మద్యం సీసాలను కొనుగోలు చేసే వినియోగదారులు రూ. 20 అదనంగా డిపాజిట్‌గా చెల్లించాలి. మద్యం సేవించిన తర్వాత, ఆ ఖాళీ సీసాను, దాని లేబుల్ చెక్కుచెదరకుండా తిరిగి అదే అవుట్‌లెట్‌కు తీసుకొస్తే, వారు చెల్లించిన రూ. 20 డిపాజిట్‌ను తిరిగి చెల్లిస్తారు. "సుస్థిరమైన రిటైల్ విధానాలను ప్రోత్సహించడంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు. సీసాపై ట్యాంపర్ ప్రూఫ్ లేబుల్‌తో పాటు దుకాణం పేరు కూడా ఉంటుంది. రద్దీని నివారించడానికి, వినియోగదారులు ప్రాథమికంగా ఏ దుకాణంలో కొన్నారో అక్కడే సీసాను తిరిగి ఇవ్వాల్సి ఉంటుంది" అని బెవ్‌కో మేనేజింగ్ డైరెక్టర్ హర్షిత అత్తలూరి తెలిపారు. ఈ లేబుల్ వ్యవస్థ, దానికి అవసరమైన సాఫ్ట్‌వేర్‌ను సి-డిట్ సహకారంతో అభివ ృద్ధి చేశారు. సీసాను తిరిగి ఇచ్చేటప్పుడు ప్రత్యేక రసీదు అవసరం లేదని, లేబుల్‌తో కూడిన సీసా ఉంటే సరిపోతుందని ఆమె స్పష్టం చేశారు. ఈ పథకం అమలు కోసం అవుట్‌లెట్లలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నారు. కుటుంబశ్రీ సభ్యులు ఈ కౌంటర్లను నిర్వహిస్తారు. వారు వినియోగదారుల నుంచి సీసాలను సేకరించి, వాటి లేబుళ్లను తొలగించి, నిర్దేశిత డబ్బాల్లో వేస్తారు. ఇలా సేకరించిన సీసాలను రీసైక్లింగ్



# గ్రామ గ్రామానికి సిసి రోడ్ల మంజూరు.





**- అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం.**

**- ప్రతి మహిళ మహిళా సంఘాలలో చేరాలి.**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క.**

ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 9( పల్లె వెలుగు మారుమూల, గ్రామీణ ప్రాంతాలను అభివ ృద్ధి చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నేత ృత్వంలో అన్ని గ్రామాలలో నూతనంగా సీసీ రోడ్లను ఏర్పాటు చేస్తున్నామని, రానున్న రోజులలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివ ృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళ వారం వెంకట పూర్ మండలంలో సింగారకుంటపల్లె కొత్త గ్రామ పంచాయతీ భవనం అంచనా 20 లక్షలు, నర్సాపూర్‌లో అంతర్గత సిసి రోడ్లు (08 వర్క్స్) అంచన 40 లక్షలు, నారాయణగిరి పల్లి అంగన్‌వాడి భవనం అంచనా 12 లక్షల నిర్మాణ పనులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివ ృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క , జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్ లతో కలసి శంకుస్థాపన, నారాయణగిరి పల్లి లో అంచన 45 లక్షల టి నిర్మించిన అంతర్గత సిసి రోడ్లు, డ్రైనేజీ (09 వర్క్స్) పనులను ప్రారంభించారు. ఈ సందరరేలలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అంతర్గత రోడ్లను ఏర్పాటు చేయడమే కాకుండా ప్రధాన రహదారులను విస్తరణ పరచడం జరుగుతున్నదని అన్నారు. ఇండ్లు లేని నిరుపేదలందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని, ఇండ్లు మంజూరు కానీ నిరుపేదలు ఎవరు ఆందోళన కింద వద్దని తెలిపారు. ప్రతి మహిళ మహిళా సంఘాల గ్రూపులో చేరి వడ్డీ లేని రుణాలను పొందడమే కాకుండా బ్యాంకుల ద్వారా రుణాలు పొంది పలు వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా ఎదగవచ్చని అన్నారు. ఎక్కడ అభివ ృద్ధి చెందని ప్రాంతాలను గుర్తించి దశలవారీగా అభివ ృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని, ప్రతి గ్రామానికి రోడ్లు వేయడం, రోడ్లు విస్తరణ పనులు చేపట్టడం ముఖ్యమంత్రి ఆదేశాలతో జరుగుతున్నాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గారు పంచాయతీరాజ్ ఈఈ అజయ్, డి ఆర్ డి ఓ శ్రీనివాస రావు, జిల్లా పంచాయతీ అధికారి దేవ్ రాజ్, ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ములుగు జనరల్ ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య సేవలు.

### క్యాన్సర్ సేవలు వైరాలజీ ల్యాబ్ అత్యాధునిక పరిక్షలతో ప్రజలకు లభ్యమయ్యే ఉత్తమ సదుపాయాలు.




ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 9( పల్లె వెలుగు 0తములుగు జనరల్ ఆసుపత్రి ప్రజలకు వైద్యరంగంలో మహత్తరమైన బహుమతిని అందించబోతోంది. ఈ ఆసుపత్రిలో ఇప్పుడు క్యాన్సర్ సేవలు ప్రారంభమవడంతో, దూరప్రాంతాలకి ప్రయాణం చేయకుండా స్థానికంగానే కాన్సర్ నిర్ధారణ మరియు చికిత్స సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయి. కాన్సర్ వ్యాధి నిర్ధారణలో వేగవంతమైన టెస్టులు, చికిత్సలో సమగ్ర సదుపాయాలు ఈ ఆసుపత్రిలో ఏర్పాటు చేయబడినట్లు వైద్యులు తెలియజేశారు. అలాగే, రూ.2 కోట్ల భారీ వ్యయంతో ఏర్పాటు చేసిన అత్యాధునిక వైరాలజీ ల్యాబ్ ఇక్కడి మరో ప్రత్యేకత. ఈ ల్యాబ్ ద్వారా భవిష్యత్తులో వైరల్ వ్యాధులపై సమగ్ర పరిశోధన, క్షుణ? నిర్ధారణ, వేగవంతమైన పరీక్షలు జరగనున్నాయి. ములుగు మరియు పరిసర ప్రాంత ప్రజలు ఇకపై హైదరాబాద్ లాంటి మెట్రో నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, స్థానికంగానే అదే స్థాయి సదుపాయాలను పొందగలిగే అవకాశం కలిగింది. మరింతగా, అత్యాధునిక మెడికల్ టెస్టులు %--% స్కానింగ్, బ్లడ్ ఇన్వెస్టిగేషన్స్, మైక్రో బయాలజీ, పాథాలజీ తదితర విభాగాలను విస్తరించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. ఈ చర్యల వల్ల సాధారణ మరియు క్లిష్టమైన రోగాల నిర్ధారణ వేగవంతంగా జరుగుతుంది. ప్రజలకు మరింత ప్రయోజనం చేకూర్చేలా ఈ ఆసుపత్రి, గవర్నమెంట్ మెడికల్ కాలేజీతో అనుసంధానమైంది. దీని వలన నైపుణ్యం కలిగిన వైద్యులు, శిక్షణ పొందిన సిబ్బంది ప్రజలకు అధిక ప్రమాణాలతో ఉన్న వైద్య సేవలను అందిస్తారు. ప్రజలు ఈ సదుపాయాలను మరింతగావినియోగించుకోవాలి. డబ్బు ఖర్చు లేకుండానే అత్యాధునిక వైద్య సేవలు ములుగులో అందుబాటులోకి వచ్చాయి. ఇది ప్రతి ఒక్కరికీ లభించే అరుదైన అవకాశం'' అని సూపరింటెండెంట్ డాక్టర్ వి. చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ములుగు ప్రజలకు ఇక కేన్సర్ వైద్య సేవలు అందుబాటులో ఉంటాయి. ఇప్పటివరకు పెద్ద నగరాలకు వెళ్లక తప్పని సదుపాయాలు ఇప్పుడు అచ్చం వారి ముందే, వారి స్వస్థలంలోనే అందుబాటులోకి వచ్చినాయి. వినియోగించుకో గలరు.

# కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

**- కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వినతి**

**- యంగ్ ఇండియా స్కూళ్లు, ఇతర విద్యా సంస్థల అభివృద్ధికి రూ.30 వేల కోట్ల వ్యయం**

**- తెలంగాణలో విద్యాభివృద్ధికి అండగా నిలవాలని అభ్యర్థన**

ఢిల్లీ: తెలంగాణ విద్యా రంగంలో సమూలమార్పులు తేవడానికి తాము చేస్తున్నక ృషికి మద్దతు ఇవ్వాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో సుమారు 90 శాతంగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల్లోని పిల్లలకు కార్పొరేట్ తరహా విద్యను అందించేందుకు తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తో నార్త్ బ్లాక్‌లోని ఆమె కార్యాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మంగళవారం సమావేశమయ్యారు. రాష్ట్రంలోని 105 శాసనసభ నియోజకవర్గాల్లో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మించనున్నట్లు సీఎం ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి తెలిపారు. ఇప్పటికే నాలుగు పాఠశాలల నిర్మాణ పనులు మొదలయ్యాయని, మిగతా పాఠశాలలకు సంబంధించి టెండర్లు ముగిశాయన్నారు. ఒక్కో పాఠశాలలో 2,560 మంది విద్యార్థులు ఉంటారని, 2.70 లక్షల మంది విద్యార్థులకు ఈ పాఠశాలల్లో చదువుకునే అవకాశం లభిస్తుందని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. అత్యాధునిక వసతులు, ల్యాబ్‌లు, స్టేడియాలతో నిర్మించే ఈ 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి రూ.21 వేల కోట్ల వ్యయమవుతుందని వివరించారు. అలాగే రాష్ట్రంలో జూనియర్, డిగ్రీ, సాంకేతిక కళాశాలలు, ఇతర ఉన్నత విద్యా సంస్థల్లో ఆధునిక ల్యాబ్‌లు, ఇతర మౌలిక వసతుల కల్పనకు రూ.9 వేల కోట్లు వెచ్చించనున్నట్లు కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. ఈ నిధుల సమీకరణకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు అనుమతించడంతో పాటు ఎఫ్ఆర్‌బీఎం పరిమితి నుంచి మినహాయించాలని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంపై చేస్తున్న వ్యయాన్ని పెట్టుబడిగా పరిగణించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. గత ప్రభుత్వం ఇష్టారీతిగా అధిక వడ్డీలకు అప్పులు తీసుకువచ్చిందని, వాటి చెల్లింపు రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా మారిన నేపథ్యంలో వాటి రీస్ట్రక్చరింగ్‌కు అనుమతించాలని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యమంత్రి

విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ సానుకూలంగా స్పందించారు. సమావేశంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, పోరిక బలరాం నాయక్, సురేశ్ షెట్కార్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, కేంద్ర ప్రాజెక్టులు, పథకాల సమన్వయ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు





# ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న లారీ

చాపాడు సెప్టెంబర్ 9 పల్లె వెలుగు చాపాడు మండలం విశ్వనాథపురం సమీపంలో ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న లారీ..చాపాడు మండలం సోమాపురం గ్రామానికి చెందిన రైతు లెక్కల లక్ష్మీ రెడ్డి (65) మ ృతి..పొలానికి ఎరువులు తీసుకుని స్వగ్రామానికి వెళుతుండగా ఢీకొన్న లారీ.. మ ృతుడికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు ,కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టిన చాపాడు పోలీసులు.

## హీత్రూలో బ్రిటిష్ వాళ్లు కనిపించట్లేదు.. అంతా ఇండియన్సే.. అమెరికా ప్రయాణికుడి వీడియో వైరల్

లండన్‌లోని హీత్రూ విమానాశ్రయంలో ఎక్కడ చూసినా భారతీయ ఉద్యోగులే కనిపిస్తున్నారంటూ ఓ అమెరికన్ ప్రయాణికుడు చేసిన వ్యాఖ్యలు ఆన్‌లైన్‌లో పెను దుమారానికి దారితీశాయి. భద్రతా సిబ్బంది నుంచి దుకాణాల్లో పనిచేసే వారి వరకు ప్రతీ ఒక్కరూ భారతీయులేనని, ఒక్క బ్రిటిష్ వ్యక్తి కూడా తనకు కనిపించలేదని అతడు ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. ఈ వ్యాఖ్యలతో కూడిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో వలసలు, ఉద్యోగాలపై తీవ్రమైన చర్చ మొదలైంది. వివరాల్లోకి వెళితే, ఇటీవల ఓ అమెరికన్ పౌరుడు తన ప్రయాణంలో భాగంగా హీత్రూ విమానాశ్రయంలో ఆగాడు. ఆ సమయంలో అక్కడి పరిస్థితులను గమనిస్తూ అతడు ఓ వీడియో తీశాడు. "నేను ఇప్పుడే లండన్‌లో దిగాను. విమానాశ్రయంలో రెస్టారెంట్లు,

# మేడారం ఖ్యాతిని ప్రపంచం నలుమూలల తెలిసేలా మేడారం జాతర ఏర్పాట్లు నిర్వహిస్తాం

**మంత్రి ధనసరి అనసూయ సీతక్క**

**ఈ నెల 13 వ తేదీన మేడారం విచ్చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత రెడ్డి పర్యటనను విజయవంతం చేయండి.**

**మేడారం సమ్మక్క - సారలమ్మ తల్లుల విశిష'త ప్రపంచం అంతటా తెలిసేలా పనులు చేసి చూపిస్తాం.**

**ఆసియా ఖండంలో అతి పెద్ద రెండవ కుంభమేళాను తలపించే మహా జాతర మేడారం**

**భక్తులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పిస్తాము.**

ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 9( పల్లె వెలుగు

గోవిందరావుపేట మండల కేంద్రంలోని సోమలగడ్డ రోడ్డు ఎదురుగా ఉన్న పి.ఎస్.ఆర్. గార్డెన్స్ యందు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ములుగు జిల్లా స్థాయి ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివ ృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖా మాత్యులు దనసరి అనసూయ సీతక్క విచ్చేసి మేడారం సమ్మక్క - సారలమ్మ తల్లుల విశిష'త ప్రపంచ నలుమూలల తెలిసేలా మేడారం జాతర ఏర్పాట్లు నిర్వహిస్తామని, ఈ నెల 13న మేడారం జాతర ఏర్పాట్లను పరిశీలించడానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని కార్యకర్తలను కోరారు. ఈ సందరమేుగా మంత్రి సీతక్క మాట్లాడుతూ బి.ఆర్.ఎస్. పార్టీ పదేండ్లు అధికారంలో ఉండి లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తా అని భర్తీ కూడా చేయలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే 53000 ఉద్యోగాలను భర్తీ చేశాం అని, ఇంకా 22000 ఉద్యోగాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం అని, అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నాం అని, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేసిందని, కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి ఐ.టి.డి.ఏ. పరిధి నుండి గిరిజన ప్రాంతాల్లో ఇండ్లు ఎక్కువగా వచ్చేలా మాట్లాడి, 1500 ఇండ్లు అదనంగా ఇవ్వడం జరిగిందని, అలాగే రైతు భరోసాతో సంవత్సరానికి 12000/- రూపాయలు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో రైతు కూలీలకు సంవత్సరానికి 12000/- రూపాయలు, రేషన్ కార్డులు లేని వారికి అందరికీ రేషన్ కార్డులు ఇస్తున్నాం అని, అలాగే ఇందిరమ్మ ఇండ్ల రెండవ విడతంకుడా మంజూరు చేస్తాం అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పని చేయాలని కోరారు. ప్రజల్లోకి కార్యకర్తలు చొచ్చుకొని పోవాలి అని ప్రజా సమస్యల పరిష్కారం దిశగా నాయకులు అడుగులు వేసి అర్హులైన వారికి ప్రజాపాలన పథకాలు చేరే విధంగా క ృషి చేయాలని అన్నారు. అలాగే ప్రతి ఒక్క కార్యకర్త సమన్వయంతో పని చేయాలని, ప్రభుత్వం వచ్చిన రెండేళ్ల లోపు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని, మహిళల ఆర్థికాభివ ృద్ధి లక్ష్యంగా మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఉచిత డ్వాక్రా రుణాలు ఇచ్చి మహిళలను అభివ ృద్ధి పథంలో నడుపుతున్నదని, అలాగే రైతులకు పెద్ద పీట వేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని రైతులకు 2018 నుండి డిసెంబర్ 9 2023 వరకు పంట రుణాలు తీసుకున్న వారికి 2 లక్షల పంట రుణమాఫీ అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీది, అలాగే రైతు భరోసా ద్వారా ఎకరానికి 12000 రూపాయలు సంవత్సరానికి రైతులకు అందించడం జరిగింది అని, అలాగే రైతు కూలీలకు కూడా 12000 రూపాయల భరోసా కూడా అందించడం జరిగింది అని, కాబట్టి ప్రతి ఒక్క పథకం కూడా గడప గడపకు చేర్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పని చేయాలని సూచించారు. ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా నేను ఉంటానని, రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు కూడా అర్హులకు అందేలా నాయకులు క ృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు సముచిత పదవులు దక్కుతాయని అన్నారు. అలాగే రానున్న మేడారం జాతర పనులను పరిశీలించడానికి, మేడారం సమ్మక్క - సారలమ్మ తల్లుల ఆశీర్వాదం కోసం ఈ నెల 13న విచ్చేస్తున్న మన ప్రియతమ నేత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. కొందరు బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు వారి రాజకీయ లబ్ధి కొరకు శవ రాజకీయాలు చేస్తున్నారని, మేడారం సమ్మక్క - సారలమ్మ దేవతలను అడ్డుపెట్టుకుని నీచ రాజకీయాలు చేస్తున్నారని, అలాంటి వారికి ఆ దేవతల శాపాలు తగులుతాయని వాపోయారు. నేను ప్రజాక్షేత్రం నుండి ప్రజా సమస్యపై పోరాడి వచ్చిన వ్యక్తిని అని, మీ నక్క జిత్తులు, వినయాలు ఇక్కడ పారవని, ములుగు జిల్లా ప్రజలు చైతన్యవంతులు అని, మీరు గత పదేండ్లు అధికారంలో ఉండి ములుగు జిల్లాకు చేసిన అభివ ృద్ధి ఏమి లేదని, మీరు ఇవ్వాళ నా గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. మీ కుటిల రాజకీయాలను, దీచ రాజకీయాలకు లొంగిపోయే వ్యక్తిని కాదని అన్నారు. మేడారం సమ్మక్క - సారలమ్మ జాతర ఖ్యాతిని పెంచేలా, ప్రపంచం నలుమూలల మేడారం జాతర విశిష'త తెలిసేలా మేడారం జాతర నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మల్లాది రాంరెడ్డి, ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మండల అధ్యక్షులు పాలడుగు వెంకటక ృష?, ములుగు జిల్లా రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com